ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 187 పేజీలు: 10+4 వెల: 6.50



బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు..
2029లోనూ అధికారం ఎన్డీయేదే: అమిత్‌షా
5లో


# జలాశయాలు ఫుల్

## జూరాల నుంచి సాగర్ వరకు అన్ని రిజర్వాయర్లు నిండుకుండలే

## కృష్ణాబేసిన్‌లో 14.05 లక్షలు.. గోదావరి బెసిన్‌లో 17.95 లక్షల ఎకరాలకు నీరు

## ఎస్సారెస్పీ స్టేజి-2 ఆయకట్టుకు సాగునీటి విడుదల కష్టమే



ఆదివారం శ్రీశైలం జలాశయం గేట్ల ద్వారా నీటి విడుదల దృశ్యం



నిండుకుండలా నాగార్జున సాగర్ జలాశయం

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** కృష్ణానదీ తీరంలోని ప్రాజెక్టులు నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి మొదలుకొని నాగార్జునసాగర్,పులిచింత ల వరకు వరదనీరు పోటెత్తుతున్నది.గోదావరితీరంలో కూడా నెమ్మదిగా ప్రాజెక్టుల్లోకి వరద వస్తుండటంతో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటిని ఇచ్చేందుకు నీటిపారుదల అధికారులు సమయత్తం అవుతున్నారు. గోదావరి మహారాష్ట్రనుంచి తెలంగాణకువచ్చాక ఉండే తొలి ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు వరప్రదాయినైన ఎస్సారెస్పిలో ప్రస్తుతం 43.97 టిఎంసిల నీరు వచ్చిచేరింది. మరోవైపు కడెంలో కూడా గరిష్ట నీటి 7.6 టిఎంసి నిల్వసామర్థ్యం కంటే ఒక టిఎంసి మాత్రమే తక్కువ ఉంది. అందులో 6.67టిఎంసిల నీరు ఉంది.శ్రీపాద ఎల్లంపల్లిలో గరిష్టనీటి మట్టం 20.175టిఎంసిలకు గాను 15టిఎంసిల నీరు వచ్చిచేరింది. గోదావరి నదితో పోల్చితే కృష్ణానది జలాశయాలు నిండి పొంగిపొర్లుతున్నాయి. జూరాలలో 9.66టిఎంసిలు గరిష్టం గా నీటి నిల్వ సామర్థ్యం ఉండగా అందులో 8.32 టిఎంసిలు నీరువచ్చిచేరింది. జూరాలలోకి 2లక్షల 80వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో బయటకు2లక్షల 79వేల క్యూసెక్కుల వరదను కిందికి వదులుతున్నారు. శ్రీశైలంలోకి 421034 క్యూసెక్కుల నీరు వరదగా ఎగువ నుంచి వస్తుంటే అందులోంచి 4,63,981 క్యూసెక్కులు బయటకు పంపుతున్నారు. శ్రీశైలంలో 215.81 టిఎంసిలు గరిష్ఠంగా నిలువుకొనే సామర్థ్యం ఉంది. అందులో ప్రస్తుతం 202 టిఎంసిలు నీరు నిలిచి ఉంది. నాగార్జునసాగర్‌కు శ్రీశైలం నుంచి 2,46,756 టిఎంసిల నీరు వస్తుంటే 37,756 టిఎంసిలు బటయటికి వదులుతున్నారు. ప్రస్తుతం

>>2



న్యూయార్క్‌లో సిఎం రేవంత్‌కు స్వాగతం పలుకుతున్న ఎన్నారైలు

# భారీ పెట్టుబడుల సమీకరణకు యత్నం

## న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో సిఎం రేవంత్‌కు ఘన స్వాగతం

## అమెరికా, దక్షిణ కొరియాలో పది రోజుల పాటు పర్యటన

## తెలంగాణ అభివృద్ధికి ఈ పర్యటన దోహదం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లారు. శనివారం ప్రారంభమైన ఆయన ప్రయాణం ఆదివారం తెల్లవారుజామున ఆమెరికా చేరుకున్నారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధి,ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా

>>2

# త్వరలో కొత్త పింఛన్లు

## రేషన్, సంక్షేమ పథకాలకు వేర్వురు కార్డులు

## ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

## సమీక్ష జరిపిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



ఆదివారం సమీక్ష చేస్తున్న డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేర్వురుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై చర్చ జరుగుతోందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త పింఛన్లను సైతం త్వరలో మంజూరు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. ఆదివారం సచివాలయంలో ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రజావాణి ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న ప్రతి పిర్యాదుకు పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంత వరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉన్న దనే అంశంపై డిప్యూటీ సిఎం ఆరా తీశారు. ఫిర్యాదు మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామని, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరో ఎస్ఎంఎస్ మొబైల్‌కు పంపిస్తామని ప్రజా వాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వివరించారు. ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని, ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాలలో ఏవైనా మార్పులు చేయాలని ప్రజా వాణి అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా ప్రభుత్వానికి నివేదిం చాలని పేర్కొన్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సిఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కొత్త రేషన్‌కార్డులు, పింఛన్,ధరణికి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్లు నోడల్ అధికారి సమావేశంలో వివరించగా, రేషన్‌కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో నిర్ణయం తీసుకుని కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని డిప్యూటీ సిఎం తెలిపారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన అధికారులకు తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ డెస్కులను

>>2



# వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

## వచ్చేవారం పార్లమెంటులో ప్రత్యేక బిల్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వక్ఫ్‌బోర్డు చట్టానికి అనేక సవరణలు కోరుతూ కేంద్రం పార్లమెంటులో బిల్లును తీసుకువస్తోంది. వక్ఫ్‌చట్టంలో దాదాపు 40 సవరణలకు మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో వక్ఫ్‌చట్టసవరణ బిల్లును వచ్చేవారంలో పార్లమెంట్‌లోప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతవక్ఫ్‌బోర్డులు కలిగి ఉన్న ఏకపక్ష అధికారాలను తగ్గించే లక్ష్యంతో చట్టంలోని కొన్ని క్లాజులను రద్దుచేయాలని బిల్లుప్రతిపాదించింది. ఏదైనా ఆస్తిని, వక్ఫ్ ఆస్థిగా పిలవడానికి, తమిళలకు ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడానికి దాని అపరిమిత అధికారాలను తగ్గించేవీలుంటుంది. వక్ఫ్‌బోర్డుపెట్టే వాదనలు తరచూ వివాదాలకు దారితీస్తున్నాయి. 2013లో కేంద్రంలోనియుపిఎ ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించి వక్ఫ్‌బోర్డులకు మరింత అధికారం కల్పించింది. తద్వారా బోర్డునుంచి భూమిని తిరిగి పొందడం అసాధ్యం. అప్పటినుంచి ఈ సవరణలే వివాదం అవుతున్నాయి. 2022 సెప్టెంబరులో తమిళనాడు వక్ఫ్‌బోర్డు మొత్తం తిరుచెందురై గ్రామం యాజమాన్యాన్ని క్లెయిమ్‌చేసింది. అందులో శతాబ్దాలుగా ఎక్కువ మంది హిందువులు నివసిస్తున్నారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే వక్ఫ్‌బోర్డు అధికారాలు తగ్గిపోతాయి. తర్వాత వక్ఫ్‌బోర్డు ఎలాంటి ఆస్తిని తన సొంత ఆస్తిగా ప్రకటించడం వీలుకాదని చెపుతున్నారు. ప్రస్తుతం ఎన్డీయే సర్కారు ప్రతిపాదించినప్రధాన సవరణల్లో వక్ఫ్‌బోర్డుల పునర్నిర్మాణం, బోర్డుల నిర్మాణాన్ని మార్చడం బోర్డు వాటిని ప్రకటించేముందు వక్ఫ్ ఆస్తుల ధృవీకరణను నిర్ధారించడం వంటివి ఉన్నాయి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 9, సెక్షన్

>>2



# 7న జస్టిస్ పిసి ఘోష్ హైదరాబాద్ రాక

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫల్యంపై చర్చించనున్న జస్టిస్ పిసిఘోస్ ఈనెల 7న హైదరాబాద్‌కు రానున్నారు. గత నెలలో జస్టిస్ పిసిఘోష్ కమీషన్ ముందు ఐఎఎస్ అధికారులు హాజరైనారు. అదే విధంగా కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ సలహాదారు వెదిర శ్రీరాం,విద్యుత్ నిపుణులు కె.రఘు కూడా హాజరైనారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో జరిగిన అవకతవకలపై

>>2

# వంట నూనెల డ్రమ్ముల్లో గంజాయి అక్రమ రవాణా

## 803 కిలోలు స్వాధీనం

## శివార్లలో టి.నాబ్, సైబరాబాద్ పోలీసుల మెరుపుదాడి

## ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టివేత



టి.నాబ్, సైబరాబాద్ పోలీసుల దాడిలో పట్టుబడ్డ గంజాయి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు వరుస దాడులు చేస్తున్న పోలీసులకు శివార్లలో మరోసారి భారీగా గంజాయి పట్టుబడింది. ఒడిషా నుంచి మహారాష్ట్రకు తెలంగాణ మీదుగా డిసిఎం కంటైనర్ వాహనంలో వంట నూనెల డ్రమ్ముల్లో 803 కిలోల గంజాయిని దాచి రవాణా చేస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్), సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఐదు గురు స్మగ్లర్లు పట్టుబడ్డారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ ఎస్ఓటి డిసిపి డి.శ్రీనివాస్ ఆదివారం మీడియాకు వెల్లడిం చారు. ఎపిలోని అరకు ప్రాంతం లోని డుమ్రిగూడకు చెందిన రాము ఓ అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్, ఎపితో పాటు ఒడిషా నుంచి తనకు బాగా తెలిసిన స్మగ్లర్ల నుంచి వందలాది కిలోల గంజాయిని తెప్పించి దానిని ఇతర ప్రాంతాలకు చెందిన సహచర స్మగ్లర్ల చేత తెలంగాణతో పాటు మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలకు పంపుతుంటాడు. కాగా ఇతని మిత్రుడైన ఒడి షాలోని మల్కన్‌గిరి జిల్లా కెందుగూడకు చెందిన మరో స్మగ్లర్ సోమనాథ కార (34)తో కలిసి కొంతకాలంగా ఒడిషా, ఎపిల నుంచి గంజాయిని పెద్ద మొత్తంలో సరుకు రవాణా వాహనాలలో ఇతర రాష్ట్రాలకు అనేక రూపాలలో తరలిస్తున్నారు. కాగా సోమనాథ కారకు కర్నాటకలోని బీదర్ జిల్లా బసవ కల్యాణ్‌కు చెందిన సంజీవ్ విఠల్ రెడ్డి (35), సంజీవ్ కుమార్ హోలప్ప ఒకరే (వీరిద్దరు డిసిఎం డ్రైవర్లు)తోనూ పరిచయం వుంది. వీరే కాకుండా మహారాష్ట్రలోని నవీ ముంబాయికి చెందిన సురేష్ మారుతీ

>>2

# యాదాద్రి విద్యుత్ ఉత్పత్తికి చర్యలు

## డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, అగస్టు 4, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చి కల్లా యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి,డిప్యూటీ సిఎంమల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి కూడా వెంటనే టెండర్లు పిలవాలన్నారు. సచివాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ థర్మల్ కేంద్రంలో 4000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరపాలని స్పష్టంచేశారు.మొదటి యూనిట్ అక్టోబరు30నాటికి, రెండో యూనిట్

>>2


# ఆరోగ్యశ్రీతో రూ.10లక్షల వైద్యం

## త్వరలో ధరణి ప్రక్షాళన: మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10లక్షలుతో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రైతును రాజు చేయడమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత పేదల, రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన చెప్పారు. ఆదివారం గువ్వలగూడెం, చెన్నారం గ్రామాలలో ఆయన పర్యటించి

>>2



ఆడి అమావాస్య సందర్భంగా ఆదివారం కన్యాకుమారిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

# పెట్టుబడుల సమీకరణకు యత్నం

>> ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ప్రారంభమైంది. ఈ సందర్భంగా న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో సిఎం రేవంత్ బృందానికి ప్రవాసభారతీయులు గణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్ సందేశం ఇస్తూ 'కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రవాస భారతీయులైన ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ,ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు. మనందరినీ ఏకం చేసే ఒక కల. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం' అని తన సందేశంలో పేర్కొన్నారు. విదేశీ పర్యటనలో సిఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉండనున్నారు. కాగా, న్యూయార్క్ నగరం నుంచి మొదలైన ఈ పెట్టుబడుల సాధన పర్యటనలో రాబోయే 10 రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలోని వివిధ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చలు జరుగనున్నాయి.

తొలిరోజు న్యూయార్క్‌లో ఎన్ఆర్ఐలతో రేవంత్ భేటీ కానున్నారు. అమెరికా పర్యటన ముగిసిన అనంతరం రేవంత్ బృందం దక్షిణ కొరియాకు వెళ్లనుంది. ముఖ్యమంత్రి నాయకత్వంలోని బృందంలో పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, పలువురు ఉన్నతాధికారులు భాగమవుతారు. ఆమెరికా పర్యటనకు బయలు దేరే ముందు శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు సాధనే లక్ష్యంగా సిఎం రేవంత్ విదేశీ పర్యటన కొనసాగుతుందని తెలిపారు. కాగా, న్యూజెర్సీ,వాషింగ్టన్ డీసీ,న్యూయార్క్,శాన్ ఫ్రాన్సిస్కో,దక్షిణ కొరియాలోని సియోల్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. 4వ తేదీన న్యూజెర్సీలో ప్రవాస తెలంగాణ ప్రజలతోజరగే సమావేశంలో రేవంత్ బృందం పాల్గొంటుంది.

5,6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార,వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు చర్చిస్తారు. 6న పెప్సీకో,హెచ్‌సిఎ కంప్యూటర్స్ ప్రతినిధులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడ గాంధీ స్మారక కేంద్రాన్ని సందర్శిస్తారు. 8వ తేదీన యాపిల్ తయారీ బృందం,ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులు సమావేశమై చర్చించనున్నారు. 9వ తేదీన గూగుల్,అమెజాన్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సాయంత్రం శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే ప్రవాస తెలంగాణ సమావేశంలో వీరు పాల్గొంటారు. 10న శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్ చేరుకుంటుంది. 12,13 తేదీల్లో ఎల్‌జీ,శాంసంగ్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశమై పెట్టుబడి అవకాశాలపై చర్చిస్తారు. 13వ తేదీ రాత్రి 11.50 గంటలకు సియోల్ నుంచి బయలు దేరి,14వ తేదీ ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

# త్వరలో కొత్త పింఛన్లు

>> బలోపేతం చేసేలా చర్యలు చేపడితే సిఎఆర్ఎఫ్‌కు సంబంధించి ఫిర్యాదులు తగ్గిపోతాయని అధికారులకు సూచించారు.ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు,వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులు విచారించారు.

## ఆరోగ్యశ్రీతో రూ.10లక్షల వైద్యం

>> పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గువ్వల గూడెం గ్రామంలో ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. పలు సిసిరోడ్లకు ఆయన శంఖుస్థాపన చేసారు. వివిధ గ్రామాలకు చెందిన 140మంది లబ్దిదారులకు రూ.38.33 లక్షలు విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. అలాగే, చెన్నారం గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు. అంతకు ముందు గువ్వలగూడెం గ్రామంలో జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యంకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసిందని ఆయన చెప్పారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని లోపభూయిష్టమైన ధరణిని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో పూర్తిగా ప్రోక్షాళన చేయనున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ళు కట్టించనున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వం తీసుకున్న భూములను పేదలకు పంచుతామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వల్లనే కరెంట్, నీళ్ళు వచ్చాయని ఆయన చెప్పారు.

## యాదాద్రి విద్యుత్ ఉత్పత్తికి చర్యలు

>> అదే నెల 15వ తేదీకి, మూడో యూనిట్ ఫిబ్రవరి, నాల్గో యూనిట్ ఈ ఏడాది డిసెంబరు, ఐదవ యూనిట్ మార్చి నాటికి పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.

దోమతెరలు సరఫరా చేయాలని, పని ప్రదేశాల్లో ఫాగింగ్ చేయాలని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ఎంత ఖర్చయినా వెనుకాడవద్దని చెప్పారు. పవర్ ప్లాంట్ నుండి బూడిద తరలింపునకు తాళ్లవీరప్పగూడెం, దామరచర్లకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం, ప్రగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

అలాగే ప్లాంట్ సిబ్బంది నివసించేందుకు వీలుగా క్వార్టర్లు నిర్మించేంత వరకూ మిర్యాలగూడ, దామరచర్ల నుండి వారిని తరలించేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్‌డ రాస్ తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 110011
2nd Prize Rs.7000/- 31042
3rd Prize Rs.3500/-
01883 08922 20685 41787 52241
53929 54663 58980 72544 95438
4th Prize Rs.200/-
0744 2806 3230 3300 4785
5044 5508 6640 7190 9599
5th Prize Rs.100/-
1426 2103 3464 3919 4701
6072 6954 8043 8538 8682
6th Prize Rs.50/-
0042 1039 2299 3767 6049 7742
0188 1066 2311 3971 6110 7772
0206 1070 2331 3992 6155 8035
0257 1292 2521 5085 6160 8078
0267 1335 2556 5215 6527 8192
0310 1372 2737 5356 6688 8547
0324 1488 2740 5372 6690 8633
0380 1581 2824 5466 6710 8635
0471 1610 2830 5550 6752 8660
0473 1627 2876 5561 7026 8741
0663 1726 2907 5581 7144 9206
0679 1728 3012 5831 7219 9254
0717 1936 3265 5840 7283 9514
0740 2182 3399 5895 7323 9531
0780 2210 3579 5917 7453 9616
0990 2211 3756 5951 7670
1027 2265 3757 5983 7675

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 944655
2nd Prize Rs.7000/- 54750
3rd Prize Rs.3500/-
01854 02742 09246 14978 27571
29608 31096 48870 49156 68922
4th Prize Rs.200/-
1017 1229 2180 4453 4625
5179 6778 7145 7627 9167
5th Prize Rs.100/-
2226 2439 2467 5491 6610
7729 7957 7960 8655 9184
6th Prize Rs.50/-
0297 2174 3539 5502 7433 8899
0402 2248 3578 5636 7514 9020
0568 2280 3606 5678 7560 9189
0576 2316 3696 5693 7645 9245
0616 2429 3726 6020 7669 9291
1148 2530 4060 6051 7818 9321
1153 2620 4119 6151 7925 9453
1189 2675 4215 6184 8037 9473
1213 2748 4272 6282 8289 9565
1267 2807 4412 6304 8311 9584
1282 2827 4768 6329 8318 9698
1452 3248 4837 6723 8368 9744
1489 3284 4958 6908 8416 9818
1611 3350 5019 7091 8686 9914
1666 3375 5065 7295 8742 9996
1937 3427 5195 7342 8849
2137 3526 5450 7350 8873

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 657851
2nd Prize Rs.7000/- 40807
3rd Prize Rs.3500/-
24416 28704 36940 39279 41477
44601 75244 77607 80266 89874
4th Prize Rs.200/-
3563 5092 5502 6702 7259
7382 7569 7914 8308 8877
5th Prize Rs.100/-
0248 0252 3484 3959 5498
6737 8006 8469 9667 9800
6th Prize Rs.50/-
0014 1757 3969 5804 7281 8257
0069 1842 4015 5880 7286 8292
0199 1847 4065 6025 7319 8402
0296 2259 4088 6065 7497 8507
0352 2278 4157 6208 7500 8703
0355 2413 4748 6276 7550 8835
0640 2431 4758 6304 7585 8979
1011 2432 4792 6595 7595 8987
1047 2718 5033 6601 7603 9044
1086 3009 5321 6645 7820 9095
1093 3136 5349 6786 7888 9285
1136 3180 5365 6800 7913 9302
1428 3184 5395 6840 8005 9378
1471 3194 5536 6851 8034 9663
1498 3678 5640 7071 8140 9962
1643 3895 5708 7145 8143
1708 3963 5762 7193 8246

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 942473
2nd Prize Rs.7000/- 34852
3rd Prize Rs.3500/-
01138 09676 26962 50410 57540
61972 63974 68192 90157 97926
4th Prize Rs.200/-
0871 1418 2617 4414 5916
7327 8249 8748 9078 9639
5th Prize Rs.100/-
0019 2894 2940 3592 7634
7687 8474 8524 8722 9437
6th Prize Rs.50/-
0022 1645 3443 5051 6229 7720
0082 1755 3545 5222 6395 7831
0184 1770 3669 5223 6442 8111
0306 1877 3844 5247 6497 8170
0395 1891 3860 5263 6558 8284
0412 2077 3915 5396 6560 8398
0491 2085 3936 5409 6607 8456
0769 2101 3938 5526 6825 8509
0823 2301 4047 5558 6853 8600
1090 2416 4147 5592 6990 8659
1165 2605 4306 5755 7104 9073
1168 2813 4409 5771 7169 9156
1225 2861 4489 5878 7225 9498
1292 2876 4633 5905 7272 9958
1322 2936 4755 5987 7479 9993
1472 3108 4762 6113 7500
1560 3363 4857 6125 7619

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 511357
2nd Prize Rs.7000/- 38113
3rd Prize Rs.3500/-
17581 22881 23324 35058 62644
68675 82083 84779 86755 98453
4th Prize Rs.200/-
0255 0428 0668 2277 4081
4872 5535 5713 7204 9079
5th Prize Rs.100/-
1473 3688 4843 5573 5997
6022 6187 6699 9053 9798
6th Prize Rs.50/-
0000 1838 3513 5067 6789 8719
0044 1921 3616 5074 6791 8758
0175 2024 3898 5119 6863 8944
0225 2133 3964 5129 6872 9123
0376 2320 4064 5207 7540 9162
0406 2366 4317 5227 7561 9173
0414 2414 4319 5249 7599 9215
0421 2426 4350 5325 7662 9408
0774 2446 4409 5449 7890 9438
0857 2493 4530 5708 7930 9550
0995 2592 4559 5862 7954 9654
1015 2726 4619 5880 7980 9689
1071 2902 4797 5898 8308 9864
1266 2960 4824 6449 8354 9924
1306 2967 4974 6495 8507 9990
1362 3025 5006 6605 8590
1657 3457 5049 6728 8598

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 742803
2nd Prize Rs.7000/- 41676
3rd Prize Rs.3500/-
10874 20272 34889 39653 42211
48560 61951 71841 77727 87839
4th Prize Rs.200/-
0213 5371 5863 6140 6362
6518 6733 7494 8497 9146
5th Prize Rs.100/-
1673 1743 2115 2800 5651
5865 5941 6048 7945 8453
6th Prize Rs.50/-
0075 2008 3220 4895 6798 8059
0091 2223 3252 4915 6869 8185
0187 2237 3353 4987 6921 8210
0209 2277 3620 4996 7041 8317
0407 2302 3891 5014 7047 8477
0663 2337 3904 5235 7061 8548
0689 2339 3996 5432 7155 8818
0693 2386 4043 5439 7305 8953
0823 2481 4248 5502 7362 9311
0933 2513 4267 5645 7456 9375
1067 2543 4286 5677 7545 9392
1219 2623 4313 5860 7777 9684
1571 2746 4349 6069 7893 9707
1686 2788 4406 6077 7960 9811
1761 2816 4537 6096 7995 9847
1835 2832 4647 6530 8047
1922 2863 4837 6720 8055

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218303
2nd Prize Rs.7000/- 75625
3rd Prize Rs.3500/-
18750 29657 29910 31756 42171
53699 86162 86535 97469 97806
4th Prize Rs.200/-
0455 2799 3310 4919 4929
5688 7032 7194 8611 8667
5th Prize Rs.100/-
1155 1784 3085 3297 4847
5377 6006 6864 6890 7653
6th Prize Rs.50/-
0093 2027 3331 5049 6254 7727
0159 2048 3437 5070 6255 8031
0197 2057 3444 5126 6320 8145
0311 2107 3741 5175 6330 8328
0691 2149 3792 5226 6689 8362
0753 2156 4116 5261 6798 8858
0909 2160 4191 5426 6987 8888
1003 2474 4219 5449 7046 8900
1021 2529 4289 5507 7105 9124
1043 2580 4364 5558 7147 9125
1116 2600 4446 5603 7175 9398
1124 2612 4451 5795 7361 9483
1326 2780 4554 5888 7427 9561
1390 2965 4684 5955 7448 9602
1425 3031 4794 6022 7467 9821
1748 3156 4877 6094 7570
1942 3267 5040 6195 7590

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 241661
2nd Prize Rs.7000/- 63678
3rd Prize Rs.3500/-
17168 17925 28946 41917 52272
63343 74309 85448 85931 96529
4th Prize Rs.200/-
0443 0943 2258 2815 3115
4215 4263 4700 7526 8020
5th Prize Rs.100/-
0422 2506 2571 2977 3462
5157 5354 5606 5751 8312
6th Prize Rs.50/-
0100 1768 3736 5553 7424 8601
0291 1966 3759 5648 7450 8620
0452 2012 3783 5688 7455 8656
0466 2115 4004 5715 7477 8698
0520 2271 4023 5718 7624 8727
0636 2641 4156 6105 7670 8788
0664 2669 4167 6150 7715 9064
0831 2672 4487 6191 7827 9123
0946 2750 4562 6411 7886 9233
1017 3051 4655 6422 7931 9262
1176 3271 4675 6458 8117 9303
1355 3296 5016 6579 8174 9381
1449 3309 5212 6912 8306 9457
1554 3318 5366 7005 8412 9463
1582 3470 5398 7022 8502 9568
1741 3503 5408 7086 8506
1757 3603 5437 7308 8538

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 432754
2nd Prize Rs.7000/- 15645
3rd Prize Rs.3500/-
04202 17290 24794 28808 38039
51305 52981 53474 56674 76270
4th Prize Rs.200/-
0152 0702 2400 3771 3808
5280 6470 6521 7510 7513
5th Prize Rs.100/-
0056 0368 1434 4671 5442
5760 6530 6880 7200 8643

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 321968
2nd Prize Rs.7000/- 74824
3rd Prize Rs.3500/-
03552 06249 09739 44044 59085
71973 72742 73769 77313 96391
4th Prize Rs.200/-
0583 3082 3873 5808 6165
6924 7008 8426 8645 9036
5th Prize Rs.100/-
1465 3440 4223 4247 4962
7204 7516 8390 8430 8506

6th Prize Rs.50/-
0046 1533 3040 5630 6890 8496
0065 1746 3466 5697 7006 8645
0153 1821 3527 5825 7152 8840
0222 1855 3614 5830 7613 8938
0293 1864 3633 5863 7643 9177
0708 2029 4124 5918 7815 9289
0766 2041 4397 6014 7997 9357
0912 2240 4642 6026 8038 9377
0987 2255 4900 6071 8118 9564
1013 2509 4909 6137 8134 9585
1041 2528 5102 6180 8148 9625
1081 2544 5173 6221 8180 9627
1125 2571 5344 6276 8208 9786
1221 2600 5483 6357 8225 9842
1225 2739 5560 6375 8286 9998
1296 2869 5592 6632 8371
1502 2956 5595 6658 8421

6th Prize Rs.50/-
0024 2223 3944 5429 7049 8784
0048 2314 4145 5595 7152 9008
0090 2390 4184 5711 7411 9117
0424 2421 4194 5927 7562 9317
0540 2429 4325 5951 7586 9328
0543 2629 4400 5960 7677 9371
0960 2755 4755 6184 7842 9413
1079 2767 4847 6186 7908 9417
1149 2768 4913 6189 7967 9502
1154 2995 5003 6226 8026 9572
1258 3144 5075 6446 8133 9602
1267 3312 5081 6497 8248 9740
1314 3403 5254 6528 8286 9763
1734 3545 5289 6658 8340 9819
1966 3631 5299 6678 8471 9826
2152 3852 5312 6801 8619
2204 3853 5423 6825 8741


# గంజాయి అక్రమ రవాణా

>> పాటిల్‌తోనూ పరిచయాలున్నాయి. వీరితోనూ సోమనాథ కార గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటాడు. తనతో లావాదేవీలు నడిపే స్మగ్లర్లకు సోమనాథ కార దండిగా క మీషన్ ఇస్తుంటాడు. సరుకు రవాణా వాహనాల డ్రైవర్లకు ప్రతీ ట్రిప్పుకు మూడు నుంచి ఐదు లక్షల రూపాయల కమీషన్ ఇస్తుంటాడు. కాగా కారపై ఒడిషాలో ఇప్పటికే ఒక కేసు వుంది. కాగా కర్నాటక లోని బసవకల్యాణ్‌కు చెందిన సంజీవ్ విఠల్ రెడ్డి, సంజీవ్ కుమార్ హోలప్ప ఒకరే గత జులై నెల 30వ తేదీన పటాన్‌చెరు నుంచి ఆహార వస్తువులను వైజాగ్‌లోని గాజువాకు తరలించిన తరువాత సోమనాథ కార ఫోన్ చేసి తాము వైజాగ్ వచ్చామని, ఏమైనా లోడ్ వుంటే చెప్పాలని కోరారు. గంజాయి లోడ్ మహారాష్ట్రకు తరలించాల్సి వుందని చెప్పగా అందుకు ఇద్దరు అంగీకరించారు. దీని తరువాత డిసిఎం వాహనాన్ని వైజాగ్‌లోని పరవాడ ప్రాంతానికి తరలిం చిన సోమనాథ కార అందులో వంట నూనెల డ్రమ్ముల్లో ఎవరికి అనుమానం రాకుండా 803 కిలోల గంజాయిని మంచిగా ప్యాక్ చేసి దాచిపెట్టారు. ఈ గంజాయి లోడ్‌ను హైదరాబాద్‌లోని పటాన్‌చెరుకు తరలించి, అక్కడ తన సహచర స్మగ్లర్ సురేష్ మారుతీ పాటిల్‌కు అప్పగించాలని, అక్కడి నుంచి అతను మరో వాహనంలో దీని ని మహారాష్ట్రకు తీసుకుపోతాడని సోమనాథ కార తన మిత్రులైన సంజీవ్ విఠల్ రెడ్డి, సంజీవ్ కుమార్ హోలప్ప ఒకరేలకు చెప్పారు. దీని తరువాత సంజీవ్ విఠల్ రె డ్డి, సంజీవ్ కుమార్ హోలప్ప ఒకరేలు ఒక డిసిఎం వాహనంలో వంట నూనెల డ్రమ్ముల్లో గంజాయిని వుంచి వైజాగ్ నుంచి ఆగస్టు ఒకటవ తేదీ రాత్రి బయలుదేరారు. మార్గ మధ్యన చెక్‌పోస్టుల వద్ద వాహనం నంబర్ ప్లేట్లను తొలగించి, అక్కడి సిబ్బందికి ఎంతో కొంత ముడుపు ఇచ్చి బయడపడి శనివారం రాత్రి అవుటర్ రింగు రోడ్డు మీదుగా శంషాబాద్‌లోని పెద్ద గోల్కొండ జంక్షన్ వద్దకు వచ్చారు. ఈ డిసిఎం వెనకాల పైలట్‌గా ఒక కారు వచ్చింది. ఈ కారులో సోమనాథ కారతో పాటు అత ని సహాయకులు ఒడిషాలోని మల్కన్‌గిరికి చెందిన సునీల్ కోస్ల (28), జగ సున (26) వున్నారు. అయితే గంజాయి స్మగ్లింగ్‌పై పక్కా సమాచారం అందుకున్న టి.నా బ్, సైబరాబాద్‌లోని బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడిచేశారు. ఈ దాడిలో సోమనాథ కారతో పాటు అతని కారులో వున్న సు నీల్ కోస్ల, జగ సున, డిసిఎం వాహనంలో వున్న సంజీవ్ విఠల్ రెడ్డి, సంజీవ్ కుమార్ హోలప్ప ఒకరే పట్టుబడ్డారు. డిసిఎం వాహనంలో వంట నూనెల డ్రమ్ముల్లో వున్న 803 కిలోల గంజాయి కూడా పట్టుబడింది. దీంతో పాటు ఐదుగురు నిందితుల వద్ద ఏడు సెల్‌ఫోన్లు పట్టుబడ్డాయి. పట్టుబడ్డ గంజాయితో పాటు డిసిఎం వాహనం, కారును జప్తు చేశారు. పట్టుబడ్డ సరుకు విలువ రెండు కోట్ల 94 లక్షల 75 వేల రూపాయలుగా తేలింది. పట్టుబడ్డ నిందితులను, గంజాయిని తదుపరి విచార ణ నిమిత్తం శంషాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎస్ఓటి అదనపు డిసిపి శోభన్ కుమార్, శంషాబాద్ ఎసిపి కె.ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాలు ఫుల్

>> నాగార్జనసాగర్‌లో 266.36టిఎంసిలు నీటినిల్వ ఉంది. నాగార్జునసాగర్ గరిష్టనీటినిల్వ 313 టిఎంసిలు ఉంది. ప్రస్తుతం ఆగస్టులో ఆశాజనకంగా వర్షాలు ఉత్తర తెలంగాణలో కురుస్తాయని నీటిపారుదలశాఖ అధికారులు పూర్తి నమ్మకంగా ఉన్నారు. ఎగువన మహారాష్ట్రాలో వర్షం కురిసే అవకాశాలు కూడా ఉన్నాయి.దీనితో ఎస్సారెస్పీలోకి నీరు వస్తే ఖరీఫ్, రబీ పంటలకు ఢోకా ఉండదు. ప్రస్తుతం నీటి నిల్వ ఆధారంగా కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల పరిధిలో 32లక్షల ఎకారలకు సాగు నీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభ్వుం నిర్ణయించింది. మొత్తం313 టిఎంసిలు ఆయకట్టుకు వదిలి పెట్టాలని నిర్ణయించారు. సాగునీటి విడుదల ప్రణాళికపై చైర్మన్ ఇఎన్‌సి అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వరి,ఆరుతడి పంటల సాగుకోసం కృష్ణా బేసిన్‌లో 125టిఎంసి నీటిని 14.05లక్షల ఎకరాల ఆయకట్టుకు విడుదల చేయాలని నిర్ణయించారు. గోదావరి బెసిన్‌లో 17.95 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయించారు., దీనికిగాను 188 టిఎంసిల నీరు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. గోదావరి బేసిన్‌లోని ప్రధాన ప్రాజెక్టులలో పూర్తిస్థాయిలో నీరు చేరుకోకపోవడంతో మరో పక్షంరోజుల్లో సమావేశమై ఆయకట్టు విస్తీర్ణంపై పునరాలోచనలు చేయాలని నిర్ణయించారు. ఎస్సారెస్పీస్టేజ్-2కు నీరు బహుశా ఈ యేడు సరఫరాచేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. దిగువ మానేరు జలాశయం వరకు మాత్రమే నీటిని వదిలే అవకాశం ఉంది. ఎస్సారెస్పీ ఆయకట్టు చివర భూములకు కూడా ప్రస్తుతం ఉన్ననీటినిల్వలతో సరఫరా చేయడం సాధ్యం కాకపోవచ్చు. నైరుతి రుతుపపవాలు సెప్టెంబర్ చివరివారం బలహీనపడి అక్టోబర్ మొదటి వారంలో తిరోగమనం పట్టే అవకాశం ఉండటంతో రానున్న 53రోజుల్లో పడబోయే వర్షాలు గోదావరి బేసిన్ రైతాంగం అదృష్టంను నిర్దేశిస్తాయి.



పంద్రాగస్టు వేడుకల కోసం జమ్మూ శివార్లలో జాతీయ పతాకలను తయారు చేస్తున్న మహిళలు

## షాద్‌నగర్ ఘటనపై సమగ్ర విచారణకు సిఎం ఆదేశం

### బాధితులకు న్యాయం చేస్తామని హామీ, సిఐ రామిరెడ్డిపై బదలీ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో దళిత మహిళపై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి విషయం వెల్లడంతో ఆయన వెంటనే పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఘటనతో సంబంధం ఉందని భావించిన వారిని వెంటనే అక్కడి నుంచి తప్పించి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేయాలని ఆదేశించారు. ఘటనకు బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఘటనలో బాధితులకు న్యాయం చేయడంతో పాటు వారికి అండగా ఉంటామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం రేవంత్ ఆదేశాల మేరకు షాదనగర్ పోలీస్ స్టేషన్‌లో ఘటనకు సంబంధించి సిఐ రామిరెడ్డిపై బదిలీ వేటు పడింది. సిఐని సైబరాబాద్ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. సిఐపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నామని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని సీపీ వెల్లడించారు. గత నెల 24న షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత,భీమయ్య దంపతులు దొంగతనం చేశారని, వారి ఇంటికి సమీపంలో ఉండే నాగేందర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సునీత,భీమయ్యతో పాటు వారి 13 ఏళ్ల కుమారుడిని స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం భర్తను వదిలేసిన డిటెక్టీవ్ సిఐ రామిరెడ్డి,అతని సిబ్బంది బాధితురాలు సునీతను కుమారుడి ముందే విచక్షణా రహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. పోలీసుల తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించి విచారణకు ఆదేశించారు.

## నాకు వివాహేతర సంబంధం ఉందినిజమే..

### కమలా హ్యారిస్ భర్త డగ్లస్ ఎంహోఫ్

**న్యూయార్క్,ఆగస్టు 4:** అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ భర్త డగ్లస్ ఎమ్ హోఫ్ తనకు గతంలో వివాహేతర సంబంధం ఉన్నట్లు అంగీకరించారు. తన మొదటి వివాహం సమయంలో తాను వివాహేతర సంబంధం కలిగి ఉన్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాను మొదటిభార్యను మోసగించినట్లు చెప్పారు. నా మొదటి వివాహం తర్వాత నాచర్యలతోనేను కెరిస్టిన్ చాలా కఠిన సమయాన్ని ఎదుర్కొన్నామన్నారు. దీనికినేను పూర్తిబాధ్యత వహించానని హోఫ్ సిఎన్ఎన్‌తో అన్నారు. ఎంహోఫ్ తన పిల్లలు చదివే పాఠశాలలోపనిచేసే ఉపాధ్యాయురాలితో వివాహేతర సంబంధం కలిగి ఉన్నారని, ఈ విషయమే ఆయన మొదటి వివాహానికి ముగింపు పలికిందని ఓ బ్రిటిష్ మీడియా వెల్లడించింది. ఈ వార్తల నేపథ్యంలో తాజాగా ఆయన స్పందించారు. ఆ మహిళత ప్రెగ్నెంట్ అయిందని, అయితే గర్భాన్ని ఉంచుకోలేదని బ్రిటిష్ మీడియా తన కథనంలో వెల్లడించింది అప్పటికే కెరిస్టిన్‌ను ఎంహోఫ్ పెళ్లిచేసుకున్నారని, కమలా హ్యారిస్‌కు ఇది మొదటి వివాహం కాగా హెమ్‌హోఫ్‌కు రెండోది. ఆతడి వివాహేతర సంబంధం గురించి హ్యారిస్‌కు తెలుసని కూడా కథనంలో ఉంది.

## కోచింగ్ సెంటర్ లిఫ్ట్‌లో విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి

**లక్నో, ఆగస్టు 4 :** విద్యార్థులు కోచింగ్ సెంటర్ లిఫ్ట్‌లో 45 నిమిషాల పాటు చిక్కుకున్న ఘటన యూపీలోని లక్నోలో చోటు చేసుకుంది. ఢిల్లీ కోచింగ్ సెంటర్ బెస్‌మెంట్‌లోకి వరద నీరు చేరి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. దీంతో కోచింగ్ సెంటర్లలో భద్రతా ప్రమాణాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం మవుతోంది.

ఈ నేపథ్యంలో ఓ ఐఏఎస్ కోచింగ్ లిఫ్ట్ 45 నిమిషాల పాటు విద్యార్థులు ఇరుక్కున్న ఘటన యూపీలోని లక్నోలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోమతి నగర్‌లో ఉన్న ఓఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులు లిఫ్ట్ దిగుతుండగా అది ఒక్కసారి ఆగిపోయింది. ఎంతకూ లిఫ్ట్ తెరుచుకోకపోవడంతో వారు భయాందోళనకు గురయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 05-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి సా.6.04
ఆశ్లేష మ.3.20
వర్జ్యం తె.4.32-6.17
దు.మ.12.48-1.39, 2) మ.3.22-4.13
శుభసమయం : ఉ.6.20-7.20
సా.4.15-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కోర్టు కేసుల నుండి బయటపడతారు.

**మిథునం:** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. సంతానానికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి,

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో లాభాల పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

**కన్య :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అరుదైన అవకాశాలు లభిస్తాయి. ధనలాభం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక రుణాలు తీరుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కొంటారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 7న జస్టిస్ పిసి ఘోష్ హైదరాబాద్ రాక

>> వారు వివరించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఐఎఎస్ అధికారులు జస్టిస్ పిసిఘోష్ కోరిన విధంగా అఫిడెవెట్లు ఇవ్వ దానికి సాధ్యం కాదని గడువు కోరారు. అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా అఫిడవిట్ల గడువును జస్టిస్ పెంచారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో మళ్ళీ హైదరాబాద్‌కు రానున్నారు.సబ్‌కాంట్రాక్టర్లను దానికి సంబంధించిన ప్రజాప్రతినిధులను కూడా ఈసారి సమన్ చేసే అవకాశం ఉందని సాగునీటి రంగ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

## వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

>> 14లను సవరించి కేంద్రవక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల నిర్మాణాన్ని మార్చాలన్నారు. తద్వారా ఈ సంస్థల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని బిల్లుప్రతిపాదించింది. రాష్ట్ర వక్ఫ్‌బోర్డులు క్లెయిమ్‌చేస్తున్న వివాదాస్పద భూమిని తాజాగా ధృవీకరించాలనికూడా మోడీ ప్రభుత్వ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డు అధీనంలో 123 ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం తనిఖీలు నిర్వహించేందుకువీలుగా ఢిల్లీ హైకోర్టు గత ఏడాదిమేనెలలో ఆదేశాలిచ్చింది ఆ తర్వాత ఆగస్టులో కేంద్ర పట్టణాభివృద్ధిమంత్రిత్వశాఖ ఈఆస్తులకు నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం దేశంలో 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో 30 వక్ఫ్‌బోర్డులు పనిచేస్తున్నాయి. ఈ బిల్లుతో వక్ఫ్‌బోర్డుల అధికారాన్ని అరికట్టాలని మోడీప్రభుత్వం భావిస్తోంది. వక్ఫ్‌బోర్డుల అదికారాన్ని తగ్గించడం గురించి ఈ బిల్లువివరిస్తుంది.

వక్ఫ్‌బోర్డు క్లెయిమ్‌ను ధృవీకరించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. బోర్డు, యజమానుల మధ్య వివాదం ఉన్న ఆ ఆస్తులను కూడా ధృవీకరించవచ్చు. వక్ఫ్‌బోర్డుకు దేశవ్యాప్తంగా 8.7 లక్షలకు పైగా ఆస్తులున్నాయి. ఇవి 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించాయి. వక్ఫ్‌చట్టం 1954లో ఆమోదించారు. 1995లో వక్ఫ్ చట్టాన్ని సవరించడంద్వారా వక్ఫ్‌బోర్డుకు అపరిమిత అధికారాలిచ్చారు. దీలనిప్రకారం వక్ఫ్‌బోర్డు ఏ ఆస్తిపైన అయినా దావావేస్తే ఆమొత్తం వక్ఫ్ ఆస్తిగానే పరిగణించబడుతుంది. అయితే అప్పటినుంచి అనేకసార్లు సవరణలు కూడా తెచ్చారు.



అయోధ్య బాలరాముడి విగ్రహ రూపశిల్పి అరుణ్ యోగిరాజ్‌ను సత్కరిస్తున్న పలిమారు మఠాధీశులు(ఉడుపి) విద్యాధీశ తీర్థస్వామి

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### పలిమారు మఠాధీశులు(ఉడుపి) విద్యాధీశ తీర్థస్వామి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 4, ప్రభాతవార్త:** సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలిమారు మఠాధీశులు(ఉడుపి) విద్యాధీశ తీర్థస్వామి అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కన్నడ నాట్య రంగ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, డి.రామచంద్ర ఆధ్వర్యంలో అయోధ్య బాలరాముడి విగ్రహ రూపశిల్పి, మైసూరు శిల్పి అరుణ్ యోగిరాజ్‌ను నగదు పురస్కారంతో సత్కరించే కార్యక్రమం జరిగింది. యోగిరాజ్‌ను సత్కరించిన అనంతరం విద్యాధీశ తీర్థస్వామి అనుగ్రహ భాషణం చేశారు. నేడు ప్రతి ఒక్కరు ఒత్తిడికి గురవుతున్నారని, ప్రశాంతంగా, వత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే భగవంతుడి ఆరాధన చాలా ముఖ్యమని, ఆ దిశలో ప్రజలంతా ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలన్నారు. అంతకుముందు ముంబై సుప్రసిద్ధ నృత్య విద్యానిలయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుందరకాండ' నృత్య ప్రదర్శన అందరిని ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. కన్నడ నాట్య రంగ అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి గత యాబై సంవత్సరాలుగా ఈ సంస్థ హైదరాబాద్ నగరంలో ఉంటూ వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుంటుందన్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో నిర్వాహక సంస్థ ఉపాధ్యక్షుడు రత్నాకర్, సుమతి నిరంజన్, పూర్వ అధ్యక్షుడు బిఆర్.రావు, లైజన్ అధికారి డాక్టర్ విఠల్‌జోషి తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వయనాడ్ బాధితులకు తెలుగు సినీపరిశ్రమ అండ

### చిరంజీవి, రామచరణ్, అల్లు అర్జున్ విరాళం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రకృతి విలయతాండవంలో దెబ్బతిన్న కేరళ లోని వయనాడ్ బాధితులకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆపన్న హస్తం అంది స్తోంది. మేమున్నాం అంటూ బాధితులకు అండదండలు అందచేస్తోంది. ఇందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవి, రామచరణ్ ఇరువురు కేరళ సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి)కి కోటి రూపాయలు విరాళం అందిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ ప్రకృతి విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా కేరళ వయనాడ్ బాధితుల సహాయార్థం అల్లు అర్జున్ 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. వయనాడ్‌లో ఇటీవలి భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం పట్ల తాను చాలా బాధపడ్డానని పేర్కొన్నారు. కేరళ ఎల్లప్పుడూ తనకు చాలా ప్రేమను ఇస్తోందన్నారు. పునరావాస పనులకు మద్దతుగా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం ద్వారా నా వంతు కృషి చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. వయనాడ్ బాధితుల భద్రత, బలం కోసం దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడలకు వెళ్లేందుకు పంజాబ్ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర చీఫ్ భగవంత్ మాన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. భారత్ హాకీ జట్టు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు భగవంత్ మాన్ ఆదివారం ప్యారిస్ వెళ్లాల్సి ఉంది. ఈ నేపధ్యంలో ప్యారిస్‌లో హాకీ జట్టు ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అయితే జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న ముఖ్యమంత్రికి ఇంత తక్కువ సమయంలో అంతర్జాతీయంగా భద్రత కల్పించడం సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ అనుమతి నిరాకరణ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం పంపించింది. కాగా సీనియర్ నేతలు విదేశాలకు వెళ్లాలంటే విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ నుండి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి అవసరం ఉంది.

## హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండ

### మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొనసాగి స్తున్నదని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్ట్) దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఒక ప్రకటనలో విమర్శించింది. దేశ సహజ వనరు లను కొల్లగొడుతున్న స్వదేశి, విదేశి కార్పొరేట్ దిగ్గజాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను, జనాదరణ పొందిన వారి నాయకత్వంను నిర్మూలించడానికి ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోం సృష్టిస్తున్నారని ఆరోపించారు. సుక్మా, బిజాపూర్ జిల్లాలోని గిరిజన అటవి ప్రాంతాలలో ఉన్న పోలీసు శిబిరాల్లో యుద్ధ ట్యాంకులను మోహరించి గ్రామాలపై ఐదు కి.మి పరిధిని చేధించే రాకెట్లను అటవీగ్రామాలపై ప్రయోగిస్తున్నారని స్పెషల్ జోనల్ కమిటి పత్రికా ప్రకటనలో పేర్కొంది. డ్రోన్స్, విమానాల ద్వారా బాంబు దాడులు చేస్తున్నారని దండకారణ్య స్పెషల్ జోన్ తెలిపింది. చత్తీస్‌గఢ్‌లో జనవరి 1న బీజాపూర్ జిల్లా ముదవెండిలో డిఆర్‌జి జవాన్ విచక్షణా రహితంగా కాల్చడంతో తల్లి ఒడిలోని బాలిక మృతిచెందిందని దండకారణ్య స్పెషల్ జోన్ పత్రికా ప్రకటనలో తెలపింది. అదే జిల్లాలో ఏప్రిల్ 2న ఐదు వేల మంది పోలీసులు 14 మంది పిఎల్‌జిఏ దళాలను చుట్టుముట్టి భీకర దాడిని మొదలు పెట్టాయని ఆరోపించింది. కర్చోలి గ్రామంలో ఆశ్రయ మిచ్చిన ఏడుగురు పౌరులను బలవంతంగా ఇళ్లనుంచి తీసుకెళ్లి చంపివేశారని పేర్కొంది. కంకేర్ జిల్లా అప్టోలా కల్పర్ అడ వుల్లో పిఎల్‌జిఏ దళంను వెయ్యిమంది పోలీసులు ఏప్రిల్ 16న చుట్టముట్టి 29 మందిని చంపారని, మే10న పిడియాలో అడవిలో ఉత్పత్తులు సేకరించే సాధరణ ప్రజలను విచక్షణ రహితంగా కాల్చిచంపి మావోయిస్టులని ఆరోపించారు.

# ఎరువుల్లో రూ.2 కోట్లుపైగా స్వాహా

### మరిన్ని జిల్లాలకు మార్క్‌ఫెడ్ అక్రమాలు

### ఎరువుల విక్రయం, లెడ్జర్లలోనూ తప్పుడు లెక్కలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ మార్క్‌ఫెడ్‌లో అక్రమాలు తీగ లాగితే డొంక కదిలి నట్లు ఉంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఎరువుల అమ్మకాలకు సంబంధించిన సొమ్ము స్వాహా చేసినట్లు వెల్లడవుతోంది. ఇవే కాకుండా ఈ అక్రమాలు మరిన్ని జిల్లాల్లో జరిగినట్లు గుర్తించారు. పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో కూడా ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల సొమ్ము దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేస్తు న్నట్లు సమాచారం. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయ అధికారి నేతృత్వంలోని బృందం కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నారాయణపేట్ జిల్లాల్లో తనిఖీలు చేసి ఎరువుల విక్రయానికి సంబంధించిన రికార్డులు, బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును విచారించింది. ఈ విచారణలో 76.77 లక్షల రూపాయల సొమ్మును పక్కదారి పట్టించినట్లు వెల్లడైంది. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో 40 లక్షల రూపాయలు, నల్లగొండ జిల్లాలో 60 లక్షల రూపాయలు, ఆదిలాబాద్ జిల్లాలో 50 లక్షల రూపాయల మేర పక్కదారి పట్టించి విషయంలో వెలుగు చూసింది. దీనికి బాధ్యులైన అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల (డీసీఎంఎస్)ల ద్వారా ఏర్పాటు చేసిన సేల్ పాయింట్లలో ఈ అక్రమాలు జరిగినట్లు సమాచారం. సేల్ పాయింట్లలో ఎరువుల అమ్మకాల్లో రికార్డుల నిర్వహణలో తప్పుడు లెక్కలు చూపడం ద్వారా కోట్ల రూపాయలను కొల్లగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మార్క్‌ఫెడ్ అధికారులు ఈ అక్రమాలపై విచారణ జరుపుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 60 లక్షల రూపాయల మేర ఎరువుల అమ్మకం సొమ్ము దుర్వినియోగం అయినట్లు విచారణ అధికారి అయిన మార్క్‌ఫెడ్ చీఫ్ ఫెర్టిలైజర్ మేనేజర్ గుర్తించినట్లు తెలియవచ్చింది.



# విభజన సమస్యల పరిష్కారానికి కమిటీలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలను ఒక కొలిక్కి తీసుకు వచ్చేందుకు రెండు ప్రభుత్వాలు అధికారుల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశాయి.

తెలంగాణ తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులు ఉండగా, వీరిలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు (విభజన సమస్యల కోసం ఏర్పడిన వివాదాల పరిష్కార కమిటీ బాధ్యులు), ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఉన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తరపున కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు అయిన కమిటీలో ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు.

త్వరలోనే ఈ రెండు కమిటీలు తమ తొలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సిద్ధమవు తున్నాయి. దీనికి సంబంధించిన ఎజెండాపై సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విదేశీ పర్యటనలో ఉన్నందున దాన్ని ముగించుకుని వచ్చిన తర్వాత ఈ రెండు కమిటీల మధ్య మొదటి సమావేశం జరగనుంది.

కాగా మరోవైపు మంత్రుల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు కావాల్సి ఉంది. తెలంగాణ తరపున డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైపు నుండి కమిటీలో ఎవరు ఉంటారనేది ఇంకా నిర్ధిష్టత లేకుండా ఉంది.

# ఆరేళ్లలో ఆరు కి.మీ కారిడార్ పూర్తి చేయలేరా?

### కెసిఆర్, కెటిఆర్ సిగ్గుపడాలి : అధికారులపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం



ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనుల ఆలస్యంపై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆరేళ్ల అయిన ఉప్పల్ కారిడార్ పూర్తి చేయకపోవడం గత ప్రభుత్వం తప్పిదమేనని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, సెక్రటరీ హరిచందన, ఈఎన్‌సి గణపతిరెడ్డి, ఎంఒఆర్‌టి హెచ్ రీజనల్ ఆపీసర్ రజాక్‌కుప్వ్యా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా నారపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తున్నామని చెప్పారని, ఆరు సంవత్సరాలు గడిచినా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేయలేదన్నారు. ఉప్పల్ ఫ్లైఓవర్ గురించి ఎంపిగా రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో పదిసార్లు అడిగారని తెలిపారు. ఉప్పల్, నారపల్లి కారిడార్ పూర్తి చేసేందుకు మరో రూ.500 కోట్లు అధనపు వ్యయంగా అంచనా అవుతుందని తెలిపారు.

**పది రోజుల్లో పనులు చేపట్టాలి : మంత్రి**

పది రోజుల్లో ఉప్పల్ చౌరస్తా నుంచి ఘట్‌కేసర్ ఒఆర్ఆర్ వరకు రోడ్డు పనులు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు దసరా నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాలని నేషనల్ హైవే అధారిటి, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మించే విషంలో గత ప్రభుత్వం చేసిన ఆశ్రద్ధ, ఆలసత్వం వల్ల పనులు పూర్తి కాలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. డిసెంబర్‌లో మూసీ ప్రక్షాళన పనులు చేపడుతామని పేర్కొన్నారు. నవంబర్ ఒకటో తేది నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. మూడు నెలలో విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు.

**అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం**

గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7 కోట్ల వడ్డీ కడుతున్నామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారని పేర్కొన్నారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదని, నవ్వుకున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు.

**అధికారులపై మంత్రి కోమటిరెడ్డి అగ్రహం**

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ఆలస్యం కావడంపై మంత్రి కోమటిరెడ్డి అర్అండ్‌బి, జాతీయ రహదారుల శాఖ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు పూర్తి కాలేదని, పది రోజుల్లో కలర్టు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్ల మీద సాకు చూపి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. 2018 నుంచి పనులు చేస్తున్నా పూర్తి కాకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని, వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నామని, తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా ఈనెల 7వ తేది నుంచి పనులు ప్రారంభిస్తామని ఆర్వో పుష్ప మంత్రికి వివరించారు.

## వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలి

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆదివారం మంత్రి మాట్లాడుతూ ఆర్థికంగా కేరళ రాష్ట్రాన్ని కేంద్రం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక రాష్ట్ర సమస్యగా వదిలేస్తే జాతి క్షమించదు అని కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాదిలో ఇలాంటి ఘటన గతంలో ఎన్నడూ చోటుచేసుకోలేదని అన్నారు. 350 మందికిపైగా దుర్మరణం పాలైన వయనాడ్ విలయాన్ని కేంద్రం రాజకీయ కోణంతో కుండా మానవీయ దృక్పథంలో చూడాల న్నారు. అతి భారీ వర్షాలు, క్లౌడ్ బరస్ట్‌తో కొండ చరియలు విరిగిపడే ఘటనపై ముందస్తు హెచ్చరికలకు సంబంధించిన ఒక మ్యాన్యువల్‌ను రూపొందించాలన్నారు.

## రేపు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిజెపి పధాధికారుల సమావేశం ఈనెల 6వ తేదిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరగనుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. తాజా రాజకీయాలు, రుణమాఫీ, నిరుద్యోగుల సమస్యలు, మహిళా సమస్యలపై పధాధికారులతో చర్చించనున్నారు. ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొననున్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేది వరకు బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం ఘనంగా చేయనున్నారు.

## నేటితో ముగియనున్న డిఎస్సీ పరీక్షలు

### నెలాఖరులో ఫలితాల వెల్లడి

### 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న డిఎస్సీ-2024 పరీక్షలు నేటితో ముగియనున్నాయి. డీఎస్సీ పరీక్షల ఫలితాలను ఈ నెలాఖరులోగా విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 14 జిల్లా కేంద్రాల్లో.. 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు(జులై 18న) స్కూల్ అసిస్టెంట్.. ఫిజికల్ సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పరీక్షలు జరిగాయి. అనంతరం వివిధ సబ్జెక్టుల వారీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. నేటి(ఆగస్టు 5)తో పరీక్షలు ముగియ నున్నాయి. పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహించారు. పరీక్షలను నిర్వహించిన పాఠశాల విద్య శాఖ అధికారులు రెండు మూడు రోజుల్లో పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రాథమిక కీని విడుదల చేసిన అనంతరం.. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించ నున్నారు. ఆ తరువాత ఫైనల్ కీని విడుదల చేశారు. ఫైనల్ కీ ఆధారంగా జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. జనరల్ ర్యాంకింగ్ లిస్టు అనంతరం 1:3 మెరిట్ జాబితాను విడుదల చేయనున్నారు. 1:3 మెరిట్ జాబితా అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్‌ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఆదివారం బయలుదేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సలహాదారులు (క్రీడలు)జితేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యుడు మహేశ్‌కుమార్‌గౌడ్, విసిఅండ్ఎండి ఎ సోనిబాలా దేవి, ఎన్.ప్రకాశ్‌రెడ్డి కేంద్ర మాజీమంత్రి ఎస్ వేణుగోపాలచారి, ఎం రవీందర్‌రెడ్డిలతో కూడిన బృందం వెళ్లారు. భారతీయ క్రీడాకారులకు నైతి మద్దతు ఇవ్వడంతోపాటు తెలంగాణలో స్పోర్ట్ పాలసీని మెరుగైన పద్ధతితో ఆచరించడానికి ఈ పర్యటన అనుభవాలను ఉపయోగించుకుంటామని శివసేనారెడ్డి తెలిపారు. క్రీడా స్టేడియంలను సందర్శించడం, ఒలపంపిక్ పోటీల ఏర్పాటు, భవిష్యత్‌లో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాలు పరిశీలన వివిధ దేశాలు క్రీడలోలన అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందజలో ఉండానికి దోహదం చేసిన పరిశీలిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడాకారులను తర్పీదు చేయడానికి వివిధ దేశాల క్రీడాకారులతో ఇంటరాక్ట్ అవుతామని వివరించారు.

## జెఎల్ మెరిట్ అభ్యర్థుల్లో దివ్యాంగులకు మెడికల్ పరీక్షలు

### నేటి నుంచి ప్రారంభం

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చర్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) నిర్వహించిన పరీక్షల్లో మెరిట్ జాబితాకి ఎంపికైన అభ్యర్థుల్లో దివ్యాంగులకి నేటి నుంచి మెడికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివిధ దివ్యాంగులకి మెడికల్ పరీక్షల తేదిలను ప్రకటిస్తూ టీజీపీఎస్సీ షెడ్యూల్‌ను జారీ చేసింది. అందులో భాగంగా విజువల్ హ్యాండిక్యాప్(వీహెచ్)కి సంబంధించిన మెరిట్ జాబితాలోని 126 మంది అభ్యర్థులకి సంబంధించిన మెడికల్ పరీక్షలను ఈ నెల 27 నుంచి 31 వరకు సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో పరీక్షలను నిర్వహించనున్నారని తెలిపారు. ఆయా తేదిల్లో పరీక్షలకి వెళ్లలేని వారు సెప్టెంబర్ 2న హాజరు కావాలని కమిషనన కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నారు. 74 మంది హెచ్‌హెచ్‌కి సంబంధించిన దివ్యాంగులకి నేటి నుంచి సెప్టెంబర్ 9 వరకు కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో మెడికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఆయా తేదిల్లో మెడికలన పరీక్షలకి హాజరు కానివారు సెప్టెంబర్ 10న హాజరు కావాలని సూచించారు. అలాగే 79 మంది ఓహెచ్ దివ్యాంగులకి నేటి నుంచి ఈ నెల 7 వరకు మెడికల్ పరీక్షలను ఉస్మానియా హాస్పిటల్‌లో నిర్వహించనున్నారు. ఆయా తేదిల్లో పరీక్షలకి హాజరు కాని వారు ఈ నెల 8న హాజరు కావల్సి ఉంటుందని కమిషన్ సెక్రటరీ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని మెరిట్ అభ్యర్థులు జాబితా ప్రకారం మెడికల్ బోర్డు నిర్వహించే పరీక్షలకి హాజరు కావాలని సూచించారు.

## నేడు తీహార్ జైల్లో కవితతో కెటిఆర్, హరీశ్‌రావు ములాఖత్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదు నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితతో ఆ పార్టీ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీష్ రావులు సోమవారం నాడు ములాఖత్‌లో భాగంగా భేటీ అవనున్నారు. ఇందుకోసం కవిత తరపు న్యాయవాదులు ఇప్పటికే కెటిఆర్, హరీశ్‌రావుల ములాఖత్ కోసం తీహార్‌జైలు అధికారుల నుంచి అనుమతి పొందారు. ఇందుకోసం కెటిఆర్, హరీష్ రావులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో వీరిద్దరు బిఆర్ఎస్ నాయకులతో భేటీ అయ్యారు. ఇంతకు ముందు పలుమార్లు కెటిఆర్, హరీశ్‌రావు కవితతో ములాఖత్‌లో భాగంగా భేటీ అయ్యారు.

# 14న చెన్నై తాగునీటిపై కెఆర్ఎంబి నిర్ణయం

### సీతారామ ప్రాజెక్టు డిపిఆర్‌పై చర్చించనున్న జిఆర్ఎంబి

### ఎన్‌డబ్ల్యుడిఎ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో 9న గోదావరి, కావేరి అనుసంధాన సమావేశం

### 13న జిఆర్ఎంబి, 14న కెఆర్ఎంబి సమావేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గోదావరి నది యాజమాన్య బోర్డు, కృష్ణానది యాజమాన్య బోర్డులు, జాతీయ జలాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోదావరి కావేరి అనుసంధానం సమావేశాలు ఈ నెలలో వరుసగా జరగబోతున్నాయి. కృష్ణానది యాజమాన్య బోర్డు 14న ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ విధానంలో జరుగబోతున్నది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశమై చెన్నై నగరానికి తాగునీరు అందించేందుక నిర్ణయం తీసుకోనున్నది. ఈ మేరకు మెంబర్ సెక్రటరీ రాయ్‌పురే ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 13న జిఆర్ఎంబి కూడా సమావేశం కాబోతున్నది. గోదావరి యాజమాన్య బోర్డుకు సీతారామ ఎత్తిపోతల పథకం సీతారామా బహుళార్థక సాధక ప్రాజెక్టు సంపూర్ణ ప్రణాళిక నివేదికను తెలంగాణ ప్రభుత్వం సమర్పించనున్నది. దీనిపై ఈనెల 6న సమావేశం జరుగాల్సి ఉండగా తెలంగాణ అభ్యంతరం మేరకు వాయిదా వేశారు.

అయితే ఈ నెల 13న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు హాజరుకావాలని జిఆర్ఎంబి కోరింది. మరో వైపు గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలను చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో జాతీయ జలాభివృద్ధి అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఎన్‌డబ్ల్యుడిఎ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం ఇచ్చారు. గోదావరి కావేరి రివర్ లింక్ ప్రాజెక్టు ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలాకాలంగా చర్చ జరుగుతుంది. ముందుగా సమ్మక్క సాగర్, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల ప్రతిపాదనలు తెలంగాణ తిరస్కరిస్తున్నది. ఇంద్రావతి గోదావరిలో కలిసిన ప్రదేశం తరువాత కొత్త ప్రాజెక్టు తరలింపునకు తీసుకోవాలని తెలంగాణకు ఎన్‌డబ్ల్యుడిఎ సూచిస్తున్నది. తెలంగాణ అనుమానాలు, భయాలు సందేహాలకు పరిష్కారం చూపే దిశగా ఈ సమావేశం ఉండబోతుంది.


Form No. 3
(See Regulation -15(1)(a))/16(3)
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001.**
**CASE NO. OA/307/2017**
**Summons Under Sub-Section (4) of Section 19 of the Act, read with Sub-Rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.**
**M/s. UCO Bank**
**Vs**
**M/s. 3K Technologies Limited and others**

To,
1. **Mr. M. Venkat Rao** S/o Late M. Janardhan Rao, R/o.#122, Daisy Block, Serene County, Telecom Nagar, Gachibowli, Hyderabad - 500 046.
2. **Mr. M. Srinivas Rao** S/o Late M. Janardhan Rao, R/o. House No.261G2, Main Road, Mega Gayathri Enclave, RTC Colony, Gun Rock Road, Tirumalgiri, Hyderabad - 500 015.
3. **Mrs. M. Shobharani**, D/o Late M. Janardhan Rao, R/o. Plot No.33, Road No.2, Balamrai Cooperative Society, Mahindra Hills, East Maredpally, Secunderabad - 500 026.
4. **Mrs. M. Samyuktha** D/o Late M. Janardhan Rao, R/o. Plot No.33, Road No.2, Balamrai Cooperative Society, Mahindra Hills, East Maredpally, Secunderabad - 500 026.

.....Defendants

**SUMMONS**

Whereas OA1307/2017 was listed before Hon'ble Presiding Officer/Registrar on 18-07-2024. Whereas this Hon'ble Tribunal is pleased to issue Summon/Notice on the said Application under section 19(4) of the Act, (OA) Filed against you for recovery of debts of **Rs. 27,78,31,417.62/-** (applications along with copies of documents etc., annexed). In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted. (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original Application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You should not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale or secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a Copy therefore furnished to the application and to appear before **Hon'ble Presiding Officer** on **17-09-2024 at 10.30 AM** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the day of **August 2024.**

By order of the Tribunal,
Debts Recovery Tribunal-II Hyderabad.

వార్త


గడిచిపోయిన కష్టాలను జ్ఞప్తికి తెస్తుకో, అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది.

-సిసి కోల్టన్

# వణుకుతున్న మధ్యప్రాచ్యం!

మధ్యప్రాచ్యం ఇప్పుడు వణికిపోతోంది. ఎప్పుడు ఏ నిమిషంలో రాకెట్లు వచ్చిపడతాయో ఎవ్వరికీ తెలియదు. అటు ఇజ్రాయిల్ ఇటు పాలస్తీనా గాజా, అటు ఇరాన్ ఇలా ఒకరిపై ఒకరు కయ్యానికి కాలు దువ్వేసుకుంటున్నారు. హమాస్, హెజ్‌బొల్లా అగ్రనేతలు హతం కావడంతో ఇరాన్ ఇప్పుడు రంగప్రవేశం చేసింది. ఇజ్రాయెల్‌పై నిరంతర దాడులు చేయాలని పిలుపునివ్వడంతో ఇప్పుడు ఇజ్రాయెల్ తనకంటూ రక్షణ కవచం ఏర్పాటు చేసుకోవాల్సిన అనివార్యపరిస్థితులు ఏర్పడ్డాయి. అగ్రనేతల హత్యకు ప్రతీకారంగా ఇప్పుడు హెజ్‌బొల్లా, హమాస్‌తోపాటు వారికి మద్దతుగా నిలిచిన ఇరాన్ సైతం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఇరాన్‌లోనేహమాస్ అగ్రనేతను అంతమొందించడంపై ఆదేశం అందుకు తగిన ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న మంకుపట్టుతో ఉంది. ఇరాన్ మతపెద్ద ఆదేశాల కోసం ఎదురుచూసిన సైన్యానికి దేశ సుప్రీం లీడర్ ఆదేశాలు రావడంతో ఇక యుద్ధమే తరువాయి అన్నట్లుగా సన్నాహకాలు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న అమెరికా, రష్యా, చైనాలు ఇప్పుడు ఎటువైపు మొగ్గుచూపినా ప్రపంచదేశాలకు వీటినుంచి ప్రమాదమేనని చెప్పకతప్పదు. మూడో ప్రపంచ యుద్ధం మాదిరిగా తయారయ్యే వాతావరణం ఇప్పుడు మధ్యప్రాచ్యంలో నెలకొని ఉంది. తమతో కయ్యానికి కాలుదువ్వితే ప్రతిదాడులు తప్పవని హెచ్చరికలు చేస్తున్న ఇజ్రాయెల్ అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేస్తోంది. ఈ వారంలోనే హమాస్ నేత హనియేను ఇరాన్ రాజధానిలోనే ఖతం చేసింది. కొన్ని గంటలు కూడా గడవక ముందే హెజ్‌బొల్లా చీఫ్ కమాండర్ ఫౌద్ షుక్రను లెబనాన్‌లోని బీరూట్‌లో రాకెట్ దాడితో చంపివేసారు. ఈరెండు దాడులతో ఇప్పుడు ఈ మూడుదేశాల్లోను ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. గాజావార్‌తోనే హింస పెరుగుతున్నదని భావిస్తున్న ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు ఈ మూడుదేశాలను దారికి తీసుకురావడం కూడా తలకుమించిన భారమే. ఇప్పుడు ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు సిరియా, లెబనాన్, ఇరాక్, యెమెన్‌లలో తలదాచుకుంటున్నాయి. ఇవన్నీ చైతన్యం అయ్యాయి. ఏ నిమిషంలో అయినా ఇజ్రాయెల్‌పై దాడికి దిగితే అప్పుడు అమెరికా మద్దతు ఇస్తుందా? మద్దతు ఇచ్చినా ఇవ్వకపోయినా తాము ప్రతిఘటించగలమని చెపుతున్న ఇజ్రాయెల్‌కు ఆ సామర్థ్యం ఉందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. యుద్ధకాంక్షతో రగిలిపోతున్న ఈ దేశాల్లోని సామాన్య పౌరులు మాత్రం బిక్కుబిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఏ నిమిషంలో ఏ క్షిపణి ఎక్కడ దాడిచేస్తుందో తెలియదు. ఏ రాకెట్ ఏ భవనంపై పడుతుందో అర్థంకాని పరిస్థితి. అందువల్లనే ఇరుగుపొరుగు దేశాలకు వలసలు పోవడమే శ్రేయస్కరమని భావిస్తున్న పౌరులు ఇప్పుడు వలసబాటపడుతున్నారు. యుద్ధం ఏ నిమిషంలో అయినా షురూ అవుతుందన్న ఆందోళలతోనే భారతీయులు అక్కడికిపోవద్దని, ప్రత్యేకించి లెబనాన్‌కు అసలే వెళ్లవద్దని విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే ఇజ్రాయెల్, లెబనాన్‌లకు విమానసర్వీసులను కూడా నిలిపివేసారు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఈ మూడు దేశాలు ఇప్పుడు ఒకరిపై ఒకరు యుద్ధానికి తలపడటం ఖాయం అని రూఢీ అవుతోంది. భవిష్యత్తు కార్యాచరణకోసం ఈ రెండు మిలిటెంట్‌గ్రూపులు తమతో కలిసివచ్చే ఇతర సంస్థలను కూడా కలుపుకుంటున్నాయి. గడచిన రెండురోజులుగా జరుగుతున్న చర్చలు చూస్తుంటే ఇజ్రాయెల్‌పై దాడులు తథ్యంఅన్న వాతావరణం అలుముకుంది. ఏకకాలంలో దాడులుచేయాలా? లేక పరిస్థితులకు అనుగుణంగా అనూహ్యదాడులు చేయాలా అన్న ప్రణాళికలు కూడా రచిస్తున్నారు. ఈపరిస్థితుల్లో అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అగ్రరాజ్యం అమెరికా జోక్యంకూడా అనివార్యం అవుతోంది. ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాలు, నాటో కూటమి దేశాలు కూడా తక్షణమే రంగంలోకిదిగి పరిస్థితులు చక్కదిదాల్సిన అవసరాన్ని ఇప్పుడున్న వాతావరణం స్పష్టం చేస్తోంది. తమపై దాడికి పాల్పడినందువల్లనే షుక్రను చంపివేయాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ ప్రకటించడంతోపాటు మాతోపెట్టుకుంటే పరిస్థితులు ఇలాగే ఉంటాయని, భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని కూడా బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తోంది. ఈ వ్యాఖ్యలతో ఇప్పుడు ప్రత్యర్థులు కూడా మరింతగా రెచ్చిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు. హమాస్ మిలిటరీ చీఫ్ మొహ్మద్ దయాబ్ ఇబ్రహీం అల్‌మస్రి అలియాస్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ఇటీవలే ప్రకటించింది. దీనితో ఇప్పుడు అగ్రనేత హనియేతోపాటు, మిలిటరీచీఫ్ కూడా కోల్పోయామన్న ఆందోళనలో ఉన్న హమాస్ ఏ పరిస్థితుల్లో అయినా ఇజ్రాయెల్‌పై దాడులకు దిగే అవకాశం ఉంది. అందుకోసం ఇజ్రాయెల్ కూడా సర్వసన్నద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తోంది. ఈ యుద్ధాలు, దాడులు అటుంచితే నిత్యం జనజీవనానికి దుర్భరపరిస్థితులు ఎదురయ్యాయి. భవనాలకు భవనాలే కుప్పకూలిపోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ తరహాలోనే ఇప్పుడు గాజా ప్రాంత దృశ్యాలు నిత్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా, హమాస్, ఇరాన్ దాడులుపరస్పరం జరిగితే ఇక ఈ దేశాల్లోని సామాన్యపౌరులు జీవించడం కష్టమే. ఈ పరిస్థితులను గమనిస్తున్న అంతర్జాతీయ వేదికలు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. దౌత్యంతో దిగివచ్చే పరిస్థితులులేవు. కార్యాచరణను షురూచేయాలి. మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చే అగ్రరాజ్యాలను రంగంలోకి దించితే ముందు ఈ దాడులు తాత్కాలికంగా అయినా విరమించే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఇప్పుడు అంతర్జాతీయ సంస్థలతోపాటు, అభివృద్ధిచెందిన అగ్రరాజ్యాలు ఆలోచన చేయాల్సిన తరుణం వచ్చిపడిందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

> ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

> ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షేనా?

**ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. కానీ కొంతమంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్లలో ప్రభుత్వమే ఏపరీక్షకు ఎంత వసూ లు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే రాయాలని నిబంధన ఉంది. కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటుచేయాలి. నిబంధనలకు పాతరేసే కార్పొరేట్ ఆస్పత్రులపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి.**

**దుంగ జయరామ్**

ఔషధం వ్యాధులను మాత్రమే నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరు. మన దేశంలో వైద్యున్ని దేవుడితో సమానంగా భావిస్తాం. నిజంగా మంచి వైద్యుడు దేవుడే. ఎందుకంటే ఇలాంటి వారికి ఉన్నతమైన విషయపరిజ్ఞానంతోపాటు రోగుల పట్ల జాలి, కరుణ, దయ వంటి ఉన్నత విలువలు కూడా ఉంటాయి. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని వారికి ఎన్ని బాధలు ఉన్నా సరే రోగుల ప్రాణాలను కాపాడుతారు. కరోనా సమయంలో ఎంతోమంది వైద్యులు వారి ప్రాణాలను పణంగా పెట్టి ఎంతోమంది విలువైన ప్రాణాలను కాపాడారు. ఈ క్రతువులో చాలా మంది వైద్యులు అసువులు బాశారు కూడా. అందుకే వైద్యో నారాయణహరి అని అంటారు. ఇలాంటి అద్భుతమైన వైద్యులు ఎంతో మంది ఉన్నారు. కానీ కొంతమంది వైద్యులు మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి కొంతమంది వైద్యుల అనైతిక నిర్వాహకం వలన మొత్తం వైద్యుల జాతికే కళంకం తెస్తున్నారు. మనిషి శారీరకంగాను, మానసికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. దేశంలోని ప్రజలఆరోగ్యం దేశం మొత్తం అభివృద్ధితో చాలా సంబంధం కలిగి ఉంటుంది. దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆరోగ్యవంతులైన ప్రజలు అవసరం. అయితే అధిక జనాభా వలన కేవలం ప్రభుత్వ ఆస్పత్రులలో అందరికీ ఆరోగ్యం అందించడం ప్రభుత్వాలకు తలకు మించిన పని. అందువలన ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి. ఆరోగ్యమనేది ఒక హక్కుగా మొదట ప్రపంచ ఆరోగ్య సంస్థ రాజ్యాంగంలో 1946 సంవత్సరంలో వ్యక్తీకరించబడింది. దీనిప్రకారం 'అత్యున్నత స్థాయి ఆరోగ్యాన్ని పొందడం అనేది ప్రతి మనిషి ప్రాథమిక హక్కులలో ఒకటి' మన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే ప్రాథమిక హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. ఆరోగ్యహక్కు మన రాజ్యాంగంలో స్పష్టమైన ప్రాథమిక హక్కుగా చేర్చబడలేదు. ఆరోగ్యానికి సంబంధించిన చాలా నిబంధనలు ఆదేశిక సూత్రాలలో ఉన్నాయి. మెడికల్ఎథిక్స్ అనేది నైతికత అనువర్తిత శాఖ. ఇది వైద్య నిపుణులు తమను తాము నిర్వహించుకోవాల్సిన నైతిక సూత్రాలను వివరిస్తుంది. ఇందులో ఉపకారం, దుష్ప్రవర్తన లేకుండుట, స్వయం ప్రతిపత్తి, న్యాయం అనేవి వైద్యనీతికి నాలుగు స్తంభాల్లాంటివి. వైద్యరంగంలో వేగవంతమైన మార్పులు మూలంగా ఎప్పుడైతే వైద్యరంగం కార్పొరేట్ అయిందో అప్పటి నుండి వైద్యం ఖరీదుగా మారింది. రోగి వైద్యుల మధ్య పురాతన సత్సంబంధాలు దెబ్బతిన్నాయి. కొంత మంది వైద్యులు ' నా జీవితాన్ని మానవాళి సేవకు అంకి



తం చేస్తాను' అనే హిప్పోక్రటిక్ ప్రతిజ్ఞను పాటించడంలేదు. నైతికత విలువలు పాటించడం లేదు. అవసరం ఉన్నా లేకపోయినా వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరిట రోగుల నుండి డబ్బులను దోచుకుంటున్నారు. ల్యాబ్ మొదలు మెడికల్ స్టోర్ వరకు కమిషన్లకు కక్కుర్తిపడి జలగల్లా రక్తాన్ని పీల్చేస్తున్నారు. అధిక కమిషన్‌ల కోసం వారికి నచ్చిన ల్యాబ్‌లలో అవసరమైన వాటికంటే ఎక్కువ పరీక్షలను చేయిస్తున్నారు. చౌకైన, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఫార్మా కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి వాళ్ల క్లినిక్లో మాత్రమే విక్రయించే ఖరీదైన మందులను సూచిస్తున్నారు. డిశ్చార్జ్ కావడానికి తగిన స్థితిలో ఉన్నప్పుడు కూడా ఆస్పత్రిలో అబ్జర్వేషన్ పేరిట ఇన్ పేషంట్‌గా ఉంచుతున్నారు. అవసరం లేనప్పటికీ అర్జెంట్ ఆపరేషన్ అని భయపెట్టి శస్త్రచికిత్సలు చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని గుండె జబ్బుల చికిత్సలో అవసరం లేకపోయినా కూడా అధిక ధరకు స్టెంట్‌ని వేస్తున్నారు. ఒక్కోసారి ఇది మరణానికి దారితీయొచ్చుకూడా. ప్రైవేట్ ఆస్పత్రులలోని కొంత మంది గైనకాలజిస్టులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవానికి అవకాశం ఇవ్వడం లేదు. సిజేరియన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్లు రానివారు భారీగా క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ మెడికల్‌కాలేజీలలో వైద్యవిద్యను చదువు'కొని' పెట్టుబడులను తిరిగి పొందేందుకు అనేక అన్యాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో చాలా మంది వైద్యులు రోగులకు సేవ చేస్తున్నారు. కానీ కొంత మంది అధిక జీతం తీసుకుంటూ నాణ్యమైన సేవలు అందచేయడంలేదు. వ్యక్తిగత ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 2022 నాటికి దేశంలో డాక్టర్ జనాభా నిష్పత్తి 1:834గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిష్పత్తి 1:1000 కంటే మెరుగ్గా ఉంది. ప్రభుత్వాలు ఆరోగ్యరంగానికి భారీగానే బడ్జెట్ కేటాయిస్తున్నాయి. 2024-25 మధ్యంతర కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి 90,171 కోట్లు కేటాయించింది. ఇది 2023-24లో కేటాయించిన 79,221 కోట్ల కంటే ఎక్కువ. అయినా ప్రభుత్వఆస్పత్రుల్లో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. ఇంకా మానవ అభివృద్ధి సూచిక 2023-24 నివేదిక ప్రకారం 193దేశాలలో 134వ స్థానంలో ఉంది. ఇది అంత మెరుగుదల కాదు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో ఉబకాయం, కేన్సర్, మధుమేహం, గుండె, వివిధ అవయవాలకు సంబంధించిన జబ్బులు గలవారు ఉన్నారు. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. కానీ కొంతమంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్లలో ప్రభుత్వమే ఏపరీక్షకు ఎంత వసూలు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే రాయాలని నిబంధన ఉంది. కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటుచేయాలి. నిబంధనలకు పాతరేసే కార్పొరేట్ ఆస్పత్రులపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. ●

# పదోన్నతులే కాదు! పాఠశాలల్ని ఉన్నతీకరించాలి

**ప్రభాకర్ కస్తూరి**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వపాఠశాల విద్యారంగం దశను దిశను మార్చడానికి ప్రయత్నించడం అభినందించదగ్గ అంశం. అందులో భాగంగా గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్ల బదలీల ప్రక్రియను కొనసాగించడం ద్వారా సుమారు ముప్ఫైవేల మంది టీచర్లకు పదోన్నతి కల్పించడం ప్రభుత్వ విద్యారంగ చరిత్రలో చారిత్రాత్మకమైనది. ఇన్నివేల ప్రమోషన్లు ఇచ్చినా వేలాది మంది బదలీలు జరిగినా పాఠశాల విద్యారంగంలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల మొత్తం విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతున్నది. 500కుపైగా మండల విద్యాధికారి పోస్టులు 60కిపైగా డిప్యూటీ డిఇఒ పోస్టులు, 30 దాకా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ విద్యారంగం నానాటికీ పర్యవేక్షణ లేమితో కూనారిల్లిపోతున్న వాస్తవాన్ని ఉపాధ్యాయ సంఘాలు గుర్తించవలసి ఉన్నది. అందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఈ ఖాళీలతోపాటు ట్రైడ్ లెక్చరర్స్, జేఎల్స్, ప్రమోషన్లకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాల్సి ఉన్నది. అలాగే పర్యవేక్షకులు లేరన్న కారణంతో పదోన్నతి పొందిన టీచర్లు తమ విద్యుక్తధర్మాన్ని విస్మరిస్తే తాముపొందుతున్న జీతాలకు తమ బడిలో విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందలేకపోతున్న పిల్లలకు ద్రోహం చేస్తున్నట్లే. ఇన్ని వేల ప్రమోషన్స్ ఇచ్చామని ప్రభుత్వం, ప్రమోషన్లు వచ్చాయని సంతోషంలో టీచర్లు విద్యారంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించకపోతే విద్యార్థులకు భవిష్యత్తుకు ద్రోహంచేసిన వాళ్లవుతారు. పది మంది పిల్లలు లేని బడిలో కూడా ఓ ఉపాధ్యాయున్ని, 50మంది లేని హై స్కూళ్లలో ఓపానల్ హెడ్మాస్టర్‌ని సబ్జెక్టుకు టీచర్నిచ్చిన విద్యార్థుల సంఖ్య పెరగకపోవడానికి ఉన్నతమైన ఫలితాలు రాబట్టలేకపోవడానికి కారణాలను ఈ సందర్భంగా అన్వేషించవలసి ఉన్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం అమలు చేయకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తరిగిపోతున్నదని వాపోయిన ఉపాధ్యాయ సంఘాలు గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల అన్ని పాఠశాలలు ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలుగా మారినప్పటికీ నేడు గత సంవత్సరాల కంటే భిన్నంగా విద్యార్థులసంఖ్య తగ్గడానికి తగిన కారణాలను అన్వేషించవలసి ఉన్నది. ఇటీవల అసర్ నివేదిక ప్రకటించినట్లుగా కనీసం 8వతరగతి విద్యార్థులు ఐదవ తరగతికి, ఐదవ తరగతి విద్యార్థులు రెండవ తరగతికి సంబంధించిన కనీస సామర్థ్యాలను పొందలేకపోతున్నారని ప్రకటించింది. గతంలో జరిగిన 'నేషనల్అచీవ్మెంట్ సర్వే కూడా విద్యార్థుల కనీస సామర్థ్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయలేదు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 27వ స్థానంలో ఉందని నివేదికలు ప్రకటించడం ఆందోళన కొలిపే అంశం. ఇందుకు టీచర్లను నిందించడం ఒక కారణమైతే, ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావిధానాలు మరొక కారణమని స్పష్టమవుతుంది. గ్రామాల్లో ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి పాఠశాలమీద పర్యవేక్షణ లేమితోపాటు ఒక్క టీచరు నాలుగైదు తరగతులు బోధించలేని స్థితి, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కనీసవసతులలేమి, మంచి నీళ్లు, టాయిలెట్స్ సాధ్యం కాకున్నా కనీసం బ్లాక్‌బోర్డుకు నల్లరంగు వేయించలేని, గోడలకు తెల్లసున్నాలు కొట్టలేని దుర్గతిలో పాడుబడ్డ భవనాల్లా ప్రభుత్వ బడులు ఉండటం ఒక కారణం. పూర్వప్రాథమిక విద్యకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలుకేవలం పిండిబడులుగా పాఠశాలకు దూరంగా కొనసాగడం, వాటిని స్థానిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ ప్రాథమికవిద్యను పరిపుష్టం చేయవలసిఉన్నది. బడిని ఊడ్చడానికి తూడ్వడానికి గంట కొట్టడానికి ఊళ్లో పిల్లల్ని తీసుకురావడానికి సంబంధించిన సిబ్బంది నియామకాన్ని చేపట్టవలసి ఉంది. గతంలో మన ఊరు, మనబడి పేరా ఎంపికైన పాఠశాలలకు నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాలలతోపాటుగా ప్రభుత్వం ఆలోచిస్తున్నా సెమీరెసిడెన్షియల్‌గా మార్చవలసి ఉన్నది. అందుకు కొనసాగింపుగా బడికి వచ్చేపిల్లలకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం మంచి భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం గూర్చి ఆలోచించాలి. గతంలో నెలకొల్పిన మోడల్‌స్కూల్స్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యారంగాన్ని మరోవైపు నెట్టివేశాయి. అలాంటి ప్రయత్నమే 25ఎకరాలలో అన్ని హంగులతో ప్రభుత్వం నెలకొల్పబడుతున్న బడులకంటే ఉన్నటువంటి పాఠశాలలను అన్నిహంగుల్లో బలోపేతం చేయాలి. అందులో భాగంగా అన్నిపాఠ శాలలకు ఉచితవిద్యుత్ మంచినీటి సరఫరాటాయిలెట్స్ కంప్యూటర్ విద్య, సైన్స్‌ల్యాబ్లు, మంచి గ్రంథాలయాన్ని నెలకొల్పవలసిఉంది. అలాగే పాఠశాలవిద్య అనంతరం వృత్తి విద్యలవైపు పరిజ్ఞానం పెంపొందించుకొనడానికి అనుకూలంగా ఒకేషనల్ విద్యను కూడా కొనసాగించాలి. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలని మెరుగుపర చాలన్న సంకల్పాన్ని ఆచరణలో చూపించడానికి కృషి చేయాలి. ●

# నాణ్యమైన మానవ వనరుల తయారీకి ఏదీ ప్రాధాన్యత?

**డా.కె.రమాప్రభ**

బడ్జెట్ అనేది ప్రభుత్వ ఉద్దేశ్యం, విధానాలు, ప్రాధాన్యతలు, నిర్ణయాలు, పనితీరును తెలియచేస్తుంది. మన దేశ బడ్జెట్‌ను పెట్టినప్పుడు ఎవరిది వారు చూసుకుంటారు. కోతలు, వాతలు ఆశలు ఏమి ఉన్నాయని. విశ్లేషకులు చెప్పినట్లు ఇది ఒకటి రెండు రోజుల్లో అందరూ మరచిపోతారు. అంతా అంకెల గారడి, బడ్జెట్‌లో చెప్పినది ఖర్చు పెడతారని గ్యారంటీ లేదు. సవరించిన అంచనాసంవత్సరం తరువాత కానీ తెలియదు. అప్పుడు తెలిసినా లాభం ఏమీ ఉండదు. కేటాయించిన బడ్జెట్ అమలుకోసం ఆయా రంగాలపై పార్లమెంట్‌లో చర్చ, బయట పోరాటం జరిగితే ప్రజలకు ప్రయోజనం జరుగుతుంది. మనదేశం అమృతకాలంలో అడుగుపెట్టింది. వికసిత్ భారత్‌కు కట్టుబడి ఉన్నామని అంటున్నారు. కానీ ఇందులో పిల్లలు ఎక్కడ ఉన్నారా అని వెతికి చూడవలసి వస్తున్నది. గత కొన్నేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లలో పిల్లల వాటా తగ్గుముఖం పట్టింది. 2012-13లో గరిష్టంగా 4.76 శాతం వాటాను కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 2.5 శాతం కేటాయించారు. ఇది గత సంవత్సరం 2.35 శాతంకంటే స్వల్ప పెరుగుదల. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.26,092 కోట్లు కేటాయించారు. గత యేడాది సవరించిన కేటాయింపులు రూ.25,448 కోట్లు. సాంప్రదాయకంగా, వనరుల కేటాయింపులో పిల్లలు ఎల్లప్పుడూ నిర్లక్ష్యానికి గురి అవుతూనే ఉన్నారు. ఎందుకంటే వారి కోసంవారు అడగలేరు. భారతదేశంలో 48కోట్ల మంది బాలలు అంటే దేశ జనాభాలో మూడోవంతు 18 సంవత్సరాలలోపు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక బాలల జనాభా ఉన్న దేశం మనది. భారత రాజ్యాంగం నిర్దేశిక సూత్రాల ద్వారా రాష్ట్రాలు పిల్లలందరికీ ప్రాథమిక హక్కులను అమలు చేయాలి. అంటే విద్య, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ వంటి వివిధ రంగాలలో పిల్లలకు పథకాల వారీగా కేటాయింపులు చేయాలి. ఇది పిల్లలను సురక్షితంగా ఉంచడానికి, దుర్వినియోగం నుండి వారిని రక్షించడానికి, శారీరక, సామాజిక, మానసిక శ్రేయస్సును పెంపొందించే అవకాశాలను అందించడానికి రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేస్తుంది. అందుకు అవసరమైన నిధులు కేటాయించి అమలు చేయడం ద్వారానే సాధ్యం అవుతుంది. కానీ మనదేశంలో పిల్లల పరిస్థితి చూస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. 2022లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదించిన ప్రకారం భారతదేశంలో పిల్లల దుర్వినియోగం కేసులు 8.7శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇళ్లు, పాఠశాలలు, పిల్లల సంరక్షణ సంస్థలు, కార్యాలయాలు, కమ్యూనిటీల్లో పిల్లలపై హింస జరుగుతున్నది. ఇందులో లైంగిక వేధింపులు, అపహరణ, హత్య, బాల్యవివాహాలు, ఇతర నేరాలు ఉన్నాయి. చైల్డ్ రైట్స్ అండ్ యు విశ్లేషణ ప్రకారం భారతదేశంలో పిల్లలపై జరుగుతున్న నేరాలలో కిడ్నాప్, అపహరణలు 46శాతం ఉన్నాయి. లైంగిక హింస 2016నుండి 2022 వరకు 96శాతం పెరిగింది. బాలలపై జరిగే అత్యాచార పోక్సో కేసులు పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులలో జనవరి 2023 నాటికి 243,000 కేసులు



పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకోవైపు దేశంలో బాలలు చేస్తున్న నేరాలు పెరుగుతున్నాయి. మైనర్ పిల్లల్లో 40లక్షల మంది గంజాయి, నల్లమందు, 30 లక్షల మంది మద్యం, మరో 72 లక్షల మంది వివిధ రకాల మత్తు పదార్థాలు, స్థానిక మద్యం తీసుకుంటున్నట్లు గతసంవత్సరం కేంద్రప్రభుత్వం పార్లమెంట్ నివేదించింది. ఈ మత్తుపదార్థాలకు అలవాటు పడిన బాలలు చేస్తున్న నేరాలు 2001 నుండి 2021 నాటికి 74శాతం పెరిగినట్లు జాతీయ నేరపరిశోధన ప్రకటించింది. ఇంతపెద్దస్థాయిలో నేరాల సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకరం. కోటిమంది బాలలు బాలకార్మికులుగా ఉన్నారు. సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2025కి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం అందుకోలేని లక్ష్యంగా మిగిలిపోతుంది. రెండు దశాబ్దాల విద్యాహక్కు చట్టం తర్వాత 4.3కోట్ల మంది స్కూల్ విద్యకు దూరంగా ఉన్నారు. భారతదేశంలో దాదాపు 2.4కోట్ల బాల వధువులు ఉన్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆరు కోట్ల బాల్య వివాహాల్లో 40 శాతం భారతదేశంలోనే జరుగుతున్నాయని జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేఐదు అంచనావేసింది. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ ప్రకారం ప్రపంచంలో బాల్యవివాహాల రేటులో భారతదేశం పద్నాల్గోవ స్థానంలో ఉంది. జనాభాలో మూడోవంతు ఉన్న బాలలకు ప్రభుత్వం చేసిన కేటాయింపులు సముద్రంలోనీటిబొట్టు లాంటిది. సమాజం తన పిల్లలతో ప్రవర్తించే విధానం ఆ సమాజం ఆరోగ్యాన్ని తెలియచేస్తుంది. సమాజంలోని అత్యంత దుర్బలమైన వర్గాలైన పిల్లలపై ఏ రూపంలోనైనా, ఏ సంఖ్యలోనైనా నేరంజరిగినా, అది పిల్లలకు మాత్రమేకాకుండా మొత్తం సమాజం శ్రేయస్సుకు హానికరం. పిల్లలపై నేరాలు ఆందోళనకు ప్రధాన కారణం. భారతదేశంలో సమర్థవంతమైన వ్యవస్థలు అవసరం. బాల నేరాలను అరికట్టడానికి ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రచారకార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ సభ్యులతోపాటు పోలీసు వ్యవస్థ ఈతరహానేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మేధావులు, ప్రజాతంత్ర వాదులు నేరం జరిగినప్పుడు స్పందించడం కాకుండా బాలల వికాసానికి అవసరమైన విజ్ఞాన, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలి. బాలల భవితను కాపాడుకోవడంలోనే సమాజ భవిష్యత్ ఉంది. తమ పిల్లలభవిష్యత్‌పై చింతలేకుండా ఉండేందుకు ఎన్‌పిఎస్ వాత్సల్య పేరుతో సరికొత్త పథకం ప్రకటించింది. మైనర్ల కోసం జాతీయ పెన్షన్‌పథకాన్ని ప్రకటించింది. మైనర్ పిల్లలు పెద్దవారైన తరువాత అంటే 18 సంవత్సరాలు వచ్చిన తర్వాత ఈ ప్లాన్ సాధారణ ఎన్‌పిఎస్‌కి మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పెన్షన్ ప్లాన్‌ను ముందుగానే తీసుకోవచ్చు. పిల్లల సంక్షేమం, ఆర్థిక భద్రత గణనీయమైన అభివృద్ధి సాధిస్తుంది అని ప్రకటించారు. ఈ పథకం పిల్లల భవిష్యత్తు శ్రేయస్సుపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇదేదో గొప్ప పరిష్కారం అన్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఖర్చు ఇందులో ఏముంది. ప్రజల కొనుగోలు శక్తి లేనప్పుడు భవిష్యత్ పెన్షన్ కోసం ఇప్పటి నుంచి పొదుపు చేసుకోగలిగే వారు ఎంతమంది ఉన్నారు. విద్య, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ వంటి వివిధ రంగాలలో పిల్లలకు పథకాల వారీగా కేటాయింపులు పెంచకపోతే బాలలో కూడా అసమానతలు పెరుగుతాయి. ఇది ఆర్థికంగా వెనుకబడిన వారు మరింత వెనుకబడడానికి దోహదం చేస్తుంది. పిల్లలు దేశ పెట్టుబడి. నాణ్యమైన మానవ వనరులు దేశ అభివృద్ధికి దోహదపడతాయి. అవసరం కూడా. ఈబడ్జెట్ 2024-25 బాలల జీవితాలను మెరుగుపరచడానికి, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి అనుగుణంగా లేదు. ●

# ప్రజావాక్కు



## మొక్కలు నాటాలి

**వనమహోత్సవం** కార్యక్రమంలో ప్రజలుపౌరులు స్వచ్ఛందంగా మొక్కలునాటాలి. వర్షాలు సరైన సమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని, దీనికోసం మొక్కల పెంపకం చాలా కీలకమని కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలాకీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని చెట్ల గొప్పతనంపై విద్యార్థులకు ప్రజలను పౌరులు చైతన్యం చేయాలి. వారిని వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, ప్రతిపౌరుడు తమ బాధ్యతగా పచ్చదనాన్ని పెంచాలని భవిష్యత్తు తరాలకుమంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యతని, దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

-సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కరీంనగర్

## సెలవురోజుల్లో సమావేశాలు వద్దు

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఎస్.సి.ఈ.ఆర్.టి 2024-25 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ని విడుదల చేసి ఉంది. ఆ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు నెలలో 16,17తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించామని సూచించి ఉన్నారు. కానీ ఆగస్టు 16వ తేదీ హిందూ మహిళలకు అత్యంత ప్రాధాన్యమైన వరలక్ష్మీ వ్రతం కావున చాలా మంది మహిళా ఉపాధ్యాయునిలను దృష్టిలో ఉంచుకొని 16వ తేదీన ఆప్షన్ హాలిడేగా ప్రకటించడం జరిగింది. కావునసాధారణంగా ఎక్కువమంది ఉపాధ్యాయులు ఆరోజు ఐచ్ఛిక సెలవు దినం ఉపయోగించుకుంటారు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## కేంద్రమే పరిష్కరించాలి

**రెండు** తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులుపరిష్కారం కాని విభజన సమస్యలపై దృష్టిసారించడం అభినందనీయం. అయితే ఇందులో భావోద్వేగాలు, రాజకీయాలు ముడిపడి ఉండటంతో సమస్య పరిష్కారం అంత సులభం కాదు. అసలు మెజారిటీ ప్రజలు విభజనను కోరుకోలేదు. విభజన అంతా అశాస్త్రీయంగా గందరగోళంగా చేశారు. ఇప్పుడు ఇరువురు ముఖ్యమంత్రులు పెద్ద మనసుతో ఒక అడుగు తగ్గిముందుకు వచ్చినా ప్రజలను రెచ్చగొట్టడానికి పనికిమాలిన, పనిలేని రాజకీయ నాయకులకు రెండు రాష్ట్రాల్లోనూ కొదవ లేదు. ఇంకా చెప్పాలంటే ఈ సమస్యలపై దృష్టి పెట్టడం కొరివితో తల గోక్కోవడమే.

-జి. రామకృష్ణ, ఏలూరు జిల్లా

## కోటాలో వాటాపై స్పష్టం చేసిన సుప్రీం

**దళితులకు,** ఆదివాసీలకు అందుతున్న రిజర్వేషన్లపైసుప్రీం కీలకమైన తీర్పువెలువరించింది. దశాబ్దాలుగావివాదాస్పదంగా ఉన్న వర్గీకరణ విషయమై ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వెలువరించిన తీర్పుఎంతో ప్రాధాన్యతకలది. విద్యా, ఉద్యోగాల్లో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొందుతున్న దళితులు, ఆదివాసీల్లో అన్ని ఉపకులాలకు సమానమైన మేలు కలగడం లేదు. కావున ఆయా వర్గాలని గ్రూపులుగా విభజించి ఫలాల్ని పంచాలని, అలా విభజించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందన్నది సుప్రీం తీర్పు. ఈ భావన గత తీర్పులకు భిన్నమైనది. గతంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం, దళితులైనా, ఆదివాసులైనా రాజ్యం దృష్టిలో ఒకే గ్రూపు అని, అలా విభజించే అధికారం ఎవరికీ లేదని చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో అలా జరిగిన వర్గీకరణ చెల్లుబాటు కాదంది.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## ప్లాస్టిక్‌పై నిషేధం అమలయ్యేదెప్పుడు?

**వాతావరణానికి,** పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని మాటలతో చెప్పడం సాధ్యంకాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్ చేస్తోంది అని ఐక్యరాజ్యసమితి రెండు దశాబ్దాలక్రితమే మానవాళిని హెచ్చరించింది. అయినా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రపంచ దేశాలు చేపడుతున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గతవారం ప్లాస్టిక్ వినియోగంపైజరిగిన అంతర్జాతీయసదస్సులో ఎలాంటి కార్యాచరణ పథకంపై ఉమ్మడి కార్యాచరణ కుదరలేదు. 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజుల పాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, కనీసం ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి

**ఎపి మోడల్** స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకంలో చేర్చాలి. హెల్త్‌కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్యసేవలు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియను పూర్తి చేసి అమలు చేయాలి. ఎపిజిఎల్ఐ గ్రూపు ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తి చేయాలి.

-బి.సురేష్, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 2029లో కూడా అధికారం ఎన్డీయేదే

## మళ్లీ మోడీయే ప్రధాని

### చండీఘుడ్‌లో హోంమంత్రి అమిత్‌షా



**చండీఘుడ్,ఆగస్టు 4:** విపక్షాలు ఎంతచేసినా కూడా 2029లో మళ్లీ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని మళ్లీ నరేంద్రమోడీయే ప్రధాని అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. గడచిన మూడు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుచుకున్న స్థానాలకంటే బిజెపికి ఈ ఎన్నికల్లో అధిక స్థానాలు లభించాయనే విషయం వారికి తెలియదని ఎద్దేవాచేసారు. అస్థిరతను కోరుకుంటున్న ఈ నాయకులు పదేపదే ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని ప్రచారంచేస్తున్నారని, తమ ప్రభుత్వం ఐదేళ్ల పదవీకాలం పూర్తిచేయడంతోపాటు రానున్న ఎన్నికల్లోను విజయం సాధించి తుపరి ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరుతుందని పేర్కొన్నారు. చండీఘుడ్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అమిత్‌షా ప్రసంగిస్తూ మళ్లీ ఎన్డీయేదే అధికారం అని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. 24 గంటల మంచి నీటిసరఫరా ప్రాజెక్టును కేంద్ర హోంమంత్రి ప్రారంభించిన అనంతరం సభలో మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమి మరోసారి విపక్షంలో కూర్చునేందుకు సిద్ధపడాలని అన్నారు. విపక్ష పాత్రపోషించడం ఎలా అనేది వారు నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. విపక్షం ఏం చేసినా అధికారంలోకి రావడం ఆచరణ సాధ్యం కాదని,కానీ విపక్షాలు కలలు కనడం సహజమని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పదలుచుకున్నా బిజెపి కేడర్ ఎన్డీయే కేడర్ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో కొంత విజయంతోనే ఎన్నికల్లో గెలిచినట్లు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోను బిజెపినే అత్యధిక సీట్లు దక్కించుకుందన్నారు. కొన్ని సీట్ల విజయంతోనే మేం ఎన్నికల్లో విజయంసాధిం చేసామని విపక్షాలు భావిస్తున్నాయని ఎద్దేవా చేసారు. గడచిన మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బిజెపికి ఎక్కువ సీట్లు వచ్చినట్లు బహుశా వారికి తెలియదని అమిత్‌షా ఎద్దేవా చేసారు.

# 370కి పెరిగిన వయనాడు మృతులు

## ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతు




**వాయనాడు, ఆగస్టు 4:** కొండచరియలు విరిగిపడి విషాదం చోటుచేసుకున్న వాయనాడులో ఆరోరోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరింతమంది సహాయక సిబ్బంది భారీ యంత్రసామగ్రితో ఆప్రాంతంలో సహాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇప్పటివరకూ మృతుల సంఖ్య 370కి పెరిగింది. చాలియార్‌నదిలో ఇప్పటికీ గాలింపు చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మాలాప్పురం, కోజికోడ్ జిల్లాల్లోనే ఎక్కువ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. నీలాంబూర్ ప్రాంతం నుంచిఎక్కువ మృతదేహాలను రికవరీ చేసారు. విషాదం జరిగిన ప్రాంతంలో పర్యాటక మంత్రి పిఎ మహ్మద్ రియాస్ అక్కడే ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతయిందని చెప్పారు. అధునాతన రాడార్లు, డ్రోన్లు, భారీ యంత్రాలతో రక్షణ చర్యలు చేపట్టారు. చాలియార్ నది 40 కిలోమీటర్ల వరకూ గాలింపు జరుగుతోందని, ఈ నది వాయనాడు, మాలాప్పురం, కోజికోడ్ జిల్లాలమీదుగా వెళుతున్నందున ఎక్కువ మృతదేహాలు ఆప్రాంతంనుంచే వస్తున్నట్లుచెప్పారు. ఇప్పటికీ నేవీ, పోలీస్, ఫైర్; ఎయిర్‌ఫోర్స్ రక్షణ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ నదినుంచే 13 మృతదేహాల విడిభాగాలనుకూడా స్వాధీ.నం చేసుకున్నారు. దీనితో ఒక్క చాలియార్ నదిలోనే 73 మృతదేహాలు, 132 శరీరభాగాలు లభించినట్లయింది. ఒక్క చాలియార్‌నదిలోనే 215 వరకూ మృతదేహాలు ఉన్నాయని మంత్రి రియాస్ తెలిపారు. వీరిలో 98 మంది పురుషులు, 87మంది మహిళలు, ముగ్గురు బాలురు, నలుగురు బాలికలు ఉన్నారు. గాలింపు చర్యల్లో నైపుణ్యం ఉన్న ప్రైవేటు ఏజెన్సీల బృందాలను కూడా నియమించారు. కొండచరియలు ప్రాంతంలో వీరుసైతం గాలింపు చర్యలుచేపట్టారు. ముండక్కై, చూరల్‌మలా ప్రాంతాల్లోనే కొండ చరియలు ఎక్కువ విరిగిపడ్డాయి. వీటిని ఆరు జోన్లుగా విభజించి బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని విభాగాలను అభినందించారు. ధైర్యసాహసాలతో ప్రజలను తరలిస్తున్న బృందాలను ఆయన ప్రత్యేకించి అభినందించారు. కేరళలోనే సంభవించిన అతిపెద్ద ఉపద్రవమని ముఖ్యమంత్రి అన్నారు. చూరల్‌మల, ముండక్కై ప్రజలు ఇప్పటికీ సర్వం కోల్పోయిన స్థితిలో ఉన్నారని, ప్రకృతి వైపరీత్యంతో ప్రజలకు అపారనష్టం వాటిల్లిం దన్నారు. కాగా ఈ ఉపద్రవంలో కలతింగల్ నౌషిబా కుటుంబానికి చెందిన 11 మంది కూడా ఈ కొండ చరియలు విరిగిపడిన ఘటనలో చనిపోయారు. వీరిలో తండ్రి, తల్లి, అన్నయ్య, ఇద్దరుకోడల్లు, ఆరుగురు మేనల్లుళ్లు, మేనకోడళ్లు ఉన్నారు. వీరంతా ముండక్కైలోని పాత ఇంట్లోనే ఉంటున్నారు.

దీనితోపాటు నౌషిబా భర్త కుటుంబానికి చెందిన ఐదుగురు కూడా కొండచరియలు విరిగిపడి మృతిచెందారు. వీరిలో అత్త, ఇద్దరు కోడళ్లు వారిద్దరు పిల్లలు ఉన్నట్లు అంచనా. శిథిలాల నుంచి కొత్తశరీరం తీసినపుడల్లా సిబ్బంది కళ్లల్లో భయం కనిపిస్తోంది. కాళ్లు, చేతులు, ఉబ్బిపోయినా ముఖాన్ని బట్టి గుర్తించాల్సి వస్తోందని బాధితుల కుటుంబాలు వాపోతున్నాయి. చేతికున్న మెహిందీ చూసిన ఒక మహిళ తన మేనకోడలుగా భావించి పొరబడింది.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు

## 35 మంది మృతి, 100 మందికిపైగా గాయాలు




**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఘర్షణల కారణంగడా 35 మంది చనిపోయారు. అధికార అవామీ లీగ్‌కు చెందిన మద్దతుదారులు, నిరసనకారులమధ్య ఎక్కువ ఘర్షణలు చోటు చేసుకోవడంతో తాజాగా 35 మంది చనిపోయారు. దీనితో భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌లో ఉంటున్న భారతీయులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. సిల్‌హెట్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషన్‌కు అందుబాటులో ఉండాలని అలాగే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు మళ్లీ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా రిజర్వేషన్ డిమాండ్లపైనే ఈనిరసనకారులుమళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. కొన్నిరోజుల క్రితమే సుమారు 200మంది వరకూ ఈ హింసలో చని పోయారు. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్నాయి. బంగ్లాదేశ్ విముక్తికి జరిగిన యుద్ధంలో పాల్గొన్న వీరుల కుటుంబీకులకు 30శాతం రిజర్వేషన్ కోటాను నిర్ణయించడంపై తీవ్రనిరసన వ్యక్తం అవుతోంది. 1971లో బంగ్లాదేశ్ విమోచనోద్యమానికి యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. కొద్దిరోజుల పాటు సద్దుమణిగిన అల్లర్లు, నిరసనలు మళ్లీ చెలరేగాయి. షేక్ హసీనా రాజీనామాకు అధికారఅవామిలీగ్ ససేమిరా అంగీకరించలేదు. ఛాత్రా లీగ్, జుబో లీగ్ కార్యకర్తలనుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయింది. బంగ్లాదేశ్ హోంశాఖ దేశవ్యాప్తంగా ఆదివారం సాయంత్రంనుంచి నిరవధిక కర్ఫ్యూ విధించాలని నిర్ణయించింది. దేశంలో విద్రోహక చర్యలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేదిలేదని, నిరసనకారులు విద్యార్థులు కాదని, ఉగ్రవాదులని ప్రజలు వారిని కఠినంగా అణిచివేయాలని పిలుపునిచ్చింది. ప్రధాని షేక్ హసీనా ఇందుకోసం భద్రతా వ్యవహారాల కమిటీతో సమావేశం అయ్యారు. అంతేకాకుండా నిరసనకారులను కఠినంగా అణిచివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, పోలీస్ ఇతర దర్యాపు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రంగ్‌పూర్‌లో నలుగురు ఆవామి లీగ్ మద్దతుదారులు చనిపోగా వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మరో ఇద్దరు బోగ్రా, మాగురా ప్రాంతాల్లో చనిపోయారు. వీరిలో ఛాత్రాదళ్ నేత కూడా ఉన్నారని స్థానిక మీడియా వెల్లడించింది. యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్స్ మూవ్‌మెంట్‌గా బయలుదేరిన ఉద్యమంలో హసీనా రాజీనామా చేయాలంటూ నినాదాలు పెరిగాయి. ఇటీవలి హింసలో చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం జరగాలని, కోటా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బంగబంధు షేక్ ముజీబ్ మెడికల్ యూనివర్సిటీలో అనేక వాహనాలను గుర్తుతెలీని దుండగులు ధ్వంసంచేసారు. కర్రలు చేతపట్టుకుని కార్లు, అంబులెన్సులు, మోటారుసైకిళ్లు, బస్సులను ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. హసీనా నిరసనకారులు చర్చలకు రావాలని ఇచ్చిన పిలుపునుకూడా నిరసనకారులు వ్యతిరేకించారు. వారు మాత్రం ప్రభుత్వం వెంటనే రాజీనామాతో దిగిపోవాలనే డిమాండ్ చేస్తున్నారు.



# మందిరం పక్కనే కూలిన గోడ

## పలువురు చిన్నారులు సహా తొమ్మిది మంది మృతి

**భోపాల్, ఆగస్టు 4:** రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో ఒక గోడ కూలిపోయిన సంఘటనలో తొమ్మిది మంది చిన్నారులు మృతిచెందగా మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. షాపూర్‌లోని హర్‌దౌల్ బాబా మందిరం వద్ద ఈసంఘటన చోటు చేసుకుంది. గాయాలపాలయిన చిన్నారులను సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రిలో చేర్చారు. మందిరంలో జరిగే ఒక ఆధ్యాత్మిక కార్య క్రమం కోసం శివలింగాలు తయారు చేస్తున్నారని ఈ తరుణంలోనే పక్కనే ఉన్న ఇంటి గోడ వారిపై కూలిపడిందని స్థానికులు తెలిపారు. 50ఏళ్ల కాలంనాటి పాత ఇల్లు కావడంతో భారీ వర్షాలకు ఈ ఇంటిగోడ కూలిపడిందని అధికారులు చెపుతున్నారు. పోలీసులు స్థానికులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొని బాధితులను బయటికి తెచ్చారు. అలాగే ఒక ఎర్త్ మూవర్‌ను కూడా తీసుకువచ్చి శిథిలాలను పెకలిస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా స్పాట్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ పిల్లలందరూ 10 నుంచి 15 ఏళ్లలోపువారేనని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సంఘటన తనను ఎంతో బాధించిందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షలు చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా చిన్నారులు మృతి చెందడంపై తీవ్ర కలవరం వ్యక్తం చేసారు. ఈ సంఘటనతనను కలిచివేసిందని, బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రేవాజిల్లాలో ఒక గోడకూలి నలుగురు చిన్నారులు చనిపోయిన సంఘటన మరుసటి రోజే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఒక స్కూలు నుంచి తిరిగి ఇళ్లకు వస్తుండగా గోడకూలి ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇంటియజమానిని పోలీసులు అరెస్టు చేసారు. భారీ వర్షాల కారణంగా గోడలు కూలిపోతున్న సంఘటనలు మధ్యప్రదేశ్‌లో ఎక్కువ నమోదవుతున్నాయి. వర్షాలకు సంబంధించిన సంఘటనల్లో 200 మంది చనిపోయారు. సుమారు 206ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 2403 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.



# డబుల్‌డెక్కర్ బస్సును ఢీకొన్న కారు

## ఏడుగురు మృతి, 46 మందికి గాయాలు

**లక్నో,ఆగస్టు 4:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగినరోడ్డు ప్రమాదంలో ఏడుగురుచనిపోయారు.మరో 46మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా ప్రయాణిస్తున్న డబుల్‌డెక్కర్ బస్సు కారును ఢీకొనడంతో ఈప్రమాదంజరిగిందని అంచనా. ప్రమాదానికి ముందు కారుడ్రైవరు నిద్రావస్తలో ఉండి స్టీరింగ్ అదుపు తప్పడంతోనే అటుగా వెళుతున్న డబుల్ డెక్కర్ బస్సును ఢీకొట్టిందని చెపుతున్నారు. మృతిచెందిన వారిని ప్రద్యుమన్, మను,అతని తల్లి చందా వీరంతా కన్నౌజ్ ప్రాంతానికి చెందినవారేనని చెపుతున్నారు. బస్సు ప్రయాణీకుల్లో లఖింపూర్‌ఖేరికి చెందిన ప్రకాష్, అమేథికి చెందిన రాజుషా, మరో ఇద్దరు వ్యక్తులుచనిపోయినట్లు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు రాయ్‌బరేలినుంచి ఢిల్లీకి వెళుతోంది. ఈక్రమంలోనే రాత్రి 12.30 గంటలప్రాంతంలో ఒక కారును ఢీకొట్టిందని బస్సులో 60 మందికిపైగా ప్రయాణీకులుంటే వారిలోనలుగురుచనిపోయారని 25 మందికి గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. వీరందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. కారులో ఉన్న ముగ్గురుచనిపోయినట్లు తేలింది. మొత్తంగా ఏడుగురు మృతిచెందినట్లు ఎస్ఎస్‌పి ఇట్వావా సంజయ్‌కుమార్ వర్మ తెలిపారు. మొత్తంగా గాయపడినవారు 46 మందివరకూ ఉన్నారు. వీరందరిని యుపి మెడికల్ యూనివర్సిటీకి తరలించారు. ఇట్వావా సీనియర్‌ఎస్ఎస్‌పి, అదనపు జిల్లామేజిస్ట్రేట్ అభినవ్ రంజన్ శ్రీవాస్తవ ఇతర పోలీసు అధికారులు ఆప్రాంతానికి హుటాహుటిన చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షించారు.

# సెల్ఫీ తీసుకుంటూ వంద అడుగుల లోయలో పడిన మహిళ




**పూణె, ఆగస్టు 4:** సెల్ఫీ తీసుకుంటూ లోయలోకి జారిపడిన 29 ఏళ్ల యువతి ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఈసంఘటన చోటుచేసుకుంది. పూణె నుంచి సతారా జిల్లాలోని బోర్నేఘాట్‌ప్రాంతానికి ఈ మహిళ వచ్చింది. ఆమెతోపాటు కొందరు స్నేహితులు కూడా వచ్చారు. తోషేఘార్ జలపాతం వద్ద ఆమె సెల్ఫీతీసుకుంటూ వంద అడుగులలోయలోకి పడిపోయింది. అయితే హోంగార్డు, కొందరు పర్వతారోహకుల సాయంతో ఆమె సురక్షితంగా పైకి చేరుకోగలిగింది. సోషల్‌మీడియాలో ఆమెను సురక్షితంగాపైకి తీసుకువస్తున్న ఉదంతం మొత్తం వైరల్ అయింది. వెంటనే ఆమహిళనను ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కొన్నిరోజులక్రితమే 26 ఏళ్ల ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ ఒకరు మహారాష్ట్రలోని రాయ్‌గడ్‌వద్ద కుంభే జలపాతం వద్ద రీల్స్‌చేస్తూ అందులో పడి చనిపోయిన సంగతి తెలిసిందే. ఆన్వి కాందర్ తన ఏడుగురు స్నేహితులతో కలిసి గతనెల 16వ తేదీ టూరిస్టు ట్రిప్‌గా వచ్చాడు. ఆన్వి విడియో చేస్తుండగానే 100 అడుగుల కిందకు లోయలోకి పడిపోయాడు. ఈసంఘటనలతో స్థానిక అధికారులు ఎవ్వరూ కూడా విడియోలు, సెల్ఫీలు తీయకూడదని ఆంక్షలు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు. కేవలం ప్రకృతి అందాలు చూసేం దుకు అయితే అపాయం లేదని, ఇన్‌స్టా రీల్స్, సెల్ఫీల పేరుతో దుస్సాహసాలు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు.

# తీహార్‌జైలు నుంచే గ్యాంగ్‌స్టర్ ఫొటోలు అప్‌లోడ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** తీహార్ జైలులో ఉంటున్న పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ నవీన్ బాలి తన మొబైల్‌ఫోన్ ద్వారా జైలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాడు. తన ఇన్‌స్టా ఖాతా నుంచి పలుమార్లు జైలుకు సంబంధించిన ఫోటోలను ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసాడు. ఈ విషం తెలుపుతూ హర్యానా ఇంటెలిజెన్స్ విభాగం తీహార్‌జైలు డైరెక్టర్ జనరల్‌కు, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖలు పంపింది. దాంతో ఈ ఘటనపై విచారణ జరపాలని స్పెషల్‌సెల్ పోలీసులకు, క్రైమ్‌బ్రాంచ్ పోలీసులకు కమిషనర్ ఆదేశాలు జారీచేసారు. జైలులో ఉన్న నవీన్ బాలిపై హత్య, దోపిడి, హత్యాయత్నం తదితర కేసులున్నాయి. అతడు నీరజ్ బవానా గ్యాంగ్‌లో ముఖ్యమైన సభ్యుడు. చాలా ఉదంతాల్లో నీరజ్‌కు ఆతడు సహచరుడిగా కొనసాగాడు. 2021 రోహిణి కోర్టులో జితేంద్ర గోగిని హత్యచేసిన కేసులో కూడా నవీన్ బాలి నిందితుడిగా ఉన్నాడు. హర్యానా పోలీసులు ఈమధ్య నేరస్తుల సోషల్‌మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నారు. ఈ సమయంలో నవీన్‌బాలి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జైలు చిత్రాలను పోస్టు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి హర్యానా ఇంటెలిజెన్స్ శాఖ అదనపు డైరెక్టర్ అశోక్ మిట్టల్ తీహార్ జైలు డైరెక్టర్ జనరల్ సతీష్ గోల్చా ఢిల్లీ కమిషనర్‌కు లేఖ రాసారు. మే,జూన్‌లో మూడు సార్లు ఫోటోలు అప్‌లోడ్‌చేసినట్లు లేఖలో వివరించారు. చివరి సారిగా జులై 8న బాలి ఇన్‌స్టాలో జైలు ఫోటోను అప్‌లోడ్‌చేసాడు. ఢిల్లీ ఎన్సీఆర్‌లోని చాలా మంది నేరస్థులు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో ఫోటోలు అప్‌లోడ్ చేస్తున్నారు. వాటిని జైలు నుంచి కాకుండా బయట ఉన్న వారి అనుచరులు పోస్టుచేస్తారు. కోర్టులో హాజరుపరిచే సమయంలో వారి విడియోలను తీసి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెడుతున్నారు. కానీ నవీన్ బాలి పెడుతున్న ఫోటోలు జైలు లోపలి నుంచే అప్‌లోడ్ అవుతుండటం గమనార్హం.

# భార్యను హత్యచేసి భర్త ఆత్మహత్య



**ముంబయి,ఆగస్టు 4:** ఒక వ్యక్తి తన ఇంట్లో భార్య గొంతునొక్కి హత్యచేసి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతకుముందు వేరే ప్రాంతంలో పనిచేస్తున్న కుమారుడి కోసం విమాన టికెట్లు కూడా బుక్ చేసాడు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈ సంఘటన జరిగింది. గోరేగావ్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ ముందున్న రోడ్డుపై 58 ఏళ్ల వ్యక్తి శవమయి కనిపించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రికి తరలించగా ఆతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడు కిషోర్ పెడ్నేకర్‌గా పోలీసులు గుర్తించారు. జిమ్ సామగ్రి సేల్స్ మాన్‌గా పనిచేస్తున్నట్లు తేలింది. ఆతడి మరణంగురించి భార్యకు చెప్పేందుకు పలుమార్లు ఆమెకు ఫోన్ చేసారు. ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఆ ఫ్లాట్‌కు పోలీసులు చేరుకున్నారు. లోపలినుంచి డోర్ లాక్ చేసి ఉన్నట్లు గ్రహించారు. మృతుడి మెడలో లాకెట్‌గా ఇంటి తాళం చెవి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు తలుపులు తెరిచి చూస్తే థెరపిస్టు అయిన కిశోర్ భార్య 57ఏళ్ల రాజశ్రీ మృతదేహాన్ని చూసి షాక్ అయ్యారు. మనస్థాపంలో ఉన్న భర్త కిషోర్ తన భార్య గొంతునొక్కి చంపి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి ముందు ఢిల్లీలో పనిచేస్తున్న కొడుకు కోసం ఢిల్లీనుంచి ముంబైకి విమాన టికెట్‌ను బుక్ చేసాడని అతడి బ్యాంకు ఖాతాల వివరాలను వాట్సాప్‌ద్వారా దగ్గరి బంధువుకు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైలుకు పంపిన మోడీ!




కేజ్రీవాల్‌కు రానున్న హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారని, బీజేపీకి ఒక్కఓటు కూడా వేయరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

**న్యూఢిల్లీ, ఆగస్టు 4 :** ఢిల్లీలో ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి మెరుగు =పరిచి, మొహల్లా క్లినిక్‌లను ఏర్పాటు చేసి ఉచితన విద్యుత్‌ను అందించిన ఘనత ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దేనని ఆయన భార్యసునీతా కేజ్రీవాల్ అన్నారు. హరియాణలోని సోహ్నాలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు. దేశంలో ఈ తరహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేజ్రీవాల్ ఒక్కరే చేయగలిగారని ప్రధాని మోడీ ఇలాంటి అభివృద్ధి పనులుచేపట్టలేదని ఆమె పేర్కొన్నారు. అరవింద్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసేందుకు ప్రధాని మోడీ కుట్రపూరితంగా తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టించారి ఆరోపించారు. హరియాణ బిడ్డ కేజ్రీవాల్ ఎన్నటికీ ప్రధాని మోడీ ముందు తలవంచబోరని ఆమె స్పష్టం చేశారు. 2014లో నరేంద్రమోడీ ప్రధాని అయిన సమయంలో గుజరాత్ ప్రజలు ఆయనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఇక దేశంలోనే హరియాణకు గర్వకారణంగా నిలిపిన

# జాతీయ విపత్తుగా వయనాడుకు గుర్తింపు!

## కేంద్ర మంత్రి సురేష్‌గోపి



**వయనాడ్, ఆగస్టు 4 :** వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్ వస్తుండటంతో ఈ విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందని కేంద్ర మంత్రి సురేష్ గోపి అన్నారు. కేరళలోని వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనను జాతీయ విపత్తుగా పరిగణించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వస్తుండటంతో నిబంధన ప్రకారం ఈ ఘటనను జాతీయ విపత్తుగా గుర్తించడం సాధ్యపడుంతో లేదో కేంద్రం పరిశీలించనుంది. అని కేంద్ర మంత్రి సురేష్ గోపీ తెలిపారు. కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాల్లో కొనసాగుతునన సహాయకచర్యలను ఆయన పరిశీలించారు. కొండ చరియల విరిగి పడడంతో ముండక్కై, చూరాల్‌మల్ ప్రాంతాల్లో వందలాది ఇళ్లు తుడిచి పెట్టుకుపోయాయి. దీంతో వయనాడ్‌వచ్చిన కేంద్ర మంత్రి రెస్క్యూ సిబ్బందితో సంభాషించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విపత్తు సంభవించిన ప్రాంతాలను సందర్శించిన ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతానని, రాష్ట్ర ప్రభుత్వం విపత్తుపరిణామాల్ని వివరిస్తూ కేంద్రానికి సమాచారం తెలియజేయాలన్నారు. తద్వారా కేంద్రం నుంచి వీలైనంత సాయం లభిస్తుందని తెలిపారు. ఈ ఘటన జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న డిమాండ్ కేంద్ర ప్రభుత్వ పరిశీలించనుందన్నారు. విపుత్తు నుంచి ప్రాణాలతో బయటపడిన వారికి పునరావాస కల్పించడంతోపాటు వారిక కౌన్సిలింగ్ అందించాలని గోపీ అన్నారు. ప్రస్తుతం సహాయాక చర్యలను వేగవంతం చేశారు. జిల్లా యంత్రాంగం విడుదల గణాంకాల ప్రకారం ఇప్పటికి 200కు పైగా మృతదేహాలను వెలికితీశారు. సహాయాక చర్యలు కొనసాగుతున్నాయి. ఇంకా కొందరి ఆచూకి తెలియరాలేదు.

# ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన మాజీ ప్రధాని




**న్యూఢిల్లీ, ఆగస్టు :** జనతాదళ్ పార్టీ అధినేత, మాజీ ప్రధాని దేవగౌడ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. మాజీ ప్రధాని తమతో ప్రయాణించడం ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవగౌడ అధికారులతో ముచ్చటిస్తూ మెట్రో సేవల గురించి తెలుసు కున్నారు. కాగా ఢిల్లీలో ప్రధాని మోడీ ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని దేవ గౌడ సందర్శించారు. దీనికి సంబంధించిన విష యాలు సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'ఢిల్లీలోని ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని సందర్శించారు. ఇది ఒక అపూ ర్వమైన అనుభవం మన ప్రధానులు దేశ అభివృద్ధికి అం దించిన సహకారాన్ని, వారి భిన్న నేపథ్యాలను తెలియజేస్తూ ఈ మ్యూజియం ఏర్పాటు చేయ డం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలోని మారుమూల గ్రామం లోని పేద రైతు కుటుంబాలనికి చెందినతాను దేశ ప్రధాని కావడానికి ఈ మ్యూజియంలో చోటు దక్కించుకోవడానికి ప్రజలే అండగా నిలిచారని తెలిపారు.

# 'మీ సేవలకు బిగ్‌సెల్యూట్' ఆర్మీకి బాలుడు లేఖ



**తిరువనంతపురం, ఆగస్టు 4:** వయనాడ్‌లో వందలాది ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ఆర్మీ అధికారులకు ఓ బాలుడు లేఖ రాశాడు. ఈ లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కేరళలోని వయనాయడ్‌లో ప్రకృతి సృష్టించిన పెను విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. వెంటనే సహాయక చర్యల్లోకి దిగిన భారత ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, అటవీశాఖ బృందాలు మట్టి దిబ్బల్లో, కొండ చరియల్లో చిక్కుకుపోయిన వారిని తమ ప్రాణాలు తెగించి కాపాడుతున్నారు.వీరికి దేశంపై ఉన్న ప్రేమ, పనిలో నిబద్ధతను చూసి ఓ చిన్నారి లేఖ రాశాడు. ఈ లేఖకు ఆర్మీ కూడా స్పందించడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వయనాడ్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థి ఆర్మీకి లేఖ రాస్తూ, 'ప్రియమైన ఇండియన్ ఆర్మీ.. నా జన్మస్థలం వయనాడ్‌లో ప్రకృతి విలయం విధ్వంసం సృష్టించింది. శిథిలాల కింద చిక్కుకున్న ఎంతో మంది ప్రజలను మీరు ప్రాణాలకు తెగించి కాపాడటం చూశాను. ఆహారం లేక పోయినా బిస్కెట్లు తింటూ సరిపెట్టుకుంటున్నారు. బాధితులు కాపడదానికి వంతెనలు నిర్మిస్తున్నారు. ప్రజల కోసం మీరు శ్రమిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా వుంది. నేను కూడా ఏదో ఒక రోజు సైన్యంలో చేరి మీలాగా దేశాన్ని రక్షిస్తాను' అని రాసుకొచ్చాడు.



## నేరస్తులకు కోర్టుల్లో శిక్షలు పడేలా చేయడంలో

# రాష్ట్ర పోలీసుల కృషి అమోఘం

### డిజిపి జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో జరిగే నేరాలకు సంబంధించి నేరస్తుల అరెస్టు, వారికి కోర్టుల్లో న్యాయసూత్రాలకు అనుగుణంగా కోర్టుల్లో శిక్షలు పడేలా చేయడంలో పోలీసుల కృషి అమోఘమని డిజిపి జితేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల విషయంలో పోలీసులు నేరగాళ్ల పట్టివేత, వారికి శిక్షలు పడేలా చేయడంలో మరింత చొరవ చూపుతున్నారని ఆయన ప్రశం సించారు. ఈ తరహా తీవ్ర మైన నేరాల విషయంలో దర్యాప్తుతో పాటు, నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయ డంలో నిరంతర పర్యవేక్షణ వుండేందుకు పటిష్టమైన వ్యవస్థను అను సరిస్తున్నామని డిజిపి తెలిపారు.

ఈ వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుండడం వల్లే తీవ్రమైన నేరాలలో నేరగాళ్లకు కోర్టులు మరణ శిక్ష మొదలుకుని జీవిత ఖైదు శిక్షలు విధి స్తున్నాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లా నార్సింగిలో ఓ మైనర్ బాలికపై హత్యాచారం కేసులో దోషికి హైకోర్టు మరణ శిక్షను ఖరా రు చేసిందని, ఇదే సమయంలో ఇదే ఏడాది ఇటువంటి నేరాలలో మరో 15 మందికి 20 ఏళ్ల ఖైదు, ఇద్దరికి 25 ఏళ్ల ఖైదు పడ్డాయని ఆయన తెలిపారు.

దర్యాప్తు అ ధికారులు, ప్రాసిక్యూషన్ అధికారుల పర్యవేక్షణ వల్లే ఇది సాధ్యమయ్యిందని డిజిపి తెలిపారు. మహిళలపై జరిగే అఘాయిత్యాల నివారణకు ఏర్పాటైన భరోసా కేంద్ర ం అద్భుత ఫలితాలను ఇస్తోందని, ఈ కేంద్రం అనేక మంది బాధితులకు ఆసరగా నిలుస్తోందని జితేందర్ వెల్లడించారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలలో 95 శాతం కేసుల్లో పరిచయం వున్న వారే నేరగాళ్లుగా వుంటున్నారని, ఈ తరహా కేసుల్లో నేరస్తులను అరెస్టు చేయడం, కోర్టులో శిక్షలు విధించేలా చేయడం చాలా కష్టం తో కూడుకున్నదని ఆయన తెలిపారు. నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయడంపై ఇటీవల అన్ని విభాగాల అధికారులకు పనిలో నాణ్యత గురించి వివరించడం జరిగిందని డిజిపి తెలిపారు.

## బలగం చిత్ర బృందానికి సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్-2024కు సంబంధించి బలగం, దసరా చిత్రాల నిర్మాణ బృందాలకు పురస్కారాలు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలియచేశారు. ఈ మేరకు పురస్కారాలు అందుకున్న అందరికీ ఆదివారం ఒక సందేశంలో సిఎం శుభాకాంక్షలు తెలిపారు. ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో బలగం సినిమాకు అవార్డుల పంట పండింది. కుటుంబ అనుబంధాలను చాటుతూ తెలంగాణ సాంస్కృతీ, సంప్రదాయాల నేపథ్యంలో రూపొందించిన బలగం చిత్రం 69వ ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు (వేణ ఎల్దండి) సహా వివిధ కేటగిరీల్లో పురస్కారాలు అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అలాగే బలగం చిత్ర నిర్మాణ బృందానికి అభినందనలు తెలిపారు. ఉత్తమ నటుడు నాని, ఉత్తమ నటి కీర్తి సురేష్, బెస్ట్‌డెబ్యూ డైరెక్టర్ ఓదెలు శ్రీకాంత్ సహా అనేక కేటగిరీల్లో అవార్డు పొందిన మరో తెలంగాణ నేపథ్య దసరా చిత్రబృందానికి కూడా సీఎం అభినందించారు.

**బిఆర్ఎస్ నేత కెటిఆర్ అభినందనలు**

తెలుగు సినీచరిత్రలో చిన్నసినిమా అయినప్పటికీ ఎవరూ ఊహించని స్థాయిలో బలగం సినిమా భారీ విజయం సాధించింది. తెలంగాణ కుటుంబ నేపథ్యంలో జబర్దస్త్ కమెడీయన్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ఫిలింఫేర్ (సౌత్) అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడి అవార్డులు అందుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నేత కల్వకుంట్ల తారక రామారావు అభినందనలు తెలిపారు.

## అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన రేవంత్‌రెడ్డి బృందానికి కెటిఆర్ ఆల్ ది బెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన రేవంత్‌రెడ్డి బృందానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను ట్యాగ్ చేస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. తెలంగాణకు మరిన్ని విదేశీ పెట్టుబడులు తెచ్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి టీమ్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు వెళ్లింది. ఈ క్రమంలో తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా కెటిఆర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొన్ని మీడియా సంస్థలు ఇచ్చిన సిఎం బృందం షెడ్యూల్‌ను తాను చూశానన్నారు. యేళ్లుగా ఎంతో కష్టపడి తాము పట్టుదలతో సంబంధాలను పెంపొందించామని, ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రముఖ కంపెనీల నుంచి పెట్టుబడుల ఆకర్షిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీల విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నాయంటే ఇందుకు తెలంగాణ పారిశ్రామిక విధానాలు, విజయాలే నిదర్శమని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. తాము టిఎస్-ఐపాస్ వంటి అనేక వినూత్న విధానాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాలతో గణనీయమైన పెట్టుబడులు పెట్టామన్నారు. గత దశాబ్దంలో ఈ ప్రయత్నాల ఫలితంగా రూ.4లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్శించినట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రంగాల్లో 24లక్షలకు పైగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సృష్టించామన్నారు. రాజకీయాలు పక్కన పెడితే, నాకు, బిఆర్ఎస్ పార్టీకి 'తెలంగాణ ఫస్ట్' అనేదే తమ నినాదం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యక్ష పెట్టుబడులు తేవడంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అలాగే బిఆర్ఎస్ నిర్మించిన బలమైన పునాదిని తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని హృదయపూర్వకంగా ఆశిస్తున్నా, జై తెలంగాణ అని కెటిఆర్ పోస్ట్ చేశారు.



మాజీ సిఎం కెసిఆర్‌తో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తదితరులు

## మాజీ సిఎం కెసిఆర్‌తో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భేటీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఎప్పటి కప్పుడు ఎండకడుతూ ఉండాలని సూచించినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మాటల్లో తప్ప చేతల్లో ప్రభుత్వ పనితీరు కనబడటం లేదని, రుణమాఫీ కొంతమంది రైతులకే లబ్ధి చేకూరిందని, వివిధ కారణాలతో వేలాదిమంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఈ కార్యక్ర మంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాగ్ రిపోర్టు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు చెంపదెబ్బ

### బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాగ్ రిపోర్టు కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు చెంపదెబ్బలాంటిందని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ రిపోర్టులో కేంద్రం ఒక్క హెల్త్ సెక్టార్‌లో 2016-22 ఆర్థిక సంవత్సరాలకు తెలంగాణకు ఇచ్చి నిధుల వివరాలు కేంద్రం బంగారు గుడ్లను ఇస్తుందనడానికి నిదర్శనం అన్నారు. బడ్జెట్ సమావేశాలలో ముఖ్యమంత్రి, మంత్రులు వాస్తవాలకు విరుద్ధగా మాట్లాడారన్నారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాలేదని అబద్దాలు చెప్పారన్నారు. ప్రభుత్వంను ఎడమచేతితో చెంప దెబ్బకొట్టినట్లు రిపోర్టు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బంగారు బాతు గుడ్డులాంటిందన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిలు గాడిద గుడ్డు స్తోత్రం పటిస్తున్నారన్నారు. 42 శాతం దెవల్యూషన్ ఫండే కాకుండా అనేక మార్గంలో కేంద్రం డబ్బు ఇస్తుందన్నారు. కేంద్రాన్ని బదనాం చేసేందుకు అప్పుడు కెసిఆర్, ఇప్పుడు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న చెన్నయ్య, సరయ్య, రాంచందర్ తదితరులు

## స్వార్థ రాజకీయాల కోసమే ఎస్సీల వర్గీకరణ

### నేడు కలెక్టరేట్ల ముట్టడి.. 7 నుంచి ఢిల్లీలో ఆందోళనలు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** స్వార్థ రాజకీయాల కోసమే వర్గీకరణ పేరుతో దళిలను విడకొట్టే కుట్రచేశారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి చైర్మన్ సర్వయ్య, కోచైర్మన్లు జి.చెన్నయ్య, చెరుకు రాంచందర్ మాట్లాడుతూ దేశంలో దళితులను విభజించి పాలించాలన్న దమన నీతితోనే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. మాలలను అణగదొక్కాలన్న ధోరణితోనే సిఎం వ్యాఖ్యానించినట్లు తెలుస్తుందన్నారు. ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని 7,8,9,10 తేదీల్లో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# తెలంగాణలో బిజెపికి మంచి భవిష్యత్తు

### బిజెపి సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపికి మంచి భవిష్యత్తు ఉందని ఆ పార్టీ సంస్థాగత కార్యదర్శి బిఎల్ సంతోష్ స్పష్టం చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శులతో ప్రత్యే కంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నేతలకు పలు సలహాలు, సూచనలు చేశారు. భవిష్యత్తులో చేపట్టాలని పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలపై ఆరా తీశారు. పార్టీ బలహీనంగా ఉన్న చోట మరింత కష్టపడి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలపై పోరాటం చేయాలని అన్నారు. ప్రజలకు అండగా ఉండా లని చెప్పారు. త్వరలో జరగనున్న పంచా యతీ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆదేశిం చారు.

కాగా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సహాయకేంద్రాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. రుణమాఫీ కానీ రైతులు పెద్ద ఎత్తున బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి ఫోన్ చేసి సహాయం అందించాలని కోరుతున్నారని ఈ సందర్భంగా నేతలు సంతోష్‌కు వివరించారు. రైతుల కోసం బిజెపి పక్షాన ఉండి పోరాటం చేస్తుందని సంతోష్ స్పష్టం చేశారు. సహాయ కేంద్రంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులకు సమాధానం, వారికి మనోధైర్యం కలిగించేలా ఉండాలని, సమాధానం విజ్ఞతతో రైతులకు సంతృప్తికరంగా ఉండాలన్నారు. రైతులకు రుణమాఫీ అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావాలని, పార్టీ తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులకు విడమరిచి వివరించాలని నేతలకు సూచించారు.




**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో ప్రత్యేక భేటీ**

పార్టీ కార్యలయంలో కార్యకర్తలు, నేతలతో సమావేశం అనంతరం గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో బిఎల్ సంతోష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం పార్టీ పరిస్థితిపై ముఖ్యనేతలతో బిఎల్ సంతోష్‌కుమార్ మాట్లాడారు.

# ఆపన్నులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భరోసా

**నల్లగొండ అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాను న్నాననే ధైర్యమివ్వడమే కాకుండా అండగా నిలుస్తున్నారు. గుండెజబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి, అలాగే తల్లి దండ్రులు చనిపోయి అనాథగా మిగిలిపోయి చదువుకోవడం ఇబ్బందిగా మారిన 10వ తరగతి అమ్మాయికి భరోసా ఇచ్చి అండగా నిలబడ్డారు. నల్గొండలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ప్రతి సారి ఆయన తన క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. శని ఆదివారాలు రెండు రోజుల జిల్లా పర్యటనలో ఉన్న ఆయనకు క్యాంపు కార్యాలయంలో వేలాదిమంది ప్రజలు వారి విజ్ఞప్తులను సమర్పించారు. ఆదివారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా నల్లగొండ జిల్లా దుప్పలపల్లికి చెందిన స్వాతి అనే యువతి తాను గుంజె జబ్బుతో బాధపడుతున్నానని, తనకు సహాయం చేయాలని కోరగా తక్షణమే మంత్రి స్పందించి ఆస్పత్రి ఖర్చులన్ని తానే భరిస్తానని తెలిపారు.

అలాగే 10వ తరగతి చదివే సంతోషి రూపా పైచదువులు సైతం చదువలేనని మంత్రికి మొరపెట్టుకోగా సంతోషి రూప పదవతరగతి చదివేందుకు అయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని, అలాగే ఆమె బాధ్యతలన్నీ తానే చూసుకుంటానని, సంతోష్ రూపను దత్తత తీసుకోవడమే కాకుండా అన్ని ఖర్చులు తానే భరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సంతోషి రూపా, స్వాతి మాట్లాడుతూ నేను పదవ తరగతి చదువుతున్నాను. చదువుకునేందుకు ఇబ్బందిగా ఉండడంతో నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి సమస్యను వివరించగా తన బాధ్యతని చూసు కుంటానని, దత్తత తీసుకుంటానని చెప్పారు. ఇందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు సంతోషి రూప. నాకు గుండె జబ్బు సమస్యను విన్న మంత్రిగారు హాస్పిటల్ ఖర్చు మొత్తం తనే చూసుకుంటానని హామీ ఇచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్‌కు చెందిన సరిత ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో ఉద్యోగ బదలీ కోసం మంత్రిని ఆశ్రయించగా మంత్రి పొన్నంతో మాట్లాడి సరితకు తెలంగాణలో ఏదోఒక ప్రాంతంలో ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి

# ఆదివాసీలకు న్యాయం చేయాలి

### ఆదివాసీ సంఘాల సమావేశంలో మాజీ ఎంపి సోయం బాబూరావు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఎస్టీ జాబితా నుంచి లంబాడాల సామాజిక వర్గాన్ని తొలగించాలని అడవితల్లిపై అధారపడి జీవిస్తున్న ఆదివాసులకు న్యాయం చేయాలని అదివాసీ సంఘాల నాయ కులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశాయి. ఆది వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షుడు గొండు వెంకట రమణ, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి సోయం బాబూరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ఆతీర్పును అనుసరించి ఎస్టీజాబితాలోని తెగలను జనాభా దామాషా ప్రకారం లెక్కించి వర్గీకరించాని కోరారు. ఇతర రాష్ట్రాలలో బిసి, ఎస్సీలుగా ఉన్న సామాజికవర్గం తెలంగాణలో ఎస్టీ జాబితాలో కొనసాగుతూ అత్యంత వెనకబడిన ఆదివాసీలకు సంక్షేమ పథకాలకు దూరం చేస్తుందన్న భావన ప్రతి ఆదివాసీకి ఉందన్నారు. దీనికి దృష్టిలో ఉంచుకుని తెగలవారిగా సమగ్ర గణన నిర్వహించడంతోపాటు వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని దానికి అనుగుణంగా రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ప్రకారం దేశంలోనే అత్యంత వెనకబడిన వర్గాలైన ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలతోనే సాధ్యమవు తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అవగాహన లేని ఆదివాసీలు వాటిని అందు కోవడంలో విఫలమయ్యారని దీనిని దృష్టిలో ఉంచుకుని తమ తెగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సందీప్, లక్ష్మీనారాయణ, గుమ్మడి సుధీర్, జి.శశిప్రియ, రామలింగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి సోయం బాబూరావు

## శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాలు విజయవంతం: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో తెలంగాణ రాష్ట్రం యావత్ దేశం ఆకలిని తీర్చే బోనంలా పాడి పంటలతో వర్ధిల్లాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆషాఢమాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన దశాబ్ది బోనాల ఉత్సవాలను ప్రజలు అమ్మవార్లను గుండెల నిండా దర్శించుకుని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారని పేర్కొన్నారు. ఈనెల రోజుల పాటు హైదరాబాద్ మహానగరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడిందని అభిప్రాయపడ్డారు. బోనాల ఉత్సవాలను విజయవంతంగా చేపట్టడంలో అహరహం శ్రమించిన అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి సురేఖ అభినందనలు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయడం వల్లనే బోనాల ఉత్సవాలు విజయవంతమయ్యాయనీ, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు ప్రశాతంతంగా అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. బోనాల ఉత్సవ కమిటీలతో వరుసగా నిర్వహించిన సమీక్షా సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయనీ, ఇదే స్ఫూర్తితో వచ్చే యేడాది బోనాల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ అధికారులకు పిలుపునిచ్చారు.

## నేడు, రేపు పాలిసెట్ కౌన్సెలింగ్‌లో ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం

### 12న కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్స్ కన్వీనర్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లోని వివిధ డిప్లమా కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన పాలీసెట్-2024 కౌన్సెలింగ్‌లో స్పెషల్ కౌన్సెలింగ్ ముగిసింది. ఇప్పుడు కాలేజీల్లో చేరిన వారికి ఆయా కాలేజీల్లో బ్రాంచ్‌ల్లో మార్పు చేసుకోవడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. నేడు(ఆగస్టు 5), రేపు(ఆగస్టు 6) రెండు రోజులు అవకాశం కల్పించినట్టు పాలీసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6 తేదిల్లో స్లైడింగ్ దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 8న సీట్లను కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు కొత్త బ్రాంచ్‌లో ఈ నెల 8, 9 తేదిల్లో కొత్త బ్రాంచ్‌ల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇక స్పాట్ అడ్మిషన్లకి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు. ఈ నెల 8న స్పాట్ అడ్మిషన్లకి అవకాశం ఉన్న సీట్లను నోటీస్‌బోర్డులో ప్రచురించాల్సి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్లకి ఈ నెల 8 నుంచి 11 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్పాట్ అడ్మిషన్లకి దరఖాస్తు చేసుకుని సీటు పొందిన వారు ఈ నెల 12న సీటు పొందిన కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో చేరాల్సి ఉంటుంది.

## పన్నెండు గంటల్లోనే కటకటాల్లోకి కిడ్నాపర్

### మైనర్ బాలిక భరోసా కేంద్రానికి తరలింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌కు గురైన మైనర్ బాలిక ఆచూకీ లభించింది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు బాలికను సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువచ్చి, అనంతరం భరోసా సెంటర్‌కు తరలించారు. సెంట్రల్ జోన్ డిసిపి ఆకాంక్ష్ యాదవ్ తెలిపిన వివ రాల ప్రకారం.. శనివారం సాయంత్రం బాలిక కిడ్నాప్‌కు గురైనట్లుగా తమకు ఫిర్యాదు అందడంతో, రంగంలోకి దిగిన పోలీసు బృందాలు సీసీ కెమేరాల ఆధారంగా 12 గంటలు తిరక్కుండా బాలిక ఆచూకీ కనుగొన్నారు. గత నెల లోనే ఆపరేషన్ ముస్కాన్ చేపట్టిన నగర పోలీసులు, దాదాపు వెయ్యి మంది పిల్లలను బాలకార్మిక వ్యవస్థ, బెగ్గింగ్ మాఫియా వంటి ప్రమాదకర పరిస్థితుల నుంచి కాపాడడంతో, ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. బాలిక ఆచూకీ కనుగొనే క్రమంలో పోలీసులు నగరం మొత్తం హైఅలెర్ట్ ప్రకటిం చారు. 300 సీసీ టీవీ కెమేరాలు పరిశీలించి కిడ్నాపర్ ఆచూకీ కనుగొని నిందితుడు బీహార్‌కు చెందిన ఎండి బిలాల్‌గా గుర్తించారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీలో లేబర్‌గా పని చేస్తున్న నిందితుడు డబ్బు కోసమే ఈ కిడ్నాప్ చేసినట్లు చెప్పారు. కట్టెలమండి వద్ద ఆడుకుంటున్న చిన్నారికి కొత్త సైకిల్ ఆశ చూపి ఆటోలో ఎక్కించుకున్న నిందితుడు, రంగారెడ్డి జిల్లా కొత్తూర్ వద్ద ఇనుములనర్వ గ్రామంలోని తన నివాసానికి తీసుకువెళ్లి బాలిర తల్లిదండ్రులను బెదరించి డబ్బు గుంజాలని పథకం వేశాడు. అప్పటికే అతడి ఇంటిపై దాడి చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్‌చేసి బాలికను సురక్షితంగా ఆమె తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. గతంలో నిందితుడిపై పలు కిడ్నాప్ కేసులతోపాటు, పోక్సో చట్టం కింద మూడు కేసులు నమోదయినట్లు చెప్పా రు. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నింది తుడిపై బాలిక కుటుంబీకులు దాడికి దిగడంతో, అతికష్టం మీద అతడిని లాకప్‌లోకి తరలించారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సునీల్ కనుగోలు నేతృత్వంలో కాంగ్రెస్ సోషల్ మీడియా ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆధునిక యుగంలో సామాజిక మాధ్య మాలు ప్రజా ఉద్యమాలకు, రాజకీయ ప్రచారాలకు కీలకపాత్ర పోషిస్తుం డటంతో అనేక రాజకీయ పార్టీలు వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్స్ లాంటి వేదికలతో ఓటరును ఆకట్టుకొంటున్నాయి. గోడమీద రాతలు, కరపత్రాలు, పోస్టర్లు పాదయాత్రలు బహిరంగ సభలు, టివి, పత్రికలు రాజకీపార్టీలకు ఒకప్పుడు ప్రచారవారధులుగా వుండేవి. కాలంతోపాటు సాంకేతికత పెరిగింది. నేటి ప్రజలను సామాజిక మాధ్య మాలు శాసిస్తున్నాయి. కోవిడ్ వ్యాధి ప్రబలిన ఆనాటి నుంచి ఇంటర్‌నెట్ వాడకం ఎక్కువైంది. ముఖ్యంగా అరచేతిలో ఉన్న సెల్ సర్వప్రపంచాన్నీ చూపే దిక్సూచి కావడంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కూడా సామాజిక మాధ్యమాలకు మరింతగా పదునుపెట్టి పకడ్బందీగా వాడుకొంటూ ప్రజాభిప్రాయం నిరంతం ఆ పార్టీకి అనుకూలంగా కూడగట్టుతూ ప్రతిపక్షాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టేందుకు సమాయత్తం అవుతుంది. ప్రస్తుతం ఉన్న వేదికలతోపాటు మరో కొత్త వేదిక అఖిలభారత కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు నేతృత్వంలో నిర్వహించాలని అంతర్గతంగా చర్చలు జరిగినట్లు తెలిసింది. రాష్ట్రస్థాయిలో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధికార సామాజిక మాధ్యమ వేదిక ఒకటి సునీల్ కనుగోలు నాయకత్వంలో ఏర్పాటు చేసి అన్ని సోషల్ మీడియాలను ఆయన పరిధిలోకి తీసుకొని రావడానికి ఒక ప్రయత్నం మొదలు పెట్టినట్లు తెలిసింది, ఇందుకోసం హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక కార్పొరేట్ ఆఫీస్ సైతం తీసుకొనిరావాలని పార్టీ ఆలోచన చేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన నుంచి రాగానే కొత్తటీమ్ అంకురార్పణ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రస్తుతం పార్టీకి చెందిన నేతల సోషల్‌మీడియా టీమ్స్ సునీల్ కనుగోలు బృందానికి అనుబంధంగా పనిచేస్తూ ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి దీటుగా సామాజిక మాధ్యమాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం ఆలోచన చేస్తున్నది. తెలంగాణ మూడవ శాసనభ బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రజల్లోకి వెళ్ళినంత వేగంగా కాంగ్రెస్ సామాజిక మాధ్యమాలు వెళ్లి ప్రభావం చూపలేదని అందుకే సునీల్ కనుగోలు ప్రత్యక్షంగా నిర్వహించేలా ఒక సోషల్ మీడియా టీమ్‌ను రెడి చేస్తున్నామని కీలక నేత ఒకరు వెల్లడించారు. ఇప్పటికే కీలక నేతలు జర్నలిస్టులు అభిప్రాయాలు సేకరించామని అది ఏ విధంగా ఎంత ప్రభావితంగా ప్రజా భిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కూడగట్టేలా పనిచేయాలనే విధి విధానాలు రూపకల్పన చేయడం కూడా కొనసాగుతుందని త్వరలోనే అమలు చేయబోతున్నామని ఆయన వివరించారు. అసెంబ్లీ సమావేశంలో జరిగిన పలు సంఘటలను బిఆర్ఎస్ సామాజిక మాధ్యమాలు కాంగ్రెస్ వ్యతిరేకంగా సందేశాలను బలంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడంలో సఫలమైనాయనే అభిప్రాయం కాంగ్రెస్ నాయకుల్లో ఉంది. సిఎం రేవంత్ రెడ్డి 'మీ వెనుకాల ఉన్న అక్కలు నమ్ముకుంటే జూబ్లీబస్టాండే' వ్యాఖ్యలే కావొచ్చు, దానం నాగేందర్ 'తోలుతీస్తా నా కొడుకుల్లారా' అనే వ్యాఖ్యలే కావొచ్చు, బడ్జెట్ పద్దులపై టిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ చేసిన ప్రసంగం, విద్యుత్ జగదీష్‌రెడ్డి, రైతుబంధు భరోసాపై హరీశ్ చేసి ప్రసంగం కావొచ్చు, అక్బరుద్దిన్ ప్రసంగ సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సైగలతో హావాభావాల వ్యక్తీకరణ చేసే సన్నివేశాలు బిఆర్ఎస్ సోషల్ మీడియా అధికార పార్టీకి నష్టం కలిగించే రీతిలో ప్రతిభావంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లారనేది నిర్వద్వంద్వంగా అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్‌తోపాటుగా ఒప్పుకొంటున్నాయి. పొన్నం ప్రభాకర్ సంకేతాలతో కూడి హావభావాలపై సైబర్‌నేరంగా ఫిర్యాదు చేశారే కానీ ఈ అంశాలను పకడ్బందిగా కాంగ్రెస్ సోషల్ మీడియా తిప్పి కొట్టడంలో విఫలమైందని చెప్పకతప్పదు. ఇలాంటి తప్పిదాలు భవిష్యత్‌లో జరగకుండా సోషల్ మీడియాను సునీల్ కనుగోలు నాయకత్వంలో ఒకే గొడుగు కిందికి తీసుకొని రావాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బిఆర్ఎస్ సోషల్ మీడియా దాడులను కూడా బలమైన రీతిలో తిప్పికొట్టేందుకు సుశిక్షితులైన నిపుణులను నియమించి టార్గెట్ ఓటర్లను మంచికి చేరువ చేయడం చెడు ప్రచారంకు దూరం చేయడం వంటి వ్యూహాలను అనుసరించేలా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ ఓటర్ల భావోద్వేగాలను సమతుల్యత పరుస్తూ కార్యకర్తలలో రాజకీయ చైతన్య కార్యక్రమాలను ప్రేరేపించేలా క్షణా ల్లో వాస్తవాలు తెలుసుకొనేలా దోహదపరిచే విధంగా సునీల్ కనుగోలు నాయకత్వంలో సోషల్ మీడియా కొత్తది రానున్నది.



## ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్‌తో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** ఢిల్లీలో ఆదివారం సాయంత్రం ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్‌తో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భేటీ అయ్యారు. ఉపరాష్ట్రపతిని ఆయన నివాసంలో కలుసు కున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పరిస్థితులపై వివరాలు అందజేశారు.

## ఆయుష్ డిస్పెన్సరీలు, ఉపకేంద్రాల స్థాయి పెంపునకు కేంద్రం నిధులు

### అభివృద్ధి, నిర్మాణపనుల పరిశీలనకు టిఎస్‌ఎంఎస్‌ఐడిసికి బాధ్యతలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆయుష్మాన్ భారత్ పథకం కింద రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆరోగ్య, స్వస్థత కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఈ కార్యక్రమం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) తరహాలో రూపొందించిన కేంద్ర ప్రాయోజిత పథకం. ఆయుష్ ఆరోగ్య, స్వస్థత కేంద్రాలను ఇప్పటికే ఉన్న ఆయుష్ డిస్పెన్సరీలు, ఉప కేంద్రాల స్థాయిని పెంచడం ద్వారా కేంద్రం అభివృద్ధి చేస్తోంది. కాగా, 2021 22 సంవత్సరానికి సంబంధించి 421 ఆయుష్ ఆరోగ్య, స్వస్థత కేంద్రాల స్థాయిని పెంచడానికి 421 ఆసుపత్రులను ప్రతిపాదించగా, ఈ ఆసుపత్రులకు సంబంధించి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 3036.25 లక్షలు విడు దల చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.2024.17 నిధులు విడుదల చేయాల్సి ఉంది. అయితే, కేంద్రం తన వాటాకు సంబంధించిన పూర్తి నిధులు రూ. 3036.25 లక్షలు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభు త్వం అసలు నిధులను విడుదల చేయలేదు. రాష్ట్రంలో ఆయుష్ విభాగానికి సంబంధించి కాగ్ సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయలేదని పేర్కొంది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రతిపాదన ప్రకారం స్థాయి పెంచిన ఆసుపత్రులలో యోగా శిక్షణ సేవలను అందించే పురుషులు, స్త్రీలు ఉండాలి. కానీ, అది జరగలేదు. అంతేకాకుండా స్థాయిని పెంచిన ఆసుపత్రులలో దేనికీ ఐటీ నెట్వర్కింగ్ సౌకర్యాలు అందించలేదు. రోగ నిర్ధారణ పరికరాల ఏర్పాటుకు సంబంధించి టి డయాగ్నస్టిక్స్ హబ్‌ల ద్వారా రోగనిర్ధారణ సేవలను అందించడానికి కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌తో ఒక అవగాహన ఒప్పం దంపై సంతకం చేయడమైంది. అయితే, స్థాయిని పెంచి ఆసుపత్రులకు సైతం ఆశా కార్యకర్తల పూర్తి స్థాయి సేవలను అందించలేదని కాగ్ నివేదికలో పేర్కొంది. స్థాయిని పెంచిన ఆసుపత్రులకు ఐదు మంది ఆశా కార్యకర్తలను అందించాలనే నిబంధనలకు విరుద్ధంగా ఒక్క ఆశా కార్యకర్తను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని కాగ్ వివరించింది. అయితే, రాష్ట్రం వాటాను విడుదల చేయకపోవడం, స్థాయిని పెంచిన ఆసుపత్రులలో తప్పనిసరి ఆవ శ్యకతలను అందించడంలో వైఫల్యం కారణంగా 421 ఆయుష్ ఆస్పత్రుల స్థాయిపెంపు ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు, కొత్త ఆస్పత్రుల భవనాల నిర్మాణం, పాత భవనాలను అభివృద్ధి చేయడం ఇంకా ఆరోగ్య సదు పాయాలను మెరుగుపరచడానికి సివిల్ పనులను చేపట్టడం వంటి వివిధ ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైందనీ, అన్ని అభివృద్ధి, నిర్మాణ పనుల కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిసంస్థ నోడల్ ఏజెన్సీగా పనిచేసుందని పేర్కొంది.

# భవిష్యత్ తరాలకు మేలు కలిగేలా కొత్త రెవెన్యూ చట్టం

### నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా చర్చాగోష్టిలో వక్తలు

### కొత్త చట్టానికి ఎంతో ప్రత్యేకత ఉంది : సునీల్‌కుమార్

### రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యంతో రైతులకు సేవలు దూరం : లచ్చిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా భారత రాజ్యాంగం రూపకల్పన జరిగిన విధంగానే కొత్త ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా ఉందని భూ చట్టాల నిపుణుడు సునీల్ కుమార్ అన్నారు. రాజ్యాంగం రూపకల్పన సమయంలో ప్రపంచ దేశాలలో ఉన్న మంచిని తెచ్చి మన రాజ్యాగంలో రాసుకున్నట్లుగా ఈ చట్టంలో కూడా దేశంలోని 18 రాష్ట్రాలలో ఉన్న ఆర్వోఆర్ చట్టాలను అధ్యయనం చేసి రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదాపై టూరిజం ప్లాజాలా డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లతో చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 1936, 1948, 1971, 2020లలో మొత్తం నాలుగు సార్లు ఆర్వోఆర్ చట్టాలు వచ్చాయ న్నారు. ఇప్పుడు రాబోయే ఐదో ఆర్వోఆర్ 2024 చట్టానికి ప్రత్యేకత ఉందనీ, రాబోయే 10...20 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ చట్ట రూపకల్పన జరిగిందన్నారు. స్వాధీనం లో భూమి, చేతిలో పట్టా, రికార్డులో పేరు ఈ మూడు ఉన్నప్పుడే ఏ రైతుకైనా సంపూర్ణ భూమి హక్కులు దక్కుతాయని చెప్పారు. వీటి కేంద్రంగానే కొత్త చట్టం ఉండబోతోందని వివరించారు. వ్యవసాయ భూములకు ఏ విధంగా ఐతే భూమి హక్కుల రికార్డు ఉంటుందో కొత్త చట్టంలో కూడా అలాగే వ్యవసాయేతర భూములకు భూమి రికార్డు రాబోతోందన్నారు. దేశంలో వస్తున్న మార్పులకు కేంద్ర ప్రభుత్వం తెస్తున్న భూ విధానాలకు అనుగుణంగా కొత్త చట్టం ఉందన్నారు. కొత్త చట్టంపై విమర్శలు చేయడం కంటే సలహాలు సూచనలు చేయాలని సునీల్ కుమార్ కోరారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందనీ దీంతో రైతులు, ప్రజలకు సేవలు దూరమయ్యాయని అభిప్రాయపడ్డారు. రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందాలంటే కొత్త ఆర్వోఆర్ చట్టంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో భూ పరిపాలన వ్యవస్థలను బలోపేతం చేస్తూ రైతులకు భూ సమస్యలను పరిష్కరించేందుకే కొత్త చట్టం ఆవశ్యకత ఏర్పడిందన్నారు. చట్టం అంటే ఎక్కడో కూర్చుని చేసేది కాదనీ, అలా చేస్తే ప్రజలకు సరైన సేవలు అందవని స్పష్టం చేశారు. ప్రజల నుంచే చట్టం రావాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొత్త చట్టం ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచిందని వెల్లడించారు. గత పాలకులు చట్టాన్ని చేసి ముందుకు తెచ్చే వారని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం చట్టం రూపకల్పనకు ముందే ముసాయిదాను తీసుకొచ్చి ప్రజాభిప్రాయాన్ని కోరడం అనేది చరిత్రగా పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూల్స్‌ను కూడా మార్చుకునే వెసులుబాటు ఈ చట్టంలో ఉందన్నారు. కొత్త చట్టంతో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు అందడం తోపాటు సమస్యలను కూడా అక్కడే పరిష్కరించుకునే విధానం రాబోతుందన్నారు. గ్రామా నికో రెవెన్యూ అధికారి అందుబాటులో ఉంటూ సేవలు అందించే రోజులు కూడా రాబోతున్నాయన్నారు. ప్రస్తు తం ఉన్న చట్టంలో ఏ చిన్నసమస్య వచ్చినా రాష్ట్రంలోని మారు మూల ప్రాంతాల నుంచి సీసీఎల్‌ఏకు రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొత్త చట్టంలో అధికారుల వికేంద్రీ కరణతో ప్రజలకు గ్రామ, మండలస్థాయిలోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు.




ఆదివారం టూరిజం ప్లాజాలో నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లతో చర్చా కార్యక్రమ దృశ్యం

# హైటెక్స్‌లో ముగిసిన క్రెడాయ్ ప్రాపర్టీషో

### అనూహ్య స్పందన లభించిందన్న బిల్డర్లు

### రియల్ ఎస్టేట్ రంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియలెస్టేట్ డెవలపర్స్ అసోస యేషన్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్) ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మాదాపూర్‌లోని హైటెక్స్ లో కొనసాగిన ప్రాపర్టీషో ఆదివారం ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా పేరుగాంచిన వివిధ రియాలిటీ సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించాయి. క్రెడాయబిలిటీ ప్రాపర్టీషో నేపథ్యంలో మొట్టమొదట సారిగా నిర్వహించిన ఈ ప్రదర్శనను శుక్రవారం ఐజిబిసి నేషనల్ వైస్‌చైర్మన్ సి.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించగా ముగింపు సమావేశానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ తెలంగాణలో రియలెస్టేట్‌ను మరింతగా ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణబద్ధుడై పనిచేస్తున్నాడన్నారు. ఇటీవలి బడ్జెట్‌లో తమ శాఖకు ఆరువేల కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

8.47 శాతం పెరుగుదలతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందువరుసలో నిలబడిందని, ముఖ్యమంత్రికి ఈరంగంపై ఉన్న అవగాహన, నిబద్ధతే ఇందుకు కారణమన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైననాటినుంచి హైదరాబాద్ నగరం రియలెస్టేట్ రంగంలో అత్యంత వేగంగా దూసుకుపోతుందని, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ నాలుగవ స్థానంలో నిలవడం మనకెంతో గర్వకారణమన్నారు. 2023నవంబరు నుంచి 2024జూన్ వరకు 45,000 ఆస్తుల రిజిస్ట్రేషన్ జరిగిందని, ఈకాలంలోనే 8శాతం ధరల పెరుగుదలే ఇందుకు నిదర్శనమన్నారు.నగర ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. నగర సర్వతోముఖాభివృద్ధికోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయ డం ద్వారా హైదరా బాద్ నగరాన్ని ప్రపంచ పటంలో ప్రత్యే కమైనదిగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యత నిస్తు న్నామని తెలిపారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి.రాజ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రియలెస్టేట్ రంగంలో నమ్మకం, పారదర్శకత ప్రాతిపదికగా నూతన ఆవిష్కరణలను పెట్టుబడిదారులకు అందు బాటులోకి తీసుకు రావాలన్న లక్ష్యంతో క్రెడాయ్ ఇలాంటి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2050కి సంబం ధించిన విజన్‌తో ముందుకు వెళ్తున్నారని అది తమకు ఎంతో లాభిస్తుందన్నారు. దాదాపు 200లకు పైగా పేరొందిన రియాల్టీ సంస్థలు తమ ఆల్ట్రా లగ్జరీ అపార్టుమెంట్లు, విల్లాలు, వాణిజ్య సముదాయాలు, ఓపెన్ ప్లాట్లను ఈప్రదర్శనలో ఉంచగా 270కోట్ల బిజినెస్ ఈ ప్రదర్శన ద్వారా జరిగిందని నిర్వాహకులు తెలిపారు. దాదాపు 800ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో కోనుగోలుదారులకోసం అందుబాటులో 30వేల మంది ఔత్సాహిక పెట్టుబడిదారులు, వినియోగదారులు ఈప్రదర్శనకు హాజరయ్యారని ఆనందం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జైదీప్‌రెడ్డి,కార్యదర్శి జగన్నాథరావు తదితర కర్యావర్గ సభ్యులు పాల్గొన్నారు.




క్రెడాయ్ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తున్న దానకిశోర్

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు కేంద్రం సన్నాహాలు

### కేంద్రం నిర్ణయంపై అసదుద్దీన్ ఓవైసి సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయంపై ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు.

కేబినెట్ భేటీలో 40 సవరణలు ప్రతిపాదించిందని, వక్ఫ్‌బోర్డు ఆస్తులను లాక్కునే ప్రయత్నం జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. తాము బిల్లును తీవ్రంగా వ్యతిరేకి స్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు బిల్లుపై లీకులు ఇచ్చి సభా హక్కుల ఉల్లంఘణకు పాల్పడిందని అన్నారు. కాగా, వక్ఫ్ బోర్డుకు సుమారు 9.4 లక్షల ఎకరాల భూమి ఉందని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులకు బిజెపి మొదటి నుంచి వ్యతిరేకంగానే ఉందని అన్నారు.

వారికి హిందూత్వ అజెండా ఉందని, వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని హరించేందుకు ప్రధాన మోడీ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో వక్ఫ్‌బోర్డును చాలా చోట్ల దర్గాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు వారి చేతికి బోర్డు చిక్కితే నాశనం చేస్తారని అన్నారు.

### కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

# కారం మెతుకులతో భోజనం!

### నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం,నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకున్నారు. పాఠశాలలో జరిగిన ఘటన వివాదాన్ని రేపింది. విద్యార్థులకు కారంతో కూడిన భోజనాన్ని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులు వడ్డించారని వార్తలు వచ్చాయి. అయితే,ఇందుకు సంబంధించిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ సంఘటనపై వెంటనే విద్యాశాఖ చర్యలు చేపట్టింది. చర్యల్లో భాగంగా పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సందర్శించి విచారణ జరిపారు. కూర మాడిపోవడంతో విద్యార్థులు అక్కడే ఉన్న కారం వేసుకుని తిన్నారని పాఠశాల సిబ్బంది చెప్పారు. మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం అయితే, చర్యలు తప్పవని డీఈఓ హెచ్చరించారు. వంట కార్మికులకు,ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశామని తెలిపారు. సోమవారం నుంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.

జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటి వరకు రూ.58.69 కోట్లను విడుదల చేసినట్లు ప్రకటించారు. మరో రూ.18 కోట్లు సోమవారం విడుదల చేస్తామని అన్నారు. 1వ తరగతి నుంచి 8వ తరతగి వరకు చెల్లించాల్సిన వంట ఖర్చులు,వంట కార్మికులకు రూ.1000 వేతనం జూన్ వరకు చెల్లించామని తెలిపారు. వంట కార్మికులకు చెల్లిస్తున్న రూ.2000 వేతనానికి సంబంధించిన బిల్లులు జూన్ వరకు విడుదలయ్యాయని స్పష్టం చేశారు. జులై నెల వేతనం చెల్లింపు కోసం నిధులు సోమవారం విడుదల చేస్తామని డీఈవో దుర్గాప్రసాద్ వెల్లడించారు. మరోవైపు... ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నాని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కారం మెతుకులతో పెట్టడం అనుమానుషమని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామాగ్రి బిల్లులు,కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్ ఉండటం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదన్నారు.

# వాండర్సే వండర్స్.. రెండో వన్డేలో శ్రీలంక విజయం

### 32 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి

**కొలంబో, ఆగస్టు 4:** పొట్టిసిరీస్‌లో శ్రీలంకను అల్లాడించిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోతోంది. తొలి వన్డేను అనూహ్యంగా టైతో ముగించిన టీమిండియా రెండో వన్డేలో స్పిన్‌ఉచ్చులో వణికిపోయింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 62తో మెరుపు ఆరంభం ఇచ్చినా లంక లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్స్ 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసి ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ప్రేమదాస స్టేడియంలో భారత టాపార్డర్, మిడిలార్డర్‌ను డగౌట్‌కు పంపి లంకను గెలిపించాడు. అయితే అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్‌సుందర్‌లు 15 పరుగులతో మొండిగా పోరాడి ఆశలు రేపారు. కానీ గత మ్యాచ్‌లో చివరి రెండు వికెట్లు తీసిన లంక సారథి చరిత అసలంక(3/20) టెయిలెండర్ల పని పట్టాడు. దాంతో ఆతిథ్య జట్టు 32 పరుగులతో గెలిచి మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. వన్డే సిరీస్‌లో బోణీ కొట్టేందుకు సిద్ధమైన భారత్ రెండో వన్డేలో లంకను స్వల్ప స్కోరుకే కట్టడిచేసింది. ఆతిథ్య జట్టునిర్దేశించిన ఒక మోస్తరు ఛేదనలో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు చూపించాడు. లంక బౌలర్లను ఉతికేస్తూవరుసగా రెండో 50తో దూసుకుపోయాడు. కమిండ్ మెండిస్ వేసిన 10వ ఓవర్ నాలుగో బంతిని సిక్సర్‌గా మిలిచినరోహిత్‌అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. దాంతో పవర్‌ప్లేలో టీమిండియా పవర్‌ప్లేలో 76పసరుగులుచేసింది. ఆదశలోరోహిత్‌సేన ఆడుతూ పాడుతూ గెలుస్తుందని భావించారు. కానీ ఒకే ఒక్కడు మ్యాచ్‌ను మలుపు తిప్పేసాడు. గాయపడిన హసరంగ స్థానంలో ఛాన్స్ సాధించిన లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసాడు. ఆతి విజృంభణతో ఒకదశలో 97తో పటిష్టస్థితిలో ఉన్న భారత్ ఒక్కసారిగా పడిపోయింది హసరంగ స్థానంలో వచ్చిన వాండర్సే 50 పరుగుల వ్యవధిలోనే ఆరువికెట్లు తీసి టీమిండియాను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. తొలుత రోహిత్ వికెట్ తీసిన వాండర్సే ఆ తర్వాత వరుసగా శుభ్‌మన్‌గిల్ 35పరుగులవద్ద, విరాట్‌కోహ్లీ 14, శ్రేయస్ అయ్యర్ ఏడు పరుగులవద్ద ఔట్‌చేసాడు. అలాగే శివందూబే, కెఎల్ రాహుల్‌ను పరుగులే చేయనీయలేదు. స్టార్ ఆటగాళ్లంతా డగౌట్‌కు చేరినవేళ అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్ సుందర్ 15లు అసమాన పోరాటం చేసారు.

ఈ ఇద్దరూ స్వల్ప వనయవధిలో వెను దిరగడంతో ఓటమి దాదాపు ఖరారయింది. కుల్దీప్ యాదవ్ ఏడు, సిరాజ్ 4పరుగులతో కాసేపు ప్రతిఘ టించినా అసలంక ధాటికి చేతులెత్తేసారు. దాంతో టీమిండియా 32 పరుగుల ఓటమిని చవిచూసింది. టాస్ గెలిచిన శ్రీలంక రెండో వన్డేలో సమిష్టి పోరా టంతో మోస్తరు స్కోరుచేసింది. భారత బౌలర్ల ధాటికి 200 లోపే ఆలౌట్ అయ్యే లా కనిపించిన లంక 240 పరుగులు చేసింది. ఓపెనర్ అవిష్క ఫెర్నాండో 40, కమిందు మెండిస్40 పరుగులతో రాణించగా గత మ్యాచ్‌హీరో దునిత్ వెల్లలాగే 39 పరుగులుచేసిమరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మెండిస్‌తో కలిసి వెల్లలాగే ఏడో వికెట్‌కు 76 పరుగులుజోడించి పరువు నిలిపాడు. చివరిలో అకిల ధనంజయ 15 పరుగులుచేసి ఝళిపిం చడంతో ఆతిథ్య జట్టు భారత్‌కు 241 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. భారత బౌలర్లలో సుందర్‌మూడు, కుల్దీప్‌యాదవ్ రెండు వికెట్లుతీసారు.



# అట్టహాసంగా శోభా ఫిలింఫేర్ అవార్డులు ప్రదానం

### ఉత్తమ చిత్రం బలగం

### ఉత్తమ దర్శకుడు యెల్దండి వేణు

### ఉత్తమ నటుడు నాని, ఉత్తమ నటి కీర్తిసురేష్



**హైదరాబాద్, ఆగస్టు 4:** శోభా ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు, తమిళ, కన్నడ మల యాళ చిత్ర పరిశ్రమలకు చెందిన నటీనటులు మొత్తం పాల్గొన్నారు. సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా, వింధ్య విశాఖ వ్యాఖ్యాతలుగా వ్యవహ రించిన ఈ వేడుకలో రాశి ఖన్నా, అపర్ణ బాలమురళి, సానియా ఇయాపాన్, గాయత్రీ భరద్వాజ్ తది తరుల ప్రదర్శన అహూతులను అలరించింది. నామి నేషన్స్ జాబితాలో ఉన్న వారిలో విజేతలను ప్రకటిస్తున్న సమయంలో మొత్తం విజిల్స్, చప్పట్లతో ఆడిటోరియం మారుమోగింది. అవార్డుల్లో చిన్నచిత్రంగా వచ్చిన బలగం ఉత్తమ చిత్రంగా నిలవడంతోపాటు ఉత్తమ దర్శకుడిగా వేణు ఎల్దండి అవార్డు అందుకున్నారు. దసరాలో నటనకుగాను నాని, కీర్తిసురేష్ ఉత్తమ నటీనటులుగా ఎంపికయ్యారు. ఉత్తమ పరిచయ దర్శకుడి అవార్డును ఇద్దరు అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల(దసరా), శౌర్యవ్ (హాయ్ నాన్న) ఇద్దరి సినిమాల్లోను నాని కథానాయ కుడిగా నటించడం మరో విశేషం. బేబీ చిత్రానికి సైతం వివిధ విభాగాల్లో అవార్డులు వచ్చా యి. అవార్డుల వివరా లిలా ఉన్నాయి

ఉత్తమ చిత్రం: బలగం, ఉత్తమ నటుడు నాని (దసరా), ఉత్తమ నటి కీర్తిసురేష్ (దస రా), ఉత్తమ దర్శకుడు : వేణు యెల్దండి (బలగం), ఉత్తమ పరిచయ దర్శకుడు శ్రీ కాంత్ ఓదెల (దసరా), శౌర్యవ్ (హాయ్ నాన్న), ఉత్తమ క్రిటిక్స్ చిత్రం సాయి రాజేష్ (బేబీ), ఉత్తమ నటి (క్రిటిక్స్) వైష్ణవి చైతన్య (బేబీ), ఉత్తమ క్రిటి క్స్ నటుడు నవీన్ పొలిసెట్టి (మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి), ప్రకాశ్‌రాజ్ (రంగ మార్తాండ), ఉత్తమ సహాయ నటుడు రవితేజ (వాల్తేరు వీరయ్య), బ్రహ్మా నందం (రంగమార్తాండ), ఉత్తమ సహాయనటి: రూప లక్ష్మి (బలగం), ఉత్తమ గాయకుడు : శ్రీరామచంద్ర (ఓ రెండు ప్రేమ మేఘాలిలా) బేబీ, ఉత్తమ గాయని : శ్వేత మోహన్ (మాస్టారు.. మాస్టారు...సార్), ఉత్తమ గేయ సాహిత్యం: అనంత్ శ్రీరామ్ (ఓ రెండు ప్రేమ మేఘాలిలా..బేబీ), ఉత్తమ సంగీతం: విజయ్ బుల్గా నిన్ (బేబీ), ఉత్తమ సినిమా టోగ్రఫీ: సత్యన్ సూరన్(దసరా), ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ : కొల్లా అవినాష్ (దసరా), ఉత్తమ కొరి యో గ్రఫీ : ప్రేమ్‌రక్షిత్ (ధూమ్ ధామ్ దోస్తా నా...దసరా)

**ఉత్తమ ఫిలింఫేర్ తమిళ చిత్రాలు**

ఉత్తమ చిత్రం: చిత్త (తెలుగులో చిన్నా) ఉత్తమ నటుడు : విక్రమ్ (పొన్నియన్ సెల్వన్2), ఉత్తమ నటి: నిమేషా సజయన్ (చిత్త), ఉత్తమ దర్శకుడు ఎస్‌యు అరుణ్‌కుమార్ (చిత్త), ఉత్తమ క్రిటిక్స్ చిత్రం: వెట్రిమారన్(విడుదలై పార్ట్-1), ఉత్తమ క్రిటిక్స్ నటుడు : సిద్ధార్థ్(చిత్త), ఉత్తమ నటి(క్రిటిక్స్): ఐశ్వర్య రాజేశ్ (ఫర్హానా) అపర్ణదాస్ (దాదా), ఉత్తమ సహాయ నటుడు : ఫహద్‌ఫాజిల్( మామన్నన్), ఉత్తమ సహాయనటి: అంజలి నాయర్ (చిత్త), ఉత్తమ గాయకుడు : హరిచరణ్ (పొన్నియన్ సెల్వన్2), ఉత్తమ గాయని : కార్తిక వైద్యనాథన్ (చిత్త), ఉత్తమ గేయ సాహిత్యం : ఇలంగో కృష్ణన్ (అగనగ... పొన్నియిన్ సెల్వన్2), ఉత్తమ సంగీతం: దిబు నినాన్ థామస్, సంతోష్ నారాయణన్ (చిత్త), ఉత్తమ సినిమాటోగ్రఫీ: రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్2), ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: తోట తరణి (పొన్నియన్ సెల్వన్2).

# రంగాపూర్‌లో ఘోరప్రమాదం

### స్కూటీని ఢీకొన్న ఆర్టీసి బస్సు.. తల్లి, కుమారుడు మృతి



రంగాపూర్ వద్ద స్కూటీని ఢీకొన్న ఆర్టీసి బస్సు

**నందిగామ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నంది గామ మండలం రంగాపూర్ శివారులో జేపి దర్గా వెళ్లే రోడ్డు మలుపు వద్ద ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు దుర్మరణం పాలయ్యారు. అఫ్జల్ గంజ్ నుంచి జేపి దర్గా వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి కుమారుడు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌తెలిపారు. మృతులు ఇరువురు చంద్రాయగట్టకు చెందిన వారని జెపి దర్గాలో దైవదర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో స్కూటీపై ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 'తిరగబడరసామీ' సక్సెస్ మీట్



యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటించింది. మన్నారా చోప్రా మరో కీలకపాత్రలో కనిపించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆగస్టు 2న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సూపర్ రెస్పాన్స్‌తో విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో టీం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా.. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమా చేశాను. మా నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. రాజ్ అద్భుతంగా పెర్ఫార్ చేశాడు. తెలుగు ప్రేక్షకులకు హ్యాట్సాప్. ఈ రోజు కలెక్షన్స్, థియటేర్స్ పెరిగాయి. మంచి సినిమాని ఏదీ అడ్డుకోలేదని నిరూపించారు ఆడియన్స్. జేబీ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. మాల్వి చాలా చక్కగానటించింది. మన్నారా చోప్రా రాధాబాయ్ పాటకు మాస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. హీరోయిన్ మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, ఈ సినిమాతో తెలుగులో పరిచయం చేసిన నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. మాస్‌క్యారెక్టర్ చేశాను. డైరెక్టర్ బ్యూటీ ఫుల్ క్యారెక్టర్ ఇచ్చారు. అందరూ అద్భుతంగా పెర్ఫార్ చేశారు. ఈ సినిమాని ఆదరిస్తున్న ఆడియన్స్‌కి థాంక్స్. చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. తప్పకుండా అందరూ థియే టర్‌లో సినిమా చూసి సపోర్ట్ చేయాలని అన్నారు. మన్నారా చోప్రా మాట్లాడుతూ, మీ అందరి సపోర్ట్‌కి చాలా థాంక్యూ 'తిరగబడరసామీ' పెద్ద హిట్. థియేటర్స్ పెరుగుతున్నందుకు నాకు చాలా ఆనం దంగా వుంది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రవికుమార్‌కి థాంక్స్.ఈ అవకాశం ఇచ్చిన శివకుమార్‌కు థాంక్స్. తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, 'తిరగబడరసామీ' సక్సెస్ మీట్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. సినిమా 200 థియటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ రోజు మరో 28 థియటర్స్ పెరి గాయి. సినిమాపై మంచి రిపోర్ట్, రిజల్ట్ వుంది. సినిమాని సపోర్ట్ చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. రవికుమార్ చాలా అద్భుతంగా సినిమా తీశారు. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు అన్నారు.



## 'అలనాటి రామచంద్రుడు'కు అద్భుతమైన రెస్పాన్స్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటి రామచంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు. ఆగస్టు 2 విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్‌తో మంచి విజయాన్ని అందుకుంది.ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. థాంక్స్ మీట్‌లో హీరో కృష్ణవంశీ మాట్లాడుతూ, ప్రేక్షక దేవుళ్ల అని ఎందుకు అంటారో ఇప్పుడు తెలిసింది. ఇప్పుడు మా సినిమాకు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే మాటలు రావడం లేదు. ప్రేక్షక దేవుళ్లందరికీ మనస్ఫూర్తిగా ధ్యవాదాలు. మా నిర్మాతలు హైమవతి, శ్రీరామ్ జడపోలు, విక్రమ్, జగదీశ్‌కి ధన్యవాదాలు.నాకీ అవకాశం ఇచ్చిన దర్శకుడు ఆకాష్ రెడ్డికి చాలా థాంక్స్. ఈ సినిమా నా కెరీర్‌లో మంచి మెమరీగా నిలిచిపోతుంది. మోక్ష అద్భుతంగా నటించింది. కంపోజర్ శశాంక్ సోల్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ విజువల్స్ చాలా బ్యూటీఫుల్‌గా వున్నాయని చెబుతున్నారు. ఈ సినిమాలో పని చేసిన వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు. మా గురువుగారు సత్యానంద్‌కి కృతజ్ఞతలు.ఇంతమంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షక దేవుళ్లకు మరోసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

హీరోయన్ మోక్ష మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమై కంటెంట్‌తీసిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా అద్భుతంగా వుంది. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. ప్రేక్షకుల సపోర్ట్‌కి థాంక్ యూ సోమచ్ అనిఅన్నారు.

డైరెక్టర్ చిలుకూరి ఆకాష్ రెడ్డి మాట్లాడుతూ, మాసినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు చాలా థాంక్స్. ఈ సినిమాని సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్యూ సోమచ్ అన్నారు.

కో- ప్రొడ్యూసర్ జగదీశ్వర్ రెడ్డ మాట్లాడుతూ, 'అలనాటి రామచంద్రుడు' మ్యూజికల్ హిట్ ఈ హిట్‌కోసం మా డైరెక్టర్ చాలా కష్టపడ్డారు. శశాంక్ అద్బుమైన మ్యూజిక్ ఇచ్చారు. హీరో హీరోయన్ పెర్ఫార్మెన్స్‌కు చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా దన్యవాదాలని అన్నారు.

ప్రొడ్యూసర్ శ్రీరామ్ జడపోలు మాట్లాడుతూ, సినిమాకి చాలా మంచి పాజిటివ్ టాక్ రావడం చాలా ఆనందంగా వుంది.అందరూ కొత్తవాళ్లం కలసి చేసిన ప్రయత్నం ఇది.

అన్ని సెంటర్స్‌లో చాలా మంచి రెస్పాన్స్ వుంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ బావున్నాయని ప్రతి రివ్యూలో చూశాను.

అలనాటి రామచంద్రుడు విలువల కోసం నిలబడ్డాడు. ఈ సినమా సక్సెస్‌ఫుల్‌గా చేయడానికి కారణం విక్రమ్. ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇంత సపోర్ట్ చేసిన అందరికీథాంక్‌యూ అన్నారు. ఈ ఈవెంట్‌లో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.

## 'ది గోట్' నుంచి స్పార్క్ సాంగ్ రిలీజ్



దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్(ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ విజిలెస్కో, సెకండ్ సింగిల్ నిన్న కన్నకనులే చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి.

ఈ రోజు మేకర్స్ స్పార్క్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. యువన్ శంకర్ రాజా ఈ పాటని థంపింగ్ బీట్స్‌తో వైరల్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అందించిన లిరిక్స్ చాలా క్యాచీగా వున్నాయి. ఈ సాంగ్‌లో విజయ్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజయ్, మీనాక్షిచౌదరి మాగ్నటిక్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు.

ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయ రామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షిచౌదరి, వైభవ్, యోగిబాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అఖిలన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ముత్యాల సుబ్బయ్య కొత్త చిత్రం

సమాజాన్ని జాగృతం చేసే కథలు, చక్కటి కుటుంబ ఇతివృత్తంతో యాభైకి పైగా సినిమాలను తీసిన ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య ఇప్పుడు నిర్మాణ రంగంలోకి అడగుపెట్టారు. ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంతర కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి తీస్తున్న చిత్రమిది. ముత్యాల మూవీ మేకర్స్ పతాకం పై తెరకెక్కనున్న ఈ చిత్రం రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు ప్రధాన పాత్రధారులు. వి శ్రీనివాస్(సిప్పీ) దర్శకత్వం వహించనున్నారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఆగస్టు 9న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరుపుకుంటుందని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య వెల్లడించగా, దర్శకుడిగా ఎప్పటికీ గుర్తుంచుకునే అద్భుత చిత్రాలను అందించిన నాన్న సమర్పణలో ఈ చిత్రం ద్వారా నిర్మాతగా చిత్రపరిశ్రమలోకి ప్రవేశిస్తుండటం ఆనందంగా వుందని ముత్యాల అనంత కిషోర్ తెలిపారు. ఇతర విషయాలను చిత్రం ప్రారంభం రోజు వివరిస్తామని ఆయన చెప్పారు. దర్శకుడు వి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓ వైవిధ్యభరిత, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రతీ ఒక్కరూ చూసి తీరాల్సిన చిత్రంగా దీనిని మలచనున్నామని చెప్పారు. ఈ చిత్రంలో రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవి ప్రసాద్ ఆదర్శ్ బాలకృష్ణ, శాంత కుమార్, గౌతం రాజు తదితరులు నటీనటులు.



## రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌కు బర్త్‌డే విషెస్ అందించిన 'తండేల్' టీం

యువ సామ్రాట్ నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మిస్తున్న మోస్ట్ వైటెడ్ మూవీ 'తండేల్'. ఈ సినిమాకి నేషన్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు.

రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా 'తండేల్' టీం ఆయనకు విషెస్ తెలియజేసింది. హీరో నాగచైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు, దేవిశ్రీని కలిసి బర్త్‌డే విషెస్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

'తండేల్'లో మ్యూజిక్ ఒక మేజర్ హైలెట్‌గా వుండబోతోంది. సినిమా కోసం చార్ట్‌బస్టర్ అల్బమ్ కంపోజ్ చేశారు. దేవిశ్రీ. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సెన్సేషనల్‌గా వుండబోతున్నాయి. త్వరలోనే మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. 'తండేల్' లో నాగచైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఇందులో డి - గ్లామర్ అవతార్‌లలో కనిపిస్తారు. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్ మార్క్‌లను సెట్ చేయనుంది. దర్శకుడు చందు మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, లోకల్‌సాంగ్ అంథెం టిక్‌గా ఉండేలా చాలా కేర్ తీసుకుంటున్నారు.

ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా మ్యూజిక్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.

## శోభాషెట్టి నయా లుక్



## 'సింబా' అందరినీ మెప్పిస్తుంది

అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపద్ నంది, దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 9న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే విజయరమణ రావు, రాజ్ ఠాకూర్‌లు అతిథులుగా విచ్చేశారు.

సంపత్ నంది మాట్లాడుతూ, ఈ మూవీ మొదలవ్వడానికి కారణం ఉదయభాను. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఉదయభాను నన్ను ఛాలెంజ్ చేసింది. కేసీఆర్ తలపెట్టిన హరితహారం గురించి తెలుసుకున్నా. అలాంటి టైంలో ఈ కథ విన్నా, అందరికి కనువిప్పు కలిగేలా, ఎంటర్టైన్ చేసేలా మంచి సందేశం ఇచ్చేలా ఉంటుంది. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రం చేశారు.ఈ స్క్రిప్ట్ ఐడియా ఇచ్చిన విజయ్‌కు థాంక్స్. ఈ చిత్రం ఆగస్టు 9న రాబోతోంది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు.అందరినీ మెప్పిస్తుంది. ఈ సినిమా చూస్తే వందమార్కులు వేస్తారని అన్నారు.

నిర్మాత రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. ఇలాంటి కాన్సెప్ట్‌తో ఇండియన్ స్క్రీన్‌మీద సినిమా రాలేదు. సినిమా కోసం పనిచేసినవారందరికీ థాంక్స్. ఆగస్టు9 రాబోతోంది. అందరూ చూడండని అన్నారు.

మురళీ మనోహర్ మాట్లాడుతూ, సింబా చాలా కొత్తకథ, కొత్తపాయింట్‌తో రాబోతోంది. సంపత్ నంది అద్భుతంగా కథ రాశారు. నేను దర్శకత్వం వహించాను. నా ప్రయాణంలో తోడుగా నిలిచిన ఫ్యామిలీకి థాంక్స్. నాకు సహకరించిన టీంకు థాంక్స్ అందరూ చూసి ఆదరించండి అని అన్నారు.

నిర్మాత రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, 'వనజీవి రామయ్య కోటికి పైగా మొక్కలునాటారు. వీళ్లను చూసి ఇన్‌స్పైర్‌అయి ఈ కథ రాసుకున్నాం. మా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థాంక్స్.మా చిత్రం అందరూ చూడండని అన్నారు.

అనసూయ మాట్లాడుతూ, ఆడియన్స్ ప్రశంసలు, అభిమానం వల్లే నేను ఇలాంటి చిత్రాలు చేయగలుగుతున్నాను. సింబా అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీ అందరు గర్వపడే పాత్రలే చేస్తాను.అందరూ చూడండని అన్నారు.

జగపతి బాబు మాట్లాడుతూ, సింబా డ్యాక్యుమెంటరి కాదు. వృక్షంతో కనెక్ట్ చేసి తీసిన చిత్రం. ఈ కాన్సెప్ట్ అందరికీ నచ్చుతుంది అన్నారు.



మాజీ సభ్యులు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా ఈవెంట్‌కు వచ్చాం. అందరూ మొక్కలు నాటంటి అని రాజేందర్ మంచి సందేశాన్నిచ్చే చిత్రాన్ని తీశారు. ఇలాంటి చిత్రాలే పెద్ద సక్సెస్ అవ్వాలి. సింబా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.

భానుచందర్ మాట్లాడుతూ, ఇంత మంచి సందేశంతో ఉన్న సినిమాను నిర్మించిన నామిత్రుడు రాజేందర్‌కు ఆల్‌ది బెస్ట్. ట్రైలర్ చూస్తే సినిమాని చూడలన్న ఆసక్తి ఏర్పడింది. ఆగస్టు 9న వస్తున్న ఈ సినిమాను చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ, ఈ మూవీ పెద్ద సక్సెస్ అవ్వాలి. ఈ చిత్రం పెద్ద హిట అయి నిర్మాతలకు లాభాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు.


## 'జీ2' నుంచి ఆరు స్టన్నింగ్ మూమెంట్స్

### రివీల్ చేసిన హీరో అడవి శేష్



హీరో అడివి శేష్ తన సెన్సేషనల్ స్పై థ్రిల్లర్ గూఢచారి 6వ యానివర్సరీ సందర్భంగా ఫ్యాన్స్‌కోసం ట్విట్టర్‌లో థ్రిల్లింగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. స్టన్నింగ్ మూమెంట్స్‌తో ఫ్యాన్స్‌ని థ్రిల్ చేశారు. గూఢాచారికి సీక్వెల్‌గా రూపొందుతున్న జీ2 ఫ్రాంచైజీని న్యూహైట్స్‌కు ఎలివేట్ చేస్తోంది. ఇప్పటికే 40శాతం షూటింగ్ పూర్తికావడంతో, మేకర్స్ సినిమాని ఇంటర్నేషనల్ స్కేల్‌లో ప్రజెంట్ చేస్తూ ఆరు స్టైలిష్ యాక్షన్ మూమెంట్‌లను రిలీజ్ చేశారు. జీ2లోని ఈ మూమెంట్స్ ఇండయాలోనే కాకుండా గ్లోబల్ ఫ్లాట్‌ఫారమ్‌లో ప్రత్యేకంగా నిలిచే స్పై థ్రిల్లర్‌ను ప్రెజెంట్ చేస్తున్నాయి. 2025 సెకండ్ హాఫ్‌లో గ్రాండ్‌గా విడుదల కానున్న జీ2 అన్ని ప్రధాన భారతీయ భాషల్లో అవైలబుల్‌గా వుంటుంది. ఈ చిత్రానికి వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించారు. శేష్‌తో కలిసి రైటర్‌గా కూడా వున్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్‌ది సీట్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'గూఢాచారి' సినిమా చాలా ప్రత్యేకమైనది. జీ2 బిగ్గర్ అండ్ ఇంటర్‌నేషనల్ స్కేల్‌లో వుంటుంది. గూఢాచారి అభిమానులందరికీ జీ2 ఒక మ్యాసీవ్ విజువల్ ట్రీట్ అవుతుందని అన్నారు.దర్శకుడు సిరిగినీడి మాట్లాడుతూ, ప్రస్తుతం 40 షూటింగ్ పూర్తి చేశాం. సినిమా అద్భుతమైన క్వాలిటీతో వస్తోంది. ఈ సినిమాపై నమ్మకంగా, ఉత్సాహంగా ఉన్నాం అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఒక మైల్ స్టోన్‌గా నిలిచిన 'గూఢచారి' చిత్రం 6వ యూనివర్సరీ జరుపుకుంటున్నాము. 'జీ2' 40% షూటింగ్ పూర్తి చేశాము. ఈ సీక్వెల్ ప్రేక్షకుల అంచనాలకు మించి వుంటుంది.అడవి శేష్ పెరానపర్మెన్స్, మా టీం డెడీకేషన్ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది. ఇది మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ అడ్వెంచర్ అని అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, 'మా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లో జీ2 ఒకటి ఇంటర్‌నేషనల్ స్కేల్ ప్రొడక్షన్ తీసుకురావడానికి శేష్, వినయ్,టీం చాలా కష్ట పడుతున్నారు. సినిమా గ్రాండియర్‌గా వుంటుంది. జీ2 టీం అథెంటిక్,బ్రెత్ టేకింగ్ స్పై థ్రిల్లర్‌ను అందించడానికి రెడీ అవుతోంది అన్నారు.

# మాంగల్య ప్రదాత శ్రావణగౌరి



**సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే!**
**శరణ్యేత్ర్యంబకే గౌరినారాయణి నమోస్తుతే!!**

హైందవ సంప్రదాయంలో శ్రావణం విశేషమైన మాసం. హిందూ వివాహానంతరం మహిళలు సౌభాగ్యం, సంసార సౌఖ్యం, ఉత్తమ సంతానం కొరకు శ్రావణమాసంలో వచ్చే మంగళవార వ్రతం చేపడతారు. భర్తకి ఆయురారోగ్యాలను ప్రసాదించ మని కోరుకుంటూ పంచవర్ష మంగళగౌరీవ్రతానినన ప్రారంభించి వరుసగా ఐదు సంవత్సరాలు ఈ వ్రతం ఆచరించి, ఉద్యాపన చేసుకొంటారు.

ఈ శ్రావణ మంగళవారనోమును పెళ్లైన స్త్రీలు మొదటిసంవత్సరం పుట్టింటగాని అత్తింటగాని విడిగా ఉన్నా కూడా చేసుకొనవచ్చు. తల్లి ఆధ్వర్యంలో జరిపించుకోవడం చెప్పదగిన సూచన. అందుబాటులో లేనట్లు అయితే ఆ నోము వివరాలను, విశేషాలను అనుభవజ్ఞులైన పెద్ద ముత్తైదువుల సమక్షంలో చేసుకొని అవగాహన పొందవచ్చు. ముందురోజు అనగా సోమవారం శుచియై శనగలను వినాయకుని తలుచుకుంటూ నీటిలో నానబెట్టాలి. సోమవారం రాత్రి ఫలహారం చేయాలి. తమలపాకులు వక్కలు, అరటిపండ్లు వగైరా ఏర్పాటు చేసుకోవాలి. బియ్యపుపిండి రెడీ చేసుకోవాలి. పూజా విధానం, మంగళగౌరి వ్రతం కథ అష్టోత్తర నామాలతో, అలాగే తోరనరగంధి పూజ మదలైన వివరాలతో ఉన్న పుస్తకం అందుబాటులో ఉంచకోవాలి. వ్రతాన్ని ఆచరించే మహిళలు మంగళవారం ఉదయమే తలంటుకుని, శుచియైన వస్త్రధారణతో కుంకుమ, కాటుక, కాళ్ళకు పారణి అలంకరించుకుని, మంగళగౌరిని పూజకు సిద్ధం చేసుకునే స్థలంలో ఆవుపేడతో, కుదరక పోతే పసుపుచేతితో అలికి, నోము పట్టిన సంవత్సరం ఐదు, రెండవ సంవత్సరం పది ఇలా పెంచుకుంటూ ఐదవ సంవత్సరం ఇరవై ఐదు బియ్యం పిండితో పద్మాల ముగ్గులు వేసుకోవాలి. చిన్న చిన్నవి సంఖ్యలో చూసుకుని వేసుకోవాలి. వాటిపై పీఠం వేసి, గౌరీదేవిని ఇత్తడి, రాగి, వెండి లేదా పెళ్లికి ముందుగా పూజచేసిన గౌరదీదేవిని స్థాన చేయాలి.న ఈ గౌరీ దేవిని తనతోపాటు వివాహానంతరం తెచ్చుకునే సంప్రదాయం ఉంటుంది. బెల్లం, బియ్యపు పిండిని ఆవునేయితో కలిపి, జ్యోతులు వెలిగించుటకు వీలుగా కుందిలాగ పైన ముగ్గుల సంఖ్య మాదిరి ఐదు, పది, పదిహేను ఇరవై, ఇరవై ఐదు ఇలా క్రమంగా పెంచుకుంటూ తయారు చేసుకుని ఆవునేయితో దీపాలు సిద్ధం చేసుకోవాలి. పసుపు గణపతిగాని, గణపతి విగ్రహంగాని ఇత్తడి పళ్ళెంలో వియ్యంపోసి మధ్యలో విగ్రహం ఉంచి ముందుగా షోడశనామాలతో గణపతిని అర్చించి గౌరీవ్రతం తలపెట్టాను. విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తిచేసి, ఉద్యాపన చేయించి గౌరీదేవి అనుగ్రహం పొందేలా ఆశీర్వదించమని వేడుకుంటూ పూజచేయాలి.

**- దేవులపల్లి పద్మజ**

# క్రీడాకారులకు ఆహారం వడ్డిస్తూ..



**క్రీడాకారులకు ఆహారం ఆమె చెబుతారు ఎవరికెలాంటివి ఇష్టమో చూసి మరీ వడ్డిస్తుంది ఆ ఇల్లాలు. దాంతోపాటు ఇంటిల్లిపాది ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తుంది. అచ్చం అలాంటి బాధ్యతనే ఆరాధనా శర్మకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అప్పగించింది.** పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులకు ప్రధాన పోషకాహార నిపుణురాలిగా ఈమెను నియమించింది.

పారిస్-ఒలింపిక్స్‌లో ఈసారి క్రీడాకారుల ఆహారం విషయంలో కొత్త ప్రణాళికలను చేర్చారు. ముందస్తుగానే వాళ్లను కలిసి వారికి నచ్చే, మెచ్చే వంటకాలతోపాటు అంతర్జాతీయ స్థాయి పాకశాస్త్ర నిపుణుల వంటలనూ రుచి చూసే ఏర్పాట్లు చేశారు. దీంతో ఒలింపిక్ గ్రామానికి వెళ్లకముందే శిక్షణాశిబిరాల్లో క్రీడాకారుల వ్యక్తిగత న్యూట్రిషనిస్టులంతా ఒలింపిక్స్ ఫుడ్ మెనూలో భాగస్వాములయ్యారు. ఈ బాధ్యతలన్నింటినీ పుణెకు చెందిన ఆరాధన పర్యవేక్షిస్తున్నారు. క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన ఇవ్వడంలో వారు తీసుకునే పోషకాహారానిది కూడా ప్రధానపాత్రే. అందుకే పోషకవిలువలున్న మన వంటకాలతోపాటు దేశవిదేశీ వంటలనూ మన క్రీడాకారులకు ముందుగానే పరిచయం చేశాం. ఇది క్రీడాకారులు, షెఫ్‌లమధ్య సమన్వయం కుదిరేలా చేస్తుందని మా నమ్మకం అంటారు ఆరాధన.

**నాలుగు డిస్ట్రిక్ట్‌ల్లో....** ఒలింపిక్ విలేజ్‌లో ప్రపంచ క్రీడాకారులకుఈసారి 'వరల్డ్, అసియన్, ఫ్రెంచ్, హలాల్ అంటూ ఆహార డిస్ట్రిక్ట్‌లు ఉన్నాయి. ప్రతిదానిలో సలాడ్‌బార్, వేడి బఫే, అల్పాహారం, మధ్యాహ్న రాత్రి భోజనం సహా డిజర్ట్స్, రొట్టెలు, చీజ్, నట్స్, డ్రైఫ్రూట్స్ వంటివన్నీ ఉంటాయి. మెనూ మాత్రం వారానికొకసారి మారుతుంటుంది. ఆసియన్ విభాగంలో పప్పు, వెజిటబుల్ బిర్యానీ, బటర్ చికెన్ వంటి భారతీయ వంటకాలుంటాయి. అలాగే మొత్తం మెనూలో ఇండియన్ వంటకాలకు ప్రత్యేక రంగు కోడ్ ఉంటుంది. దీంతో మన క్రీడాకారులు తమకు కావాల్సిన ఆహారాన్నిన తేలికగా ఎంచుకోవచ్చు.

**సమన్వయంగా....** బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్..వంటి క్రీడల్లో మ్యాచ్‌కు మధ్యలో వచ్చే విరామలో, అలాగే బౌట్ తర్వాత వచ్చే రికవరీ కాలంలో అథ్లెట్ తీసుకునే డైట్ చాలా కీలకం అంటారు ఆరాధన. వీరికి ఎలక్ట్రోలైట్స్, కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లను సమతులంగా ఇస్తూ, తదుపరి షెడ్యూల్‌కు తగిన కెలోరీలుండేలా చూడాలి. గాయాలుంటే కోలుకొనేలా ఆహారం ఇవ్వాలి. షూటింగ్, వలువిద్య వంటివాటికి మెదడు పనితీరుకి అవసరమయ్యే వాల్‌నట్స్, బెర్రీలు ఉన్న ఆహారాన్ని సూచిస్తాం. ఇవి వారిని మానసికంగా శక్తిమంతం చేస్తాయి. ఇక, మహిళా అథ్లెట్ల విషయానికొస్తే హార్మోన్ల ప్రభావాన్ని తగ్గించే పోషకాహారం అందించాలి. చికాకు, నిద్రలేమి, డీహైడ్రేషన్ వంటివి వీరి పనితీరుకు ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంటుంది. అలాగే నెలసరిలో రక్తహీనతకు గురవుతారు. వీరికిచ్చే ఆహారంలో ఐరన్,ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్లు పుష్కలంగా ఉండాలి. అలా ఆయా నక్రీడనిబట్టి అథ్లెట్లకు కెలోరీలు అందేలా పర్యవేక్షిస్తానంటున్న ఆరాధనకు పోషకాహారం, ఫిట్‌నెస్ సహా క్రీడాకారులకు సలహాలు, సూచనలిచ్చే రంగంలో దేశవిదేశాల్లో రెండు దశాబ్దాలకుపైగా అనుభవం ఉంది.

# సానుకూలంగా మెలుగుతూ..

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగి పోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకి దారితీస్తుంది. అలా కాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలి. పనులన్నీ చకాచకా చేసేయాలన్న తొందరమాని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు.



ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి.

ఇంటి పట్టు నుండే మహిళలు అన్ని పనులూ తామే చేసుకోవాలి అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కదాన్నే చేసుకోవడం కష్టం అవుతోందన్న విషయాన్ని విడమరచి చెప్పండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు. ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించు కుంటారు.

# పండ్లే విరబూస్తే..







ఫ్లవర్‌వాజుల్లో కనువిందు చేసే తాజా పువ్వులను చూస్తుంటే.. మనసంతా సంతోషంతో నిండిపోతుంది. అసలు ఫ్లవర్‌వాజుల్లో పూలనే ఎందు వాడాలి? పండ్లను ఎందుకు వాడకూడదనే సరికొత్త ఆలోచనకు సజీవ రూపాలే ఈ పండ్లవాజ్‌లు. టీకప్పులూ, గ్లాసులనే తేడా లేకుండా అన్నింటిలోనూ పండ్లనే పూలగా మార్చి అలంకరించేశారు. సృజనకు హద్దుఏఉండవని మరోసారి ఇలా అందంగా నిరూపించారు కదా..




















# డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటిస్తున్నారా?

ఈ రోజు పని త్వరగా ముగించుకోవాలనే లక్ష్యంతో ఆసక్తిగా పనిచేస్తుంటాం.. అప్పుడే ఓ నోటిఫికేషన్ వస్తుంది. అంతే ఇక దాన్ని చూస్తూ సమయమే మర్చిపోతాం. ఏదో అలా రిలాక్స్ అవుదామని సరదాగా ఇన్‌స్టా ఖాతా తెరుస్తాం. ఇంకేముంది. గంటలకొద్దీ సమయం తెలీకుండానే అయి పోతుంది. ఈ డిజిటల్ యుగంలో వీటన్నింటినీ అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలంటే మనకో ప్రత్యేక నైపుణ్యం ఉండాలినసందే! అదే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్. అంటే చేసే పనిపై శ్రద్ధ ఉంచడం.. తరచూ మనల్ని డిస్టర్బ్ చేసే ఫోన్ మాయంలో పడకుండా ఉడడం.. మొబైల్‌లో వచ్చే ప్రతి దానికీ ప్రతి స్పందిస్తూ ఉండే ఉద్యోగులు.. ఒత్తిడి ఆందోళన, వ్యసనాలు.. లాంటి వాటి బారిన పడ్డారట. యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హమ్ 142 మంది ఉద్యోగులపై చేసిన పరిశోధన లో ఈ విషయాలు వెల్లడ య్యాయి. అందుకే ఈ పరిస్థితిని అధిగ మించా లంటే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటించాలి. స్క్రీన్ టైమ్‌ను ట్రాక్ చేస్తుండడం, నోటిఫికేషన్స్‌ను తీసేయడం, ఫోన్‌ను నాట్ డిస్టర్బ్ మోడ్‌లో ఉంచుకుని పనిచేయడం వంటివి చేయాలి. వారానికి ఒక రోజైనా ఫోను వాడకుండా ఉడడానికి ప్రయత్నించాలి. ఏడాదికి ఒకసారైనా వారం పాటు మొబైల్‌ను ఉపయోగించకుండా ఉండాలి. అప్పుడే శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండగలం.



# గింజలు తీస్తుంది..

గింజలు తీస్తుంది, ముక్కలు కోస్తుంది ! మామిడిపండు, పుచ్చకాయ, యాపిల్ లాంటి పండ్లు మహా రుచిగా ఉండి, ఊరిస్తుంటాయి. కానీ



గింజలు తీయడం, ముక్కలు కోయడం కాస్త విసుగ్గానే ఉంటుంది. ఆ శ్రమను తగ్గించడానికి రకరకాల ఫ్రూట్ స్లైసర్లు వచ్చాయి. వీటిని కనుక కొనుక్కున్నామంటే పని చాలా సులవైపోతుంది.

# శిరోజాలతో కోట్ల వ్యాపారం !

'నేను వ్యాపారం చేస్తా' ఇంట్లో చెప్పిందా అమ్మాయి. నీ వల్ల అవుతుందా, నీకంత వయసు లేదు, ముందు చదువు పూర్తి చెయ్యి. అంటూ బోలెడు పందేహాలు, సలహాలు, కానీ షెల్లీ బుల్‌చందానీ మానరతం 'చేయాలినసందే' అని నిర్ణయించుకుంది. అంతేనా.. చదువుకుంటూనే రూ.10కోట్ల సంస్థగా తీర్చిదిద్దింది.

ఓ రోజు ఏదో ఫంక్షన్‌కి వెళ్లింది షెల్లీ. ఈమెది రాజస్థాన్‌లోని అజ్మీర్. అక్కడ ఒకామె చున్నీతో పదేపదే తలను కప్పడం గమనించింది. ఆమె ఎందుకాలా చేస్తోంది అనుకునేంతలో చున్నీ కాస్తా గాలికి జారిపోయింది. అప్పుడు అసలు కారణం అర్థమైంది షెల్లీకి పాపం. ఆమె జుట్టు ఊడి, తల పలుచబడింది. అది దాచడానికే ఆమె తాపత్రయమంతా. అదో అవమాపంలా భావిస్తోన్న ఆమె దగ్గరికి వెళ్లి 'మీరు కావాలంటే హెయిర్ ఎక్స్‌టెన్షన్ వాడొచ్చు' అని సలహానిచ్చింది. కానీ అవతలామె 'బోలెడు ఖర్చు పెట్టి తెప్పించుకున్నా. కృత్రిమంగా కనిపిస్తున్నాయని సమాధానం ఇవ్వడంతో ఆలోచనలో పడింది షెల్లీ. ఆ తరవాత చాలామంది ఇలాంటి సమస్యలతో బాధపడటం గమనించింది. పాకెట్‌మనీతో తెలిసిన వ్యక్తి దగ్గర సహజ కురులను కొంది. ఇంట్లోని మెషీన్‌తోనే హెయిర్ ఎక్స్‌టెన్షన్స్ ప్రయత్నించింది. తనకు తెలిసిన కొందరికి తక్కువ ధరకే ఇచ్చింది. అవి వాళ్లకి బాగా నచ్చాయి. దీంతో తనపై తనకు నమ్మకం వచ్చింది. అందుకే 'వ్యాపారం చేస్తానని ధైర్యంగా చెప్పింది. ఇంట్లోవాళ్లేమో వద్దన్నారు. అప్పటికి 20 ఏళ్లు నిండలేదు. పైగా చదువూ పూర్తవలేదు మరి. అయినా కొనసాగించాలనుకుంది. 2020లో 'షెల్ హెయిర్' ప్రారంభించింది. తన పాకెట్ మనీ రూ.2 వేలే పెట్టుబడి. అసలైన కురులతో తక్కువ ధరతో హెయిర్ ఎక్స్‌టెన్షన్స్ లక్ష్యంగా ప్రారంభించింది. ఐటి విద్యార్థిని కదా.. సొంత వెబ్‌సైట్‌ని రూపొందించుకొని అమ్మకాలు ప్రారంభించింది.



అమ్మాయిల అందంలో కురులది ప్రత్యేక స్థానం. అలాంటిది అవి ఊడిపోతోంటే వాళ్లలో వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గుతుంది.

# నేలపై పడుకుంటే ఎన్నో లాభాలు..

**పనులన్నీ పూర్తయ్యాయి. ఒళ్లంతా అలసిపోయినా నిద్ర మాత్రం దరిచేరదు. పని భారంతో తెలియని కోపం, విసుగు. ఎవరితోనూ గొడవలేదు, బాధపడే సంఘటనలూ జరగలేదు.. అయినా మనసు భాగంగా తోస్తుంది. మనకీ లక్షణాలు తరచూ కనిపించేవే కదూ! అలాంటప్పుడు నేలపై పడుకుని చూడమంటున్నారు నిపుణులు.**

ఎందుకంటే..

★ యోగా చేసేవారికే కాదు, చేయనివారికీ పరిచయమున్న ఆసనం.. శవాసనం. నేలమీద వెల్లకిలా పడుకొని, చేతులు, కాళ్లను దూరంగా ఉంచడమే! ఎంత సులువైన ఆసనమో కదా! ఇది కండరాల మధ్య ఉన్న ఒత్తిడిని తగ్గించేస్తుంది. అంతెందుకు నేల ఎంత గట్టిగా ఉంటుంది! పడుకోవడానికి ఒకింత కష్టమే కానీ.. ఆ గట్టిదనం తెలియకుండానే భరోసానిస్తుందట. అందుకే మనసూ శాంతపడు తుంది.



★ ప్రకృతి చేసే మాయే వేరు. నేలపై పడుకున్నప్పుడు మనసు ఆ వైబ్రేషన్లను గమనిస్తుంటుందట. తద్వారా దానితో ముడిపడినట్లు భావించితెలియకుండానే మనసు తేలికపడుతుంది. అంతేకాదు, ఆందోళనలో ఉన్నప్పుడు ఒకసారి నేలమీద పడుకోండి. అసంకల్పిత ప్రతీకార చర్య ను శాసించే నాడులు ఒక్కసారిగా ఉత్తేజితమై, ఒత్తిడి హార్మోన్లను నియంత్రి స్తాయి. దాంతో మనసు కుదుట పడుతుంది.

★ ఒక వస్తువును కూర్చొనో, నిల్చొనో, తెలిసో తెలియకో గమనిస్తూనే ఉంటాం. కింద పడుకొని చూస్తున్నప్పుడు అది మనసుకికొత్త కణంలో కనిపిస్తుందట. ఆ గమనించే క్రమంలో కూడా ఒత్తిడి దూరమవుతుందట. అందుకే కొత్త ఆలోచనలు రావట్లేదు అనిపించినా, మనసు భారంగాతోచినా, ఒత్తిడి నలిపేస్తున్నా నేల మీద పడుకోమంటున్నారు నిపుణులు. అయితే.. శ్వాసనీ, శరీరంలోని ప్రతి అవయవాన్నీగమనించుకుంటూ కూడా

# హుమ్మస్ టిఫిన్ చట్నీ

ఇడ్లీ, దోసె, వడల్లాంటి టిఫిన్లను మనం చట్నీలో నంజుకుని తింటుంటాం కదా.. అలాగే మధ్య ప్రాచ్య దేశాలకు చెందినవాళ్లు హుమ్మస్‌ను ఎంతో ఇష్టంగా తింటుంటారు. బ్రెడ్‌నుదీంట్లో ముంచుకుని తింటే భలే ఉంటుం దంటారు. ఇంతకీ దిన్నెలా చేస్తారంటే. పెద్ద సెనగలను ఉడికించి, నీళ్ల వడకట్టి దాంట్లో నువ్వులు, వెల్లుల్లిరేకలు వేసి మెత్తగా మిక్సీ పడతారు. చివరగా కాస్త నిమ్మరసం పిండుతారు. అలాగే ఉడికించిన సెనగల్లో బీట్‌రూట్ కలిపితే గులాబీరంగు హుమ్మస్ సిద్ధమవుతుంది. దీంట్లో పాలకూరను కలిపితే పచ్చపచ్చగా, చూడముచ్చటగా ఉండి కనువిందు చేస్తుంది. రకరకాల రంగులు, రుచుల్లోని హుమ్మస్‌లు ఇప్పుడు అమెరికా సూపర్ మార్కెట్లలోనూ అందుబాటులో ఉంటున్నా యట. అయినా కమ్మగా, రుచిగా ఉండే సెనగల పచ్చడి పాశ్చాత్యుల మనసులనూ దోచేయడంలో ఆశ్చర్యం ఏముంది చెప్పండి.



# సెమీస్‌కు భారత్ హాకీ టీమ్

## పతకం సాధించే దిశగా దూకుడు

### బ్యాడ్మింటన్ సెమీస్‌లో లక్ష్యసేన్ ఓటమి.. రేస్‌లో పోరాడి ఓడిన పారుల్




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ ఎక్కువ మంది భారత్ అథ్లెట్లు మొక్కుబడి ప్రదర్శనే చేస్తున్నారు. ఒలింపిక్స్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 10 రోజుల్లో కేవలం 3 కాంస్య పతకాలు మాత్రమే భారత్ ఖాతాలో జమ అయ్యాయి. పతకం గ్యారంటీ అనుకున్నఅథ్లెట్లు సైతం ఓటమి పాలవుతు న్నారు. మరోపక్క పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు దూకుడు కొనసాగిస్తోంది. తాజాగా ప్రపంచ నంబర్-2 బ్రిటన్‌ను ఓడించి సెమీ ఫైనల్‌కు చేరింది. ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరు జట్లు చెరో గోల్ సాధించాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ 1 (4)-1 (2) తేడాతో విజయం సాధించింది. తొలుత మ్యాచ్ 1-1తో టై అయింది. పెనాల్టీ షూటౌట్‌లో గ్రేట్ బ్రిటన్‌పై 4-2 తేడాతో గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు గోల్ చేయ లేదు. రెండో క్వార్టర్ ఆరంభమైన కాసేపటికే భారత్ డిఫెండర్ అమిత్ రోహిదాస్ మ్యాచ్‌కు దూరమయ్యాడు, హాకీ స్టిక్‌తో బ్రిటన్ ఆటగాడి తలపై ఉద్దేశ్య పూర్వకంగా కొట్టాడని భావించిన రిఫరీలు రోహిదాస్‌ను రెడ్ కార్డ్ ద్వారా బయటికి పంపారు. ఈ మ్యాచ్‌లో భారత్ 40 నిముషాలకు పైగా 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. 22వ నిముషంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ ఫెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. 27వ నిముషంలో మోర్టన్ లీ గోల్ చేయడంతో స్కోర్ సమం అయింది. తర్వాతి రెండు క్వార్టర్స్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. దీతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. మ్యాచ్ తొలి అర్థ భాగంలో అమిత్ రోహిదాస్ రెడ్ కార్డ్‌కు గురయ్యాడు. ఒలింపిక్స్‌లో భారత్ సెమీస్‌కు చేరడం ఇది వరుసగా రెండో సారి టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌పురుషుల హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది.

**బ్యాడ్మింటన్ సెమీ ఫైనల్‌లో తడపడిన లక్ష్యసేన్**

ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ చేరుకుని చరిత్ర సృష్టించిన భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ కీలక మ్యాచ్‌లో తడబడ్డాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో 20-22, 14-21 తేడాతో డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెలెన్సన్ చేతిలో పరాజయం చవిచూశాడు. దీంతో ఫైనల్‌కు చేరి స్వర్ణం లేదా రజతం గెలుచుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. లక్ష్యసేన్ ఇప్పుడు కాంస్య పతకం కోసం మరో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. తొలి గేమ్ ఆరంభంలో వెనుకబడినట్లు కనిపించిన లక్ష్యసేన్ తర్వాత పుంజుకున్నాడు. ఒక దశలో 15-11 ఆధిక్యంలో నిలిచాడు. మరోవైపు అక్సెల్సెన్ క్రమంగా జోరు పెంచాడు. అయితే లక్ష్యసేన్ మూడు గేమ్ పాయింట్‌లు వృధా చేసుకున్నాడు. రెండో సెట్‌లో లక్ష్యసేన్ 7-0 భారీ ఆధిక్యం కనపరచినా తర్వాత తేలిపోయాడు. డెన్మార్క్ షట్లర్ జోరు పెంచి వరుసగా పాయింట్లు సాధించి తిరిగి పోటీలోకి వచ్చి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 5న కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ మలేషియాకు చెందిన లీ జీ జియాతో తలపడనున్నాడు.

**ఫైనల్ రేస్ నుండి పారుల్ చైదరి ఔట్**

ఒలింపిక్స్‌లో ఫైనల్ రేస్ నుండి భారత్ అథ్లెట్ పారుల్ చౌదరి ఝుజ్ ఔటయింది. స్టీపుల్ ఛేజర్‌లో భారత్ అథ్లెట్ల్ పారుల్ చౌదరి పోరాడి చివరకు ఓటమి పాలయింది. 3000 మీటర్ల రేస్‌లో 8వ స్థానం దక్కించుకున్న పారుల్ పతకాన్ని సాధింస్తు ందనే నమ్మకంతో ఉన్నా అది నిలబెట్టుకోలేకపోయింది. 9:23.39 నిముషాల్లో రేస్ పూర్తి చేసింది. టాప్-6లో ఉన్న అథ్లెట్లు ఫైనల్‌కు క్వాలిఫై అయినా చివరకు పారుల్ ఔట్ అయింది. కాగా అంతకు ముందు మహిళల 5 వేల మీటర్ల విభాగంలో బరిలోకి దిగిన ఫారుల్ ఫైనల్‌కు ఫైనల్స్‌కు అర్హత సాధించ లేకపోయింది. హీట్-1లో పోటీపడ్డ పారుల్ 15:10.68 సెకన్ల టైమింగ్‌తో 14వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో తన పేరిట ఉన్న జాతీయ రికార్డు సవరించ లేక విఫలమైంది. కాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన పరుల్ చౌదరి ఝుజ్ 5000 మీటర్లు, 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో నైపుణ్యం కలిగి ఉంది. మహిళల 3000 మీటర్లలో స్టీపుల్ చేజ్‌లో 9:15.31 సెకన్ల సమయంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రతిభ కనపచి జాతీయ రికార్డును నెలకొల్పిం మొదటి భారతీయ రన్నర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే ఈ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అయితే ప్రస్తుత ఒలింపిక్స్‌లో శాయశక్తులా పతకం కోసం పోరాడినా ఫలితం మాత్రం దక్కలేదు.


**బాక్సింగ్‌లో నిశాంత్ ఘోర పరాజయం**

ప్యారిస్ ఒలింపిక్స్-2024లో బాక్సింగ్ విభాగంలో పతకాన్ని కైవసం చేసుకోస్తారని ఆశించిన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల 71 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ నిశాంత్, లవ్లీనా బోర్గోహెయిన్ దేశ్ ఘోర పరాజయాన్ని చవి చూశారు. మెక్సికో బాక్సర్ మార్కో పెర్డే అల్వారెజ్ చేతిలో 1-4 తేడాతో నిశాంత్ దేశ్ ఓటమి పాలయ్యాడు. మొదటి రౌండ్‌లో నిశాంతన దూకుడు కనపరచినప్పటికీ తర్వాత మూడు రౌండ్లలో ప్రత్యర్థి పుంజుకుని అద్భుత విజయం సాధించాడు. అంతకు ముందు మహిళల విభాగంలో పతకం కొట్టుకొస్తుందని గట్టి నమ్మకంతో ఉన్న భారత్ స్టార్ బాక్సర్, హైదరాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ సైతం ఇప్పటిక ఇంటిముఖం పట్టింది. మహిళల 50 కేజీల ప్రీ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన వు హు చేతిలో 0-5 తేడాతో జరీన్ ఓటమిపాలైంది. ఇప్పుడు నిశాంత్ కూడా తోడవడంతో వీరిద్దరి ఓటమితో బాక్సింగ్‌లో పతకంపై భారత్ సన్నగిల్లుతున్నాయి. ఇదే సమయంలో బాక్సింగ్‌పై పెట్టుకున్న మిగిలిన కొద్ది ఆశలు స్టార్ మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ ప్రదర్శనపై ఆధారపడినా ఆమె కూడా ఓటమి చెందడంతో ఆవిరయ్యాయి. మహిళా బాక్సర్ బోర్గోహెయిన్ ఆదివారం జరిగిన కార్వర్త ఫైనల్‌లో 1-4తో చైనాకు చెందిన క్వియాన్ చేతిలో ఓటమిపాలై సెమీస్‌కు చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో లవ్లీనా నెగ్గినట్లయితే భారత్‌కు మరో పతకం ఖయమయ్యేది. కాగా టోక్యో ఒలింపిక్స్‌లో లవ్లీనా 69 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించినా ఈ ఒలింపిక్స్‌లో పేలవ ప్రదర్శనతో మిస్ చేసుకుంది.

## మనూకు అరుదైన గౌరవం



**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో రెండు పతకాలతో సత్తా చాటిన భారత్ స్టార్‌షూటర్ మను భాకర్‌కు అరుదైనగౌరవం దక్కింది. విశ్వ క్రీడల ముగింపు వేడుకల్లో భారత్ మహిళా పతాకధారిగా మనూ భాకర్ వ్యవహరించనుంది. ఈ మేరకు భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఆదివారం ఒక ప్రటకనలో వెల్లడించింది. అయితే ఈ క్లోజింగ్ సెర్మనీలో భారత్ నుండి మెన్స్ ప్లాగ్ ఎవరన్నది ఇంకా ఖరారు చేయలేదు. ప్యారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుక అగస్టు 11న జరగనుంది. కాగా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా మనూ చరిత్ర సృష్టించిన నేపథ్యతో భారత్ ఒలింపిక్ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.



## రంజీల్లో జార్ఖండ్ డైనమేట్

## వెనక్కి తగ్గిన ఇషాన్ కిషన్



**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఆగ్రహానికి గురైన టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ వెనక్కి తగ్గాడు. ఇషాన్ రాబోయే దేశవాళీ క్రికెట్ సీజన్‌లో జార్ఖండ్ తరపున ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో జార్ఖండ్ జట్టు కెప్టెన్‌గా కిషన్ వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే రంజీ ట్రోఫీ సీజన్‌కు సంబంధించి 25 మంది సభ్యులతో కూడిన జార్ఖండ్ జట్టులో కిషన్ పేరును ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ చేర్చింది. గత ఏడాది డిసెంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన ఇషాన్ కిషన్ వ్యక్తిగత కారణాలో సిరీస్ మధ్య లోనే స్వదేశానికి తిరిగి వచ్చే శాడు. అయితే జనవరిలో భారత్ జట్టు ఇంగ్లండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు సెల్కక్టర్లు ఇషాన్ పేరును పరిగణనలోకి తీసుకోవాలంటే దేశవాళీలు ఆడాల్సిందేననే కండిషన్ పెట్టారు. కానీ సెల్కక్టర్ల ఆదేశాలను కిషన్ పరిగణలోకి తీసుకోలేదు. దీంతో అతడి స్థానంలో ఆసీస్ సిరీస్‌కు ధ్రువ్ జురెల్‌ను సెల్కక్టర్లు ఎంపిక చేశారు. ఆ తర్వాత కూడా కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడ లేదు. దేశవాళీ క్రికెట్ కాకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 కోసం ప్రాక్టీస్ చేసుకోవడం వంటి అంశాలు భారత్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి క్రికెట్ బోర్డు తప్పించింది, అప్పటి నుండి జాతీయ జట్టు ఎంపికలో కిషన్‌ను సెల్కక్టర్లు పరిగణలోకి తీసుకోవడం లేదు. కిషన్ చివరిగా భారత్ తరపున 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆడాడు. ఇప్పుడు మళ్లీ భారత్ తరపున రీ ఎంట్రీ ఇవ్వాలంటే దేశవాళీ క్రికెట్‌లో ఆడటమే కిషన్ ముందున్న ఏకైక ఆప్షన్. ఈ క్రమంలోనే కిషన్ రంజీల్లో ఆడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే దులీప్ ట్రోఫీకి మాత్రం కిషన్ దూరంగా ఉండలని నిర్ణయించుకునట్లు తెలియవచ్చింది.

# రుణాల విషయంలో మెలుకువలు

**ముంబై, ఆగస్టు 4:** మన జీవితంలో వివిధ అవస రాలకు రుణం తీసుకుంటాం. ముఖ్యంగా బ్యాం కుల నుంచి ఇల్లు, స్థిరాస్థి, కారు, వ్యాపారం పెట్టడానికి రుణాలు తీసుకుంటాం. మన ఆర్థిక ప్రణాళిక సక్రమంగా ఉన్నప్పుడు నెలవారీ వాయి దాలు ఇబ్బందులు లేకుండా చెల్లించవచ్చు. కానీ మీరు నెలవారీ వాయిదాలు చెల్లించడానికి కూడా ఇబ్బందులు పడుతూ ఉంటే మాత్రం అప్పుల్లో కూరుకుపోతున్నట్లే. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక అనర్థాలు జరుగుతాయి. రుణాలు తీసుకునే అవసరం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అనుకోని అవసరాలు, విలాసాలు, వస్తువుల కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా అప్పు చేస్తాం. అయితే వాటిని చెల్లించడానికి మీరు ఇబ్బందులు పడుతుంటే మాత్రమే ఆలో చించాలి. ఒక అప్పు వాయిదా కట్టడానికి మరో అప్పు చేయడం, స్నేహితుల దగ్గర చేబదులు పుచ్చుకోవడం, వాటిని తీర్చడానికి మరొకరి వద్ద చేయి చాచడం చేస్తుంటే మీరు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్టే. ఇవి ప్రారంభంలో పెద్దగా ఇబ్బందులు పెట్టనప్పటికీ, కొంతకాలంగా భారీ నష్టాలకు దారితీస్తాయి. మిమ్మల్ని ఉచ్చులో బిగించేస్తాయి. ముఖ్యంగా అప్పుల ఊబిలో చిక్కుకోవడానికి ప్రధాన అంశాలను తెలు సుకుందాం. విలాసవంతమైన జీవి తానికి చాలా మంది అలవాటు పడుతున్నారు. పక్కవారితో సమానంగా ఉండా లని కోరుకుంటున్నారు. ఇలాంటి వారికి నో కాస్ట్ ఇఎంఐ,రాయితీలు, ఆఫర్లు అంటూ అనేక సంస్థ లు వివిధవస్తువులను అందజేస్తున్నాయి. వాటికి తీసుకున్న తర్వాత నెలవారీ ఇఎంఐలు చెల్లిం చాలి. మీకు ఆదాయం బాగా ఉంటే ఇబ్బంది లేదు. లేకపోతే అప్పులు చేసి చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా మీ జీతంలో సగం ఈఎంఐలకు చెల్లిస్తుంటే మీరు అప్పుల ఊబిలో పడడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించుకోవాలి. ప్రతి నెలా మనకు కొన్ని ఖర్చులు స్థిరంగా ఉంటా యి. ఇవి మన ఆదాయంలో 50శాతా నికి మించకుండా ఉండాలి. కానీ ఈ ఖర్చు లు 70శాతం ఉన్నా యంటే అప్పులపాల వ్వకతప్పదు. ఎందు కంటే అనుకోకుండా ఆసుపత్రి ఖర్చులు ఎదురైతే అప్పులు చేయాల్సి ఉంటుంది. వాటిని తీర్చడానికి మరిన్ని ఇబ్బందులు పడాలి. వీటికి తోడు మీకు ఇఎంఐలు ఉంటే కష్టమే. మనకు వచ్చే ఆదాయాన్ని ముందుగా స్థిర ఖర్చులకు కేటాయించాలి. ఆ తర్వాత మిగిలిన వాటిని ప్లాన్ చేసుకోవాలి. అయితే స్థిర ఖర్చుల కు కూడా మీరు అప్పు చేస్తున్నారంటే మీ ఆర్థిక పరిస్థితి అస్సలు బాగా లేదని అర్థం. ప్రతి ఒక్కరికీ క్రెడిట్ కార్డుఉంది. దీనిని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలి. అంతేకానీ విలాసాలకు వాడితే అప్పులపాలవుతాం. బ్యాంకులకు రుణం కోసం చేసుకున్న దరఖాస్తులను తిరస్క రిస్తుంటే మీరు ఆలోచించాలి. దరఖాస్తు దారుడి ఆర్థిక స్తోమతను పరిశీలించిన తర్వాతే బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయి. అతడి పాన్,ఆధార్ వివరాలను ఆధారంగా ఇతర రుణా లు, క్రెడిట్ స్కోర్ తదితర వాటిని పరిశీలి స్తాయి.




# బంగారంపై పెట్టుబడికి 6 మార్గాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ప్రస్తుత కాలంలో బంగారాన్ని కేవలం నగలు, ఆభరణాలు గా మాత్రమే కాకుండా పెట్టుబడికి మంచి సాధనంగా చూస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతూ, మంచి ఆదాయవనరుగా మార్చుకుంటు న్నారు. ఇటీవల బంగారం ధర తగ్గు ముఖం పట్టడంతో ఇటు బంగారం ప్రియులకు, అటు పెట్టుబడిదారులకు మంచి సమయం అంటున్నారు నిపుణు లు. అయితేబంగారంపై పెట్టుబడి పెట్టేం దుకు 6 మార్గాలను సూచిస్తున్నారు. గడ చిన నాలుగైదు రోజుల్లో తులం బంగా రంపై 5నుంచి 6వేల వరకూ తగ్గింది. ఇప్పటికే 24 క్యారెట్ల ధర రూ.70వేల దిగువకు, 22 క్యారెట్ల రేటు రూ.63వేల దరిదాపుల్లోకి వచ్చింది. అయితే ధరలు ఇంకా తగ్గు తాయన్నఅంచనాల మధ్య ఇన్వెస్టర్లు అతిగా వేచి చూసే ధోరణిని అవలం భించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. వీలు న్నంత మేర కొనుగోళ్లకు దిగడమే ఉత్తమమన్న అభిప్రాయాలనూ కొందరు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమం లోనే వివిధ రకాల పెట్టుబడి సాధనాలను పరిశీలించాలని సలహా ఇస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనే కోరిక ఉన్నవారు ఆభరనాల కొనుగోళ్లతోనూ ముందుకెళ్లవ చ్చు. అయితే హాల్‌మార్క్‌తో పాటు తయా రీ, తరుగు, ఇతరత్రా ఖర్చులన్నింటినీ చూసు కొని కొనడం వల్ల లాభాలను పెంచుకోవచ్చు. అయితే నగ డిజైన్‌ను బట్టీ దాని ధర మారుతుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. గోల్డ్ కాయిన్స్ కూడా పెట్టుబడికి అనువైనవే. నగల వర్తకు లు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, చివర కు ఇ-కామర్స్ సంస్థలూ అమ్ముతున్నాయి. గోల్డ్ కాయి న్లు, కడ్డీలు 24క్యారెట్, 99.9 స్వచ్ఛతతో ఉంటాయి. అన్ని నాణేలు, కడ్డీలపై బిఐఎస్ ప్రమాణాలతో కూడిన హాల్‌మార్క్ ఉంటుంది. నకిలీ, మోసం, డ్యామేజీకి తావు లేకుండా ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌తో ఉన్న నాణేలను కొనాలి. అర గ్రాము నుంచి 5 తులాల దాకా బరువున్న నాణేలు దొరుకుతాయి. మీ వీలును బట్టి కొనవచ్చు. అలాగే గత కొన్నేండ్లుగా చాలా మంది జ్యుయెల్లర్స్ గోల్డ్ సేవింగ్స్ స్కీములను తెస్తున్నారు.

ప్రతీనెలా కొంత మేర నగదును మీరు సదరు వ్యాపారి వద్ద డిపాజిట్‌చేస్తే, నిర్ణీత కాలపరిమితి తర్వాత దానికి సమాన విలువైన బంగారాన్ని తీసుకోవచ్చు. పేరున్న సంస్థల్లో ఈ స్కీములను పరిశీలించి ఓ నిర్ణయం తీసు కోవచ్చు. గోల్డ్ ఎక్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌నే గోల్డ్ ఇటిఎఫ్ లుగా పిలుస్తున్నారు. ఈ లావాదేవీలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ప్రధానంగా జరుగు తాయి. సిప్‌లు, స్టాక్ బ్రోకర్లు, డీమ్యాట్ ఖాతాల ద్వారా ట్రేడింగ్‌కు, పెట్టుబడులకు దిగవచ్చు. కనీసం ఒకగ్రాము పెట్టుబడిగా పెట్టాలి. అలాగే సావరిన్ గోల్డ్ బాండ్లను ప్రభుత్వం జారీ చేస్తుంది. కాబట్టి వీటిని సురక్షిత పెట్టుబడులుగానే పరిగణించవచ్చు.












Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.